


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## వాయుగుండంగా బలపడిన అల్పపీడనం

- కోస్తాకు రెడ్ అలర్ట్..భారీ వర్షాలకు అవకాశం
- ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష
- ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం
- రానున్న మూడురోజులు అత్యంత కీలకం
- అత్యవసర సాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు

- వివరాలు 15 లో..

# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు




- వీకెండ్ ఎకానమీ పెంచేలా చర్యలు చేపట్టాలి
- అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పట్టణాభివృద్ధి శాఖను తీర్చిదిద్దాలి
- పట్టణ, స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- మున్సిపాల్టీలు-కార్పొరేషన్లలో రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- కుప్పం నుంచి వర్చువల్‌గా అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి

2

*పట్టణాలే అభివృద్ధి కేంద్రాలుగా మారుతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రతినిధులు.. అధికారులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పంనుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఇంత భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించామన్నారు. రెండేళ్లుగా సంక్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.*

# హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి



3

## పారిశ్రామికవేత్తలుగా పౌల్ట్రీ రైతులు



- వాతావరణ అనుకూల పౌల్ట్రీ షెడ్ల ఏర్పాటుకు కార్యాచరణ
- ఐబీ గ్రూప్‌తో కలిసి కుప్పంలో పైలట్ ప్రాజెక్టు
- రైతులు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేలా రియల్ టైమ్‌లో అనుమతులు
- కుప్పం పౌల్ట్రీ రైతులతో ముఖాముఖీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

4

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

## 94శాతానికి మించి గెలవాలి



- నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల
- స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల విగ్రహాలను ఆవిష్కరించడం నా అదృష్టం
- పాదయాత్రలో నాతో నడిచిన వారిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా
- రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహావిష్కరణ సభలో మంత్రి లోకేష్

5

# జన నీరాజనం



*రాప్తాడు నియోజకవర్గ పర్యనలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి భారీ గజమాలతో మంత్రి లోకేష్‌ను సత్కరించారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చి, డప్పులు మోగిస్తూ సంబరాలు చేసుకున్నారు. పార్టీ జెండాలు చేతబూని 'జై తెలుగుదేశం' నినాదాలతో రాప్తాడు రహదారులు దద్దరిల్లాయి.*

6

### గురువులపై దాడిచేసిన గొడ్డలి పార్టీ

## రౌడీ బ్యాచ్ ఎక్కడున్నా వదలం!

- నాపై కోపం ఉంటే తేల్చుకుందాం... రా...
- టీచర్ల జోలికొస్తే సహించేది లేదు!
- డేట్, టైమ్ ఫిక్స్ చేయి...
- డీఎస్సీతోపాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపైనా చర్చిద్దాం
- నీతి నిజాయితీలతో బతికిన కుటుంబం మాది...
- చంద్రబాబుపై ఒక్క ఆరోపణనైనా నిరూపించగలిగారా?
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదు...
- ఇప్పుడు భయపడతామా జగన్?!
- రాప్తాడు నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్

11



### గురువులపై దాడిలో

## అరాచక శక్తులు

- పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు
- ఇప్పటికే సుమారు 260మంది గుర్తింపు
- పాల్గొన్నవారిలో 45మంది రౌడీ షీటర్లు
- సీసీ, వీడియో ఫుటేజ్‌ల ఆధారంగా లభ్యం
- రాజకీయ పార్టీ ముసుగులో..
- డీఎస్సీ అభ్యర్థుల పేరుతో రౌడీ మూకలు
- ఇప్పటికే 12మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు

16

చైతన్యరథం






# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

- వీకెండ్ ఎకానమీ పెంచేలా చర్యలు చేపట్టాలి
- అర్బన్ ప్రాస్పరిటీ విభాగంగా పట్టణాభివృద్ధి శాఖను తీర్చిదిద్దాలి
- పట్టణ, స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులు
- కుప్పంనుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు


కుప్పం (చైతన్య రథం): పట్టణాలే అభివృద్ధి కేంద్రాలుగా మారుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రతినిధులు.. అధికారులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇంత భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించామన్నారు. రెండేళ్లుగా సంక్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాలు ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పట్టణాల్లో లివబిలిటీ మెరుగుపడటంతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అభివృద్ధి చేయాలని చెప్పారు. పట్టణాల్లో వీకెండ్ ఎకానమీ విపరీతంగా పెరుగుతుందని సీఎం వివరించారు. ప్రజలు తమకు వచ్చే ఆదాయంలో 61 శాతం డబ్బును వారాంతాల్లో ఖర్చు పెడుతున్నారని.. అలాగే రవాణా నిమిత్తం 71 శాతం ఖర్చు పెడుతున్నారని వెల్లడించారు. దీనిపై అధికారులు.. ప్రజా ప్రతినిధులు మరింత అధ్యయనం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా వారాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గృహవసతి, రవాణా వంటి అవసరాలపై పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న నేపథ్యంలో టిడ్కో ఇళ్లతో పాటు స్త్రీశక్తి వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం.. అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

### టిడ్కో గృహాలు.. ఇంటింటికి తాగునీరు

2027 నాటికి రాష్ట్రంలోని టిడ్కో గృహాల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. విశాఖ నగరంలో 28,500 కుటుంబాలకు ఇప్పటికే ఇళ్ల పట్టాలు ఇచ్చామని, అభ్యంతరాలు లేని ప్రాంతాల్లో మరిన్ని పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు 24 గంటలూ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్‌ను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతులను వేగంగా మంజూరు చేస్తున్నామని, పట్టణాభివృద్ధిలో పలు సంస్కరణలు చేపట్టామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారా పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 143 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, ప్రస్తుతం రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో నాలుగు ప్లాంట్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ విధానంలో శాస్త్రీయంగా నిర్వహిస్తూ మున్సిపాలిటీల్లో మురుగునీరు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

### హైబ్రిడ్ యాన్యుటీ పద్ధతుల్లో అభివృద్ధి పనులు

ప్రస్తుతం ప్రారంభించిన పనులతో కలిపి పట్టణ ప్రాంతాల్లో రూ.50 వేల కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఇవన్నీ పూర్తయితే రాష్ట్ర పట్టణ ప్రాంతాల దశ, దిశ మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.22,330 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని, మరో ఆరు నెలల్లో రూ.17 వేల కోట్ల పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో తొలిసారిగా పట్టణాభివృద్ధి పనులు చేపడుతున్నామని సీఎం తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలపై ఆర్థిక భారం పడకుండా ఈ విధానంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.7,469 కోట్లతో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3,890 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.4,656 కోట్లతో రహదారులు, రూ.88 కోట్లతో సెంట్రల్ మీడియన్లు, రూ.247 కోట్లతో వీధి దీపాలు, రూ.509 కోట్లతో పార్కుల అభివృద్ధి చేపట్టనున్నారు. మొత్తం సుమారు 2,165 కిలోమీటర్ల రహదారులు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజీ పనులు చేపట్టనున్నారు. 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొనగా.. కుప్పంలో జరిగిన కార్యక్రమంలో పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు చెందిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు కార్యక్రమానికి హాజరయ్యారు.



# కృష్ణా జలాలకు చంద్రబాబు జలహారతి

కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండవ రోజు పర్యటించారు. గుండిశెట్టిపల్లె వద్ద హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం జలహారతి ఇచ్చారు. పసుపు, కుంకుమలు, పుష్పాలు సమర్పించి కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జలహారతి సమర్పించారు. కృష్ణా జలాలు కుప్పం నేలను తాకిన వేళ ముఖ్యమంత్రి వెంట ప్రజలు, రైతులు, మహిళలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ ఇరువైపులా పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, స్థానిక ప్రజలు నిలబడి జలహారతి కార్యక్రమాన్ని వీక్షించారు. 'హంద్రీ-నీవా జలం.. కుప్పానికి వరం' అంటూ నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దీంతో కెనాల్ పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం బీరగానిపల్లె వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.




















చైతన్యరథం




# పారిశ్రామికవేత్తలుగా పౌల్ట్రీ రైతులు


- **వాతావరణ అనుకూల పౌల్ట్రీ షెడ్ల ఏర్పాటుకు కార్యాచరణ**
- **ఐబీ గ్రూప్‌తో కలిసి కుప్పంలో పైలట్ ప్రాజెక్టు**
- **రైతులు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేలా రియల్ టైమ్‌లో అనుమతులు**
- **కుప్పం పౌల్ట్రీ రైతులతో ముఖాముఖీలో ముఖ్యమంత్రి చంద్రబాబు**




కుప్పం (చైతన్య రథం): కుప్పం నియోజకవర్గంలోని పౌల్ట్రీ రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో వాతావరణ అనుకూల (ఎన్విరానమెంటల్లీ కంట్రోల్డ్) పౌల్ట్రీ షెడ్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి కార్యాచరణ చేపట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కుప్పంలోని పౌల్ట్రీ రైతులతో సీఎం చంద్రబాబు మంగళవారం ముఖాముఖీ అయ్యారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధి, రైతులకు అందుతున్న అవకాశాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై ఈ ముఖాముఖిలో చర్చించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ఎన్విరానమెంటల్లీ కంట్రోల్డ్ పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. రైతులను కేవలం పౌల్ట్రీ సాగుదారులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయాలన్న లక్ష్యంతో ఐబీ గ్రూప్‌తో కలిసి ఈసీ పౌల్ట్రీ షెడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## పౌల్ట్రీ రంగానికి ప్రత్యేక పాలసీ

రైతులు ఎంఎస్ఎంఈలుగా ఎదగాలన్న ఉద్దేశంతో కుప్పంలో పెద్దఎత్తున ఈ తరహా పౌల్ట్రీ షెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను రియల్ టైమ్‌లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రత్యేకమైన పాలసీని తీసుకొచ్చినట్టు ముఖ్యమంత్రి తెలిపారు. డైరీ, పౌల్ట్రీ, ఉద్యానవనం, సెరీకల్చర్ వంటి రంగాలను ప్రోత్సహిస్తూ రైతులకు మరిన్ని అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల్లో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రొటీన్ అధికంగా ఉండే కోడిమాంసం, గుడ్ల వినియోగం పెరుగుతోందని చంద్రబాబు తెలిపారు. దీంతో పౌల్ట్రీ రంగానికి భవిష్యత్‌లో మరింత డిమాండ్ ఉండే అవకాశం ఉందన్నారు. కుప్పంలో ఉత్పత్తి అయ్యే పౌల్ట్రీ ఉత్పత్తులను వేగంగా ఇతర ప్రాంతాలకు తరలించేలా రోడ్డు, రైలు కనెక్టివిటీని పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. పెరుగుతున్న కనెక్టివిటీతో కుప్పం బెంగళూరుకు శాటిలైట్ టౌన్‌షిప్‌గా మారిపోయిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని కుప్పం నియోజకవర్గాన్ని వ్యాపార, పారిశ్రామికవేత్తలకు చిరునామాగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పౌల్ట్రీతో పాటు డైరీ, ఉద్యాన, సెరీకల్చర్ రంగాల్లోనూ అవకాశలను అందిపుచ్చుకుని రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు.









## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# 94 శాతాన్ని మించి గెలవాలి

- మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే!
- డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం.. జగన్‌రెడ్డి సిద్ధమా?
- నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల
- స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలను ఆవిష్కరించడం నా అదృష్టం
- పాదయాత్రలో నాతో నడిచిన వారిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా
- స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహావిష్కరణ సభలో మంత్రి లోకేష్





రాప్తాడు (చైతన్య రథం): మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. జగన్ రెడ్డి సిద్ధమా అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి సవాల్ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడు కూడలిలో ఏర్పాటుచేసిన స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ఈ రోజు మనం వేదికపై ఉన్నామంటే కారణం వేదిక కింద ఉన్న టీడీపీ కార్యకర్తల త్యాగం వల్లే. ఈ రోజు నేను స్వర్గీయ ఎన్టీఆర్ మనవడిగా, సీఎం చంద్రబాబు గారి తనయుడిగా, బాలయ్య మావయ్య అల్లుడిగా రాలేదు. ఎత్తిన పసుపు జెండా దించకుండా, మడమ తిప్పకుండా, టీడీపీకి కాపలాకాసిన కార్యకర్తగా ఇక్కడకు వచ్చాను. అన్న ఎన్టీఆర్ గారు ఏ ముహూర్తంలో పార్టీని స్థాపించారో తెలియదు. నాకు అక్కతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు లేరు, కానీ కోటి మంది కుటుంబ సభ్యులను ఇచ్చారు. మీ పౌరుషమే వేరు. అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారు. రాజకీయాల్లో, సినిమాల్లో స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్టైలే వేరు. ఆనాడు యువగళంలో దారిపొడవునా ప్రజలు నాకు నీరాజనాలు పలికారు. పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఆనాటి సంబరం మళ్లీ ఈనాడు చూస్తున్నా.

### నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల రవి

నేను కూడా అన్న ఎన్టీఆర్ సీఎం అయిన తర్వాతనే పుట్టా. రూ.2కే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎన్టీఆర్ గారు చేపట్టారు. ఈ రోజు మనందరం అన్న ఎన్టీఆర్ గారి వారసులం. ఈ రోజు మనం ఎక్కడికి వెళ్లినా గర్వంగా చెప్పుకోవచ్చు.. నా పార్టీ తెలుగుదేశం, నా పార్టీ, నా అజెండా అన్న ఎన్టీఆర్ అని. చంద్రబాబు గారు మొదటిసారి ముఖ్యమంత్రి అయినా అభివృద్ధి, సంక్షేమం చేశారు. పరిటాల రవి గారు కూడా ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పనులు చేశారు. మన పార్టీ అధికారంలోకి రాకముందు రాయలసీమలో మహిళలు బయట తిరగాలంటే భయపడే పరిస్థితి. దానికి ఫుల్ స్టాప్ పెట్టిన నాయకుడు మన పరిటాల రవీంద్ర గారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేశారు. ఆనాడు వందలాది మంది మన



కార్యకర్తలను హత్య చేశారు. అయినా పరిటాల రవి గారు ఏనాడు భయపడలేదు. పార్టీ సమావేశానికి వెళ్తే చంపేశారు. అయినా ఆ కుటుంబం వెనక్కి తగ్గలేదు. పరిటాల సునీతమ్మ ముందుకు వచ్చారు. అసెంబ్లీలో బెదిరించినా ఆమె భయపడలేదు. పార్టీని ముందుకు తీసుకెళ్లారు. ఇప్పుడు పరిటాల శ్రీరామ్‌ని కూడా పార్టీకి అంకితం చేశారు.

### ఫైటర్ జెట్ తయారీ ఏఎంసీఏ ప్రాజెక్ట్‌ను అనంత గడ్డకు తీసుకువచ్చాం

రాప్తాడు ప్రజలు చాలా మంచివారు. ప్రజలను కలిసినప్పుడు ఇప్పుడు ఎవరూ నా చేతులను గీరలేదు. ధర్మవరంలో అయితే మొత్తం గీరేశారు. కార్యకర్తలు, నాయకులు 2019-24 మధ్య పడిన కష్టాలను గుర్తుచేసుకోవాలి. జీవో 1 ద్వారా యువగళం పాదయాత్రను అడ్డుకోవాలని చూశారు. స్టూల్, మైక్ లాక్కున్నారు. అయినా ఎక్కడా తగ్గలేదు. వేదిక ముందున్న నాయకులు, కార్యకర్తల ప్రోత్సాహంతో ఆనాడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర చేశా. ఇక్కడి ప్రజల కష్టాలను చూశా. అందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫైటర్ జెట్‌లు తయారుచేసే ఏఎంసీఏ ప్రాజెక్ట్‌ను మన అనంతపురం గడ్డకు తీసుకువచ్చా. సాగు, తాగునీరు, పరిశ్రమలను తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రత్యేకంగా నాపై బాధ్యత ఉంది. ఎందుకంటే అన్న ఎన్టీఆర్‌ను, హరి మావయ్య, బాలయ్య మామను గెలిపించి శాసనసభకు పంపించిన అద్భుతమైన నేల ఇది. తాగునీరు, సాగునీరు అందిస్తాం.

### కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికలు.. ఎన్నికలే.. తగ్గేదేలే. కష్టపడాలి, పనిచేయాలి. మనది పెద్ద కుటుంబం. కోటి ఆరు లక్షల మంది సభ్యులు ఉన్నారు. మన కుటుంబం పెద్దదైంది. ఇప్పుడు పవనన్న కూడా మన కుటుంబ సభ్యుడు అయ్యారు. బీజేపీ కూడా మన కుటుంబంలో చేరింది. మూడు పార్టీలు ఏపీని ముందుకు తీసుకెళు‌తున్నాయి. సమస్యలు ఏవైనా ఉంటే నాలుగు గోడల మధ్య కూర్చొని పరిష్కరించుకుందాం. నిర్ణయం తీసుకున్న తర్వాత దానికి అందరూ కట్టుబడి ఉండాలి. కష్టపడి పనిచేసే వారిని గుర్తించి గౌరవిస్తాం. మన రాష్ట్రాన్ని మనందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మూడు పార్టీలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.

### మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే!

గొడ్డలితో బతికినవాళ్లు గొడ్డలితోనే పోతారు. పాఠాలు చెప్పే టీచర్లపై ఎలా దాడి చేశారో చూశాం. అయ్యా జగన్.. ఎందుకు మా ఉపాధ్యాయులంటే నీకు అంత కక్ష. డీఎస్సీపై చర్చకు సిద్ధమని నేను ఎన్నోసార్లు చెప్పా. నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా? జగన్ రెడ్డి మాదిరిగా ఇతర దేశాలు, రాష్ట్రాలకు వెళ్లాలంటే మాకు కోర్టు అనుమతి అవసరం లేదు. నీతి, నిజాయతీతో బతికినవాళ్లం. జగన్ రెడ్డి పెట్టిన కేసులు దొంగ కేసులని ఏకంగా సుప్రీంకోర్టే తేల్చిన పరిస్థితి. జగన్ రెడ్డి జాగ్రత్తగా ఉండు.. మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే. ఎవరినీ వదిలిపెట్టేది లేదు. ఉపాధ్యాయులపై దాడికి రౌడీమూకలను పంపారు. మొన్నటివరకు మన పార్టీలో వంగి, వంగి ఉన్నారు. ఇప్పుడు అక్కడకు వెళ్లి కాలరెగరేస్తున్నారు. వదిలిపెట్టను భయ్యా! అన్నీ చూస్తున్నా. ఉపాధ్యాయులపై కోడిగుడ్లు వేస్తారా? అసభ్యంగా మాట్లాడతారా? అసలు మీరెక్కడ చదివారు? ఎవరు చదివించారు? ఇదేనా ఇంట్లో మీ తల్లిదండ్రులు నేర్పించిన సంస్కృతి? ఇదేనా ఉపాధ్యాయులకు మీరిచ్చే గౌరవం. నేను వదిలిపెట్టను. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు. రెడ్ బుక్‌కు కట్టుబడి ఉన్నా. ప్రజలకు కూడా చెప్పా. వారి ఆశీస్సులతో 94 శాతం స్థానాలు కైవసం చేసుకున్నాం. ఇక్కడున్న కార్యకర్తలకు ఒకటే చెబుతున్నా.. కష్టపడదాం, ప్రజలకు సేవచేద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 94 శాతం కంటే ఎక్కువ గెలవాలి. ఈగో వద్దు, ప్రజల్లో ఉందాం.

### పాదయాత్రలో నాతో నడిచిన వారిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా

రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి గారి విగ్రహాలను ఆవిష్కరించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ రోజు నా తమ్ముడు పరిటాల శ్రీరామ్ పుట్టిన రోజు. నా తమ్ముడు పుట్టినరోజు నాడు విగ్రహాలను ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా. శ్రీరామ్‌కు ఉదయం లేచిన వెంటనే పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ మొదటి మెసేజ్ పెట్టింది నేనే. ఒక్కసారి నమ్మితే నేను వదిలిపెట్టను. ఆనాడు పాదయాత్రలో నాతో నడిచిన వారు, ఆనాడు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మీరు నన్ను నడిపించారు. నా జీవితాంతం మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని చెప్పారు. తనకు ఘనస్వాగతం పలికిన రాప్తాడు ప్రజలకు ఈ సందర్భంగా మంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, మంత్రి ఎస్. సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, దగ్గుపాటి వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.



# రాప్తాడులో లోకేష్‌కు జన నీరాజనం



రాప్తాడు (చైతన్య రథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు రాప్తాడులో టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాప్తాడు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన మంత్రి లోకేష్‌కు రాప్తాడు కూడలిలో అపూర్వ స్వాగతం లభించింది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి భారీ గజమాలతో మంత్రి లోకేష్‌ను సత్కరించారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చి, డప్పులు మోగిస్తూ సంబరాలు చేసుకున్నారు. పార్టీ జెండాలు చేతబూని 'జై తెలుగుదేశం' నినాదాలతో రాప్తాడు రహదారులు దద్దరిల్లాయి. అనంతరం రాప్తాడు సర్కిల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు యువనేత నారా లోకేష్ భారీ ర్యాలీలో పాల్గొన్నారు. పరిటాల శ్రీరామ్‌తో కలిసి వాహనంపైకి ఎక్కి ప్రజలకు, పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. అనంతరం భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి లోకేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రాప్తాడు సర్కిల్‌లో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. మంత్రి పర్యటన సందర్భంగా రాప్తాడులో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.












శ్రీ నందమూరి తారక రామారావు గారు



















చైతన్యరథం



# పుట్టపర్తికి చేరుకున్న లోకేష్

పుట్టపర్తి (చైతన్య రథం): అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ బీకే పార్థసారథి, మంత్రి ఎస్. సవిత, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఎం.ఎస్. రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, టీడీపీ నేతలు ఆలం నర్సానాయుడు, కేశవ్‌రెడ్డి తదితరులు మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి లోకేష్ అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం పర్యటనకు బయలుదేరారు.



















## ఈరోజు రాప్తాడు పార్టీ క్యాడర్‌కు

# పండుగ రోజు!



- యువనేత లోకేష్ రాకపై పరిటాల సునీత ఆనందం
- కార్యకర్తల అభీష్టం మేరకే రాజకీయాల్లోకి వచ్చా
- పార్టీ క్యాడర్‌పై తప్పుడు కేసులు తొలగించండి
- లోకేష్‌కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్య రథం): యువనేత లోకేష్ రాప్తాడు రావడం పార్టీ కేడర్‌కు పండుగ రోజు. దివంగత ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహావిష్కరణకు తొలిసారి నియోజకవర్గానికి రావడం ఆనందంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే, మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో సునీత మాట్లాడుతూ... రాప్తాడు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో చాలామందిని ఇబ్బంది పెట్టారు. కనీసం పెళ్లిళ్లకు కూడా వెళ్లకుండా అడ్డుకున్నారు. కార్యకర్తలు బెదరకుండా ధైర్యంతో నిలబడ్డారు. ఎన్టీఆర్ పిలుపుమేరకు పరిటాల రవీంద్ర రాజకీయాల్లోకి వచ్చారు. నాడు అన్న ఎన్టీఆర్ వద్దన్నా మంత్రి పదవి ఇచ్చి ఆదరించారు. చంద్రబాబు పిలుపుమేరకు నేను రాజకీయాల్లోకి వచ్చాను. ఆనాడు కార్యకర్తలే నా వెన్నంటి నడిపించారు. చంద్రబాబు మూడుసార్లు టిక్కెట్ ఇచ్చి, ఒకసారి మంత్రినిచేసి మా కుటుంబాన్ని ఆదరించారు. గత ప్రభుత్వంలో నాపై 22, శ్రీరామ్‌పై 34, కార్యకర్తలపై 20కి పైగా కేసులు పెట్టారు. ఆ కేసుల గురించి ఆలోచించాలని లోకేష్‌ను కోరుతున్నా. రాప్తాడు నియోజకవర్గంలో అన్ని సామాజికవర్గాలు మాకు అండగా నిలబడ్డాయి. ప్రత్యర్థులు చేతిలో ప్రాణాలు కోల్పోయిన తగరకుంట ప్రభాకర్ ఆరుగురి బిడ్డలను చంద్రబాబు చదివించి ప్రయోజకులను చేశారు. పరిటాల రవితోపాటు చనిపోయిన వారి పిల్లలను చదివించారు. వాడుకుని పక్కనపడేసే పార్టీ కాదు తెలుగుదేశం. రాప్తాడు నియోజకవర్గంలో 11మందికి కార్యకర్తల సంక్షేమనిధి అందించారు. యువనేత లోకేష్ కార్యకర్తలకు ధైర్యాన్నిస్తూ యువగళం పాదయాత్ర చేసి స్ఫూర్తినిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వెనుక చంద్రబాబు, లోకేష్ రెక్కల కష్టం దాగిఉంది. అందువల్లే రాప్తాడులో దాదాపు 25వేలకు పైగా మెజారిటీ వచ్చింది. ఈ నియోజకవర్గంలో చిన్న సైకోను సాగనంపాలని ప్రజలు, కార్యకర్తలు నిర్ణయించుకొని ఎన్నికల్లో నెరవేర్చుకున్నారు. రాప్తాడు నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందించే రూ.800 కోట్ల అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు అందించినందుకు కృతజ్ఞతలు. రైతులకు త్వరగా పరిహారం అందించాలని కోరుతున్నా. రాప్తాడు మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేయండి. రామగిరిలో హాస్టల్ భవనం, ఆత్మకూరులో కాలేజి మంజూరు చేయండి. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ వచ్చాకే స్కూళ్లు బాగుపడ్డాయి. చదువుకునే ప్రతిబిడ్డకు తల్లికి వందనం అందిస్తున్నారు. మీ ఆదేశాల మేరకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని సునీత చెప్పారు.

**స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధించాలి!**

హిందూపురం ఎంపి బికె పార్థసారథి మాట్లాడుతూ... దివంగత ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణకు యువనేత లోకేష్ రాప్తాడు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు పరిటాల రవీంద్ర దివంగతులయ్యాక వచ్చిన ఎన్నికల్లో పార్టీ కేడర్ వెన్నుచూపకుండా 15వేల మెజారిటీతో పార్టీని గెలిపించారు. 2019లో (తరువాయి 10లో.. )







# స్వర్ణ విజేతలకు అభినందనలు

### మహిళా క్రికెట్ జట్టు విజయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): ఆసియా క్రీడలు 2026లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించిందని, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో శ్రీలంకపై ఘనవిజయం సాధించి ఐచీ-నగోయాలో దేశానికి తొలి స్వర్ణ పతకాన్ని అందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మంగళవారం నిషిన్‌లోని కొరొగి స్పోర్ట్స్ పార్క్‌లో జరిగిన ఫైనల్‌లో భారత్ శ్రీలంకపై 147 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్, స్మృతి మంధాన (79), రిచా ఘోష్ (49 నాటౌట్) రాణించడంతో 3 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇది ఆసియా క్రీడల మహిళల టి20 చరిత్రలో అత్యధిక స్కోరు. అనంతరం దీప్తి శర్మ 3 వికెట్లు పడగొట్టడంతో శ్రీలంక కేవలం 69 పరుగులకే కుప్పకూలింది. 2023 హాంగ్‌జౌ క్రీడల్లో సాధించిన స్వర్ణాన్ని భారత్ నిలబెట్టుకుంది; శ్రీలంకకు వరుసగా రెండోసారి రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విటర్)లో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, "మన 'ఉమెన్ ఇన్ బ్లూ' ఆసియా క్రీడలు 2026లో చరిత్ర సృష్టించారు" అని అభినందించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో శ్రీలంకపై అద్భుత విజయంతో ఐచీ-నగోయాలో దేశానికి తొలి స్వర్ణ పతకాన్ని అందించిన భారత మహిళల క్రికెట్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కడపకు చెందిన శ్రీచరణికి ప్రత్యేక అభినందనలు తెలిపిన చంద్రబాబు, ఆమె యావత్ రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. స్మృతి మంధాన, శఫాలీ వర్మతో పాటు యావత్ జట్టు కనబరిచిన అద్భుత ప్రదర్శనకు అభినందనలు తెలిపిన ఆయన, ఈ చారిత్రాత్మక విజయంతో యావత్ దేశం గర్వపడుతోందని పేర్కొన్నారు.

# విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్

### మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా

*ధర్మవరం (చైతన్య రథం): అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటన ముగించుకుని పుట్టపర్తి విమానాశ్రయానికి బయలుదేరిన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.. దారిమధ్యలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద వేచివున్న విద్యార్థులను చూసి తన కాన్వాయ్‌ను నిలిపారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న విద్యార్థులతో కొంత సమయం గడిపారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, చిక్కీ నాణ్యత ఎలా ఉందని ఆరా తీశారు. గతంలోకంటే బాగుందని విద్యార్థులు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ విద్యార్థులకు హితవు పలికారు.*









# ఈరోజు రాప్తాడు పార్టీ క్యాడర్‌కు పండుగ రోజు!

(9వ పేజీ తరువాయి..)

అధికారం కోల్పోయాక బెదిరించారు. రామగిరి పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేశాం. ఎక్కడా భయపడలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చిన్నచిన్న విభేదాలను పక్కనబెట్టి ఏకపక్షంగా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలి. 2019-24లో అభివృద్ధి జరగలేదు. చంద్రబాబు హంద్రీనీవాను 3వేలకోట్లతో విస్తరించి కుప్పం వరకు నీళ్లు తీసుకెళ్లారు. యువనేత లోకేష్ యువగళంలో ఇచ్చిన 20లక్షల ఉద్యోగాల హామీమేరకు పరిశ్రమలు పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలి, పార్టీ బాగుంటేనే అందరం బాగుంటాం. మరో 20ఏళ్లు తెలుగుదేశం అధికారంలో ఉండాలని అన్నారు.

### స్థానిక ఎన్నికల్లో ఇదే ఉత్సాహాన్ని కొనసాగించండి: శ్రీరామ్

ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... మీ అందరి సహకారంతో లోకల్ బాడీలో అద్భుత విజయాన్ని సాధించబోతున్నాం. పార్టీ కార్యకర్తలంతా గ్రామాల్లోకి వెళ్లి ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలి. యువగళం రథసారథి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన పార్టీ క్యాడర్‌కు అభినందనలు తెలిపారు. పార్లమెంటు పార్టీ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ... కార్యకర్తల సంక్షేమం ధ్యేయం. మొట్టమొదటిసారిగా కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటుచేసిన నాయకుడు లోకేష్. గత చీకటి పాలనను ఎదురొడ్డి యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ దుర్మార్గాలకు చరమగీతం పాడారు. ఒకవైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు కార్యకర్తల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాలను కొనసాగిస్తున్న భవిష్యత్ నాయకుడు లోకేష్ అని కొనియాడారు.












## గురువులపై దాడిచేసిన గొడ్డలి పార్టీ

# రౌడీ బ్యాచ్ ఎక్కడున్నా వదలం!



- నాపై కోపం ఉంటే తేల్చుకుందాం... రా...
- టీచర్ల జోలికొస్తే సహించేది లేదు!
- డేట్, టైమ్ ఫిక్స్ చేయి...
- డీఎస్సీతోపాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపైనా చర్చిద్దాం
- నీతి నిజాయితీలతో బతికిన కుటుంబం మాది...
- చంద్రబాబుపై ఒక్క ఆరోపణనైనా నిరూపించగలిగారా?
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదు...
- ఇప్పుడు భయపడతామా జగన్?!
- రాప్తాడు నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్

రాప్తాడు (చైతన్య రథం): నిన్న శాప్ కార్యాలయం వద్ద విద్యనేర్పే గురువులపై గొడ్డలిపార్టీ రౌడీమూకలు విచక్షణారహితంగా గుడ్లతో దాడిచేశారు. ఈ దాడిలో పాల్గొన్న రౌడీ బ్యాచ్‌లో ఏ ఒక్కరినీ వదలిపెట్టం. ఏపీలోనే కాదు, అండమాన్‌లో ఉన్నా, ఆస్ట్రేలియా వెళ్లినా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ స్పష్టం చేశారు. రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ టెన్త్ క్లాస్ తప్పాడు. అందువల్లే టీచర్లపై కక్ష పెంచుకున్నాడు. నిన్న ఉపాధ్యాయులపై రౌడీమూకలను ఉసిగొల్పాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మేం భయపడలేదు, ఇప్పుడు భయపడతామా? నీతి, నిజాయితీగా బతికిన కుటుంబం మాది. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారు, ఒక్కటైనా నిరూపించగలిగారా? ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదు. నాపై కోపం ఉంటే నేరుగా రా... టైమ్, డేట్ ఫిక్స్ చెయ్యి, తేల్చుకుందాం. కల్తీ మద్యం, ఏపీపీఎస్సీపై కూడా చర్చిద్దాం. నాపై కోపం ఉంటే నాతో తేల్చుకో. అంతేగానీ ఉపాధ్యాయుల జోలికొస్తే సహించేది లేదని లోకేష్ హెచ్చరించారు.

### అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్!

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్. నిజం చెబితే తల వెయ్యి ఒక్కలు అవుతుందని ఆయనకు శాపం ఉంది. అందుకే ఎప్పుడూ నిజాలు మాట్లాడడు. అయిదేళ్లు ఒక్క డీఎస్సీ ప్రకటించలేదు, ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదు. బాబు గారు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారు. దానిని ముందుకు సాగనీయకుండా చేసేందుకు వైసీపీ నాయకులు 300 కేసులు వేశారు. ఎక్కడా కోర్టు తప్పుపట్టలేదు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. వారందరికీ అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు వచ్చి అవినీతి జరిగింది అంటున్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం గెలవాలి

గత సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం సీట్లతో ఘనవిజయం సాధించాం. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో నూటికి నూరుశాతం గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలదే. వచ్చేనెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కేడర్ సిద్ధంకావాలి. రెండున్నరేళ్ల తర్వాత ప్రజల వద్దకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలపై ప్రజల్లో చైతన్యం తేవాలి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి ముందుకెళదాం. విజయం కోసం కలసికట్టుగా ముందుకు సాగుదాం. అన్నిస్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిపించేందుకు కార్యకర్తలంతా కార్యోన్ముఖులు కావాలి. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఉండటం వల్ల మనం కోరిన అన్ని కోర్కెలు ప్రధాని తీరుస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కలసికట్టుగా ముందుకెళ్లాలి. నో క్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకులు. మనది ఒక పెద్ద కుటుంబం. కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి. కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం.

### గొడ్డలి పార్టీ అనుబంధ విభాగాలు వేరు!

మనకు తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయి. వైసీపీ వాళ్లకు కూడా కొన్ని విభాగాలు ఉన్నాయి. అవి గొడ్డలి, గంజాయి, హిట్ అండ్ రన్, మహిళలను అవమానించడం, టీచర్లపై దాడిచేయడం వంటివి వారి విభాగాలు. మన పార్టీలో పరిటాల శ్రీరామ్ లాంటి అద్భుతమైన యువ నాయకత్వం ఉంది. ప్రజలకు సేవే చేసే నాయకత్వం మనది. వారి పార్టీలో హిట్ అండ్ రన్‌లో జైలుకెళ్లిన వాడొకడు, భూకబ్జాలు, నకిలీ పత్రాలు సృష్టించిన వాడు మరొకడు, వరకట్నం కోసం భార్యను వేధించేవాడొకడు ఉన్నారు. గొడ్డలి పార్టీ నాయకత్వానికి, టీడీపీ లీడర్‌షిప్‌కి తేడా ప్రజలు గమనించాలి. చంద్రబాబు మాకు ఓర్పు నేర్పడం వల్లే ఓపిగ్గా ఉన్నాం. లేకపోతే వైసీపీ నాయకుల కథ మరోలా ఉండేది. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణ వల్లే నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజాసేవలో ముందుకు సాగుతున్నాం. మరో వందేళ్లు ప్రజలకు సేవ చేసేలా పార్టీని పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

### రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు అవసరం

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. అహంకారం, ఇగో వద్దు. 1985 తర్వాత గెలవని నియోజకవర్గంలో 2019లో తొలిసారి ఓడిపోయా. అయిదేళ్లు కష్టపడి ప్రజలతో మమేకమై, వారి మనసు గెలుచుకున్నా. రాష్ట్ర చరిత్రలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచా. సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రజల మనసు గెలిస్తేనే ఎన్నికల్లో విజయం సాధించగలం. ఏవైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకోండి. మీరిచ్చిన ఫీడ్‌బ్యాక్ వల్లే కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రజల్లో చైతన్యం తెస్తే మళ్లీ భారీ మెజారిటీతో గెలుస్తాం. వరుసగా ఒకే ప్రభుత్వం రావడం వల్లే ఒరిస్సా, గుజరాత్‌లో అభివృద్ధి చెందాయి. రాష్ట్రంలో ఒకసారి మాత్రమే, అది కూడా చంద్రబాబు గారివల్లే వరుసగా టీడీపీ గెలిచింది. ప్రతిరూపాయి ఆదాయంలో 94 పైసలు జీతాలకే సరిపోతోంది. ఆదాయాన్ని పెంచడంతోపాటు పెద్దఎత్తున సంక్షేమాన్ని అందిస్తున్నాం. వృద్ధులకు 4 వేల పెన్షన్, స్త్రీశక్తి, దీపం, నేతన్నల సేవలో, ఆటోవాల సేవలో తదితర పథకాలు అందిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళు‌న్నాం.

### సేవాభావం అనంతపురం బ్లడ్‌లోనే ఉంది

మెడపై కత్తిపెట్టినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు టీడీపీకే సొంతం. రాప్తాడుకు వచ్చినప్పుడు నాకు ఘనస్వాగతం పలికిన టీడీపీ కార్యకర్తలకు పేరుపేరునా నమస్కారాలు. కళల కాణాచి లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం కొలువై ఉన్న నేల ఉమ్మడి అనంతపురం జిల్లా. లవ్ ఆల్ సర్వ్ ఆల్ అన్న సత్యసాయి జన్మించిన నేల అనంతపురం. నేను ఒకేసారి ఆయనను కలిశాను. దశాబ్దాల తర్వాత కూడా బాబా ఏ ఆలోచనతో సంస్థను స్థాపించారో ఇటీవల అక్కడ అదే క్రమశిక్షణ, పట్టుదల చూశా. ప్రజలకోసం దశాబ్దాల క్రితం స్థాపితమైన ఆర్‌డీటీ అనంతపురానికి అద్భుతమైన సేవలందిస్తోంది. సేవ మన బ్లడ్‌లోనే ఉంది. అందుకే అన్న ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారు. హిందూపూర్ ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు. హరికృష్ణ, బాల మామయ్యలను శాసనసభకు పంపిన ఘనత అనంతపురం జిల్లాదే.

### పరిటాల కుటుంబంతో దశాబ్దాల అనుబంధం

పరిటాల కుటుంబంతో మా కుటుంబ అనుబంధం దశాబ్దాల నాటిది. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడాలన్నది ఇరు కుటుంబాల ధ్యేయం. మహిళల జోలికొస్తే తోలు తీయాలన్న లక్ష్యంతో పనిచేశాం. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారు పరిటాల శ్రీరాములయ్య. ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు పరిటాల రవీంద్ర. తనకు ప్రమాదం ఉందని తెలిసినా కార్యకర్తలను వెంటాడి చంపితే అండగా వెళ్లి, ప్రాణాలను కోల్పోయారు. కాంగ్రెస్, వైసీపీ హయాంలో ఉమ్మడి అనంతపురంలో 164 మంది కార్యకర్తలను కోల్పోయాం. చంద్రబాబు గారు కార్యకర్తలు ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలు

(తరువాయి 12లో..)









## గురువులపై దాడిచేసిన గొడ్డలి పార్టీ

# రౌడీ బ్యాచ్ ఎక్కడున్నా వదలం!

(11వ పేజీ తరువాయి..)

ఏర్పాటుచేశారు. ప్రతివారం ఎన్టీఆర్ మోడల్ స్కూలుకు వెళ్లి పిల్లల్లో ధైర్యం నింపారు. వారిని ప్రయోజకులను చేసిన ఘనత చంద్రబాబుది.

**అవినీతిలో “తోపు” కేడర్‌ను ఇబ్బందిపెట్టాడు!**

2019 నుంచి 24 వరకు రాప్తాడులో ఒక గొడ్డలిపార్టీ దొంగ... అవినీతిలో తోపు టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టాడు. తప్పుడు కేసులు బనాయించాడు. ఒక్కసారి నిర్ణయం తీసుకుంటే తగ్గేది లేదు, కార్యకర్తలు ఎదురొడ్డి పోరాడారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు. నాపై 23 కేసులు పెట్టారు. పోరాటం మన బ్లడ్‌లో ఉంది. రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది తెలుగుదేశం. వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి లేదు. ఒకవైపు దాడులు, మరో వైపు అవినీతి రాజ్యమేలాయి. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి సునీతమ్మను గెలిపించిన ఘనత రాప్తాడు ప్రజలది. మనమంతా ప్రజలకు అండగా నిలబడాలి. కలసికట్టుగా పోరాడాలి. జాకీ లాంటి సంస్థలను గత ప్రభుత్వంలో తరిమేశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టారు. పార్టీ కేడర్‌పై పెట్టిన దొంగ కేసులు తొలగించే బాధ్యత నాది. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించాం. కొన్ని కోర్టువరకు వెళ్లాయి. న్యాయనిపుణుల సహకారంతో ఎన్నికల్లోపు ఆ కేసులు కూడా తీయించే బాధ్యత నాది.



**కార్యకర్తే అధినేత నినాదం ఆచరణలో చూపుతున్నాం!**

ఇటీవల కేంద్ర కార్యాలయంలో జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ప్రతి సమావేశంలో జై కార్యకర్త అనాలని పిలుపునిచ్చాం. 2025 కడప మహానాడులో కార్యకర్తే అధినేత నినాదాన్ని తీసుకోవడమేగాక, ఆచరణలో అమలుచేస్తున్నాం. నేను, బాబు గారు ఏ కార్యక్రమానికి వెళ్లినా కార్యకర్తను కలిశాకే వెళ్తున్నాం. తోట చంద్రయ్య, అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ మనకు స్ఫూర్తి ప్రదాతలు. మెడపై కత్తి పెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే చంద్రయ్య జై చంద్రబాబు అని ప్రాణాలొదిలారు. చట్టాన్ని సవరించి, చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తెచ్చాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నాం. కార్యకర్తల ఆరోగ్యం చూసుకునే బాధ్యత నాది. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలకు రక్తపరీక్షలు చేయిస్తే 75 శాతం మందికి ఆరోగ్యం సరిగాలేదు. అందరూ పరీక్షలు చేయించుకోండి. ఆరోగ్యం బాగుంటే కుటుంబసభ్యులు బాగుంటారు, పార్టీ బాగుంటుంది. ఆరోగ్య సమస్యలున్న వారికి మందులు కూడా ఉచితంగా అందిస్తాం.

**కష్టపడి పనిచేస్తే పదవులు వెదుక్కుంటూ వస్తాయి**

పార్టీలో సంస్కరణల కోసం నేను పార్టీలో అంతర్గతంగా పోరాటం చేశా. జిల్లా నుంచి పార్లమెంటు పార్టీ వ్యవస్థ కోసం మూడు పొలిట్ బ్యూరో సమావేశాల్లో నా వాదన విన్పించా. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం. పనిచేసే వారిని గుర్తిస్తాం. అందుకే మై టీడీపీ యాప్ తెచ్చాం. మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమం అప్‌డేట్ చేయండి. రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల్లో డోర్ టు డోర్ చేసిన ఘనత మన పార్టీది. మీరు ప్రజల చుట్టూ తిరగండి, పదవులు మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తాయి. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. కార్యకర్తలంతా గుర్తు పెట్టుకోవాలి. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నాం. 10 వేల పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. ఫైటర్ జెట్ నుంచి రాయల్ ఎన్‌ఫీల్డ్ వరకు ఎన్నో పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. నిజం గడపదాటేసరికి అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుంది, మనం చేసిన అభివృద్ధి, సంక్షేమంతోపాటు గొడ్డలిపార్టీ తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉంది. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి ప్రోగ్రామ్ చేయండి, మిమ్మల్ని వెదికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. వడ్డెర సామాజికవర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీని చేశాం. ఆమె అడగకపోయినా వెదికి బాబుగారు పదవి ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్‌చార్జిని పొలిట్ బ్యూరో సభ్యులను చేశాం. మీరు చేసే కార్యక్రమాలు పార్టీకి తెలియజేయండి. మిమ్మల్ని గుర్తించే బాధ్యత మాది.

**అప్పర్ పెన్నార్ నిర్వాసితులకు పరిహారం అందిస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల వారీగా ఒక్కొక్కటిగా పూర్తిచేస్తూ వెళ్తున్నాం. వెలుగొండ నిర్వాసితులకు 800 కోట్లు చెల్లించడమేగాక ఆ ప్రాజెక్టును పూర్తిచేసి, 7 టీఎంసీల నీరు అందించిన ఘనత మన ప్రభుత్వానిది. ఒక్కొక్కటిగా అన్ని ప్రాజెక్టులూ పూర్తిచేస్తాం. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తాం. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తాం. మన ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాలి. పెట్టుబడులు తేవడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉంది. విద్యాశాఖకు సంబంధించి సునీతమ్మ చేసిన అభ్యర్థనలను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఎస్. సవిత, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, హిందూపురం పార్లమెంటు పార్టీ ప్రెసిడెంట్ ఎంఎస్. రాజు, ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ పద్మలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.













# మద్యం కుంభకోణంపై జగన్ నోరు విప్పాలి

- విషపూరిత మద్యం తయారుచేసి 30 వేల మంది ప్రాణాలు తీసిన దుర్మార్గుడు జగన్
- ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకుని కోట్ల రూపాయాల అవినీతికి పాల్పడ్డారు
- సత్యప్రసాద్ ఏసీబీ కోర్టులో నిజాలు చెబుతుంటే వైసీపీ నాయకులకు చెమటలు పడుతున్నాయి
- అందుకే పిచ్చివాడిగా ముద్ర వేస్తున్నారు
- మద్యం విధాన కీలక నిర్ణయాలు జగన్‌రెడ్డి నివాసంలోనే తీసుకున్నారు
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కొండపి(చైతన్యరథం): పూర్తిగా మద్యపానం నిషేదం చేస్తామని 2019 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి.. అధికారం రాగానే పేదల ఆరోగ్యం పణంగా పెట్టి మద్యం వ్యాపా రం చేశారని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో స్వర్గీయ ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గొడ్డలి పార్టీ ఐదేళ్ల కాలంలో మద్యంలో రూ.3,200 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని విమర్శించారు. "తండ్రి వైఎస్సార్ అధికారం అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి లక్ష కోట్లు దోచుకున్నారు. గొడ్డలి పార్టీ తప్ప మరో రాజకీయ పార్టీ ఉండకూడదని బలంగా నిర్ణయించుకున్నాడు. అందుకే బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చూశాడు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత మద్యపానాన్ని వ్యాపారంగా చేసుకున్నాడు. పూర్తిగా మద్యం నిషేదం చేస్తామని చెప్పి ఐదేళ్లు మద్యంతో వ్యాపారం చేశారు. మద్యం వ్యాపారంలో రూ.3,200 కోట్లు దోచుకున్నారు. ఈ దేశంలో పెద్ద కుంభకోణాల్లో ఇది ఒకటి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సిట్ వేసి నిజాలు బయటపెట్టాం. ఈ ప్రణాళికలు తాడేపల్లి ప్యాలెస్‌లోనే రచించబడ్డాయని సిట్ అభియోగపత్రంలో పేర్కొనబడింది. అప్పటి ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి డి. సత్యప్రసాద్ ఏసీబీ కోర్టు న్యాయాధికారి ఎదుట ఇచ్చిన వాంగ్మూ లం ప్రకారం మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలు అప్పటి ముఖ్యమంత్రి నివాసంలోనే తీసుకోబడ్డాయి. దీనిపై జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి. సత్యప్రసాద్ నిజాలు బయటపెడుతుంటే ఆయన మానసిక స్థితి సరిగా లేదని వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే సత్యప్రసాద్‌ను ఓఎస్డీగా నియమించింది అప్పటి సీఎంఓ డైరెక్షన్ ప్రకారమే. ఐదేళ్ల పాటు ఆ డైరెక్షన్‌లో పని చేయించుకున్నప్పుడు ఆయన ఆరోగ్యవంతుడిగా పరిగణించబడ్డారు. నిజాలు వెల్లడిస్తున్నప్పుడు మాత్రమే మానసిక స్థితి ప్రశ్నార్థకం చేయడం సమర్థనీయం కాదు. 2019-24 మధ్య మద్యం బ్రాండ్‌లు మార్చి, రేట్లు పెంచి, నాణ్యత తగ్గించి కల్తీ మద్యం సరఫరా చేసిన ఫలితంగా దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 35 లక్షల మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఆసుపత్రి పాలయ్యారు. మద్యం అమ్మకాలు రూ.99,000 నుంచి 1,30,000 కోట్ల మధ్య ఉన్నాయి. వీటిలో 99 శాతానికి పైగా నగదు లావాదేవీలు జరిగాయి. డిజిటల్ చెల్లింపులు కేవలం రూ.600-615 కోట్లు మాత్రమే. డిజిటల్ పేమెంట్లు ఎందుకు ఆపేశారో జగన్‌రెడ్డి సమా ధానం చెప్పాలి. మద్యం కేసుకు రూ.150 నుంచి 600 వరకు ముడుపులు వసూలు చేసి నెలకు రూ.50-60 కోట్లు దోచుకున్నారు. మద్యంలో వచ్చిన సొమ్ము చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ద్వారా 2024 ఎన్నికల్లో ఖర్చు చేయబడింది. రవాణా కాంట్రాక్టులు సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్‌కు ఇచ్చి రూ.195 కోట్లు, ప్రాంతాల వారీగా విభజించి మరో రూ.400 కోట్లు దోచుకున్నారు. సిబ్బంది నియామక కాంట్రాక్టు రెడ్డీస్ అండ్ రెడ్డీస్‌కు అప్పగించి రూ.500 కోట్లకు పైగా దండుకున్నారు. కె.సి.రెడ్డి కుటుంబానికి సంబంధిం చిన రూ.440 కోట్లు జప్తు చేయబడ్డాయి. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం దెబ్బతీసిన మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డి స్పందించాలి. ఐదేళ్లు పేదల ఆరోగ్యం పనంగా పెట్టి డిజిటల్ లావాదేవీల ద్వారా నాసిరకం మద్యం అమ్మి ప్రాణాలతో చెలగాటం ఆడారు. జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే దీనిపై సమాధానం చెప్పాలి. ఇంత పెద్ద ఆరోపణ ఎదుర్కుంటున్న జగన్మోహన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పడం లేదు. తేలు కుట్టిన దొంగలా జగన్ ఉండటం కాదు. దీనిపై వెంటనే సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముత్తుముల అశోక్‌రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యం, టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్‌గా దాసరి

- సత్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర, డైరెక్టర్లు
- పాడి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచన

అమరావతి(చైతన్యరథం): కృష్ణా జిల్లాలో పాడి రైతుల సంక్షే మం, సమితి ఉద్యోగుల అభ్యున్నతికి కృషిచేయాలని కృష్ణా మిల్క్ యూనియన్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన దాసరి బాలవర్ధనరావుకి మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ఈ మేరకు డైరెక్టర్లతో కలిసి నివాసానికి వచ్చిన చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ అనేది ఒక వ్యవస్థ మాత్రమే కాదు.. ఎంతో మంది మహనీయుల కృషి.. లక్షలాది మంది పాడి రైతుల కష్టమన్నారు.

మ్యాక్స్ చట్టంతో పాడి రైతులకు నాడు అన్న ఎన్టీఆర్ స్వావలంబన కల్పించారు. అదే స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిరంతరం పని చేస్తున్నారు. వారి ఆశయాలను, పాడి రైతులు, ఉద్యోగుల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకుని నిరంతరం పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగో పాల్, కాగిత కృష్ణప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి



- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- మీర్జాపురంలో రూ.1.22 కోట్లతో సీసీ రోడ్ల ప్రారంభం

ఏలూరు/నూజివీడు(చైతన్యరథం): నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో మంగళవారం రూ.1.22 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. నియో జకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర వికాసం,మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలు రవాణా, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన అంతర్గత రహదారులను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తు న్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, నిధుల విని యోగంలో పారదర్శకత పాటిస్తూ ఎక్కడా రాజీపడకుండా పనులను నిర్ణీ త సమయంలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామ స్వరూపాలను మార్చే అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి దశలవారీ గా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం లోనూ తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపా యాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేని గొడ్డలి పార్టీ నాయకులు అబద్ధాలు, అసత్యాల తో రౌడీలుగా, గుండాలుగా చలామణి అవుతున్నారని ధ్వజమెత్తారు. అటు వంటి వారు రాజకీయాల్లో అవసరమా అని ప్రశ్నించారు. ప్రజల తీర్పుతో తిరస్కరించబడిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి అహంకారం తో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# పరాకాష్టకు గొడ్డలి పార్టీ దుర్మార్గాలు

- గురువులపై దాడి బాధ్యులను ఉపేక్షించేది లేదు
- డీఎస్సీపై దుష్ప్రచారంతో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర
- చంద్రబాబు పాలనలో యువతకు ఉద్యోగ భరోసా
- లోకేష్ చొరవతో విద్యారంగంలో సంస్కరణలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి(చైతన్యరథం): విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డా రు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై ఆరోపణలు చేస్తూ విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద వైసీపీ చేపట్టిన ఆందో ళన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఉపాధ్యాయులు అంటే గౌరవం లేని గొడ్డలి పార్టీ నేతలు.. వారిని అవమానించడమే కాకుండా దాడులకు దిగడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించి కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారిపై అనుమానాలు రేకెత్తించడం సరికాదన్నారు. తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలు, పతకాలు నిజమైనవేనని స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు వెల్లడించిన నేపథ్యం లోనూ రాజకీయ రాద్ధాంతం చేయడం దేనికని ప్రశ్నించారు.

### గురువులను గౌరవించడం మన సంస్కారం

ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని పల్లా అన్నారు. ఒక ఉపాధ్యాయుడి వెనుక ఎన్నో సంవత్సరాల కఠోర శ్రమ, చదువు, పోటీ, కుటుంబం ఆశలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకులుగా గురువులు నిలుస్తారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులను రోడ్లపైకి లాగి అవమానించడం, దాడులకు పాల్పడటం వైసీపీ రాజకీయ సంస్కృతికి అద్దం పడుతోందని విమర్శించారు.

### డీఎస్సీపై బురదజల్లడమే జగన్‌రెడ్డి లక్ష్యం

డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు ఇప్పటికే రాజకీయ రాద్ధాంతంగా మారాయి.. జగన్‌రెడ్డికి విద్యారంగంపై, ఉపాధ్యాయులపై గౌరవం లేదని మండిపడ్డారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన తీరు వారిపై గత ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి యువతకు ఉద్యోగ భరోసా కల్పించిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. డీఎస్సీ పై ఆరోపణలు ఉంటే ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, రాజకీయ ముసుగులో ఉపాధ్యాయులను అవమానించడం తగదని హితవుపలికారు.

### చంద్రబాబు నాయకత్వంలో విద్యారంగానికి కొత్త దిశ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పల్లా అన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో పలు సంస్కరణలు చేపడుతుందన్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గురువులపై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం గుర్తించి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటన లను ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులను కించపరిచే రాజకీయాలు మానుకోవాలని జగన్‌రెడ్డికి హితవు పలికారు. గొడ్డలి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం విద్య, ఉద్యోగ రంగాల్లో చేపడుతున్న సంస్కరణలు, యువతకు కల్పిస్తున్న అవకాశాలను అడ్డుకోలేదని తేల్చిచెప్పారు.

# ఉపాధ్యాయులపై దాడి బాధాకరం

- బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- అద్దంకి నియోజకవర్గంలో కార్యక్రమాలకు హాజరు
- 31 మంది దివ్యాంగులకు ఉచిత ట్రై స్కూటీలు
- 119 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

అద్దంకి(చైతన్యరథం): ఉపాధ్యాయులను అవమానించేలా... నిరుద్యోగులను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న వైసీపీ తీరుపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను బార్‌షాపుల వద్ద విధుల కు వినియోగించిన విషయాన్ని గుర్తు చేశారు. దైవసమానులైన గురువులపై దాడి చేయడం బాధాకరమైన విషయమని ఖండించా రు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా పోయినా వైసీపీ తీరులో మాత్రం మార్పు రాలేద ని ఎద్దేవా చేశారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రతిపక్ష హోదా లేకపోయినా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. అద్దంకి నియోజకవర్గంలో మంగళవారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


కొరిశపాడు మండలం మేదరమెట్లలో దివ్యాంగులకు ఉచిత ట్రై స్కూటీలను, లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్, ఎల్‌ఓసీ చెక్కులను అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ఆదేశాలతో పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థులకు ఇప్పటి వరకు 11,800కు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ సంస్కరణాత్మక విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి సుమారు రూ.100 కోట్లు వ్యయం చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి కూడా రహదారుల కోసం ఖర్చు చేయలేదన్నారు. పీ4 కార్యక్రమం, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో 31 మంది దివ్యాంగులకు ఉచితంగా ఈ రోజు ట్రై స్కూటీలు పంపిణీ చేశామన్నారు. ఇప్పటివరకు అర్హులైన 202 మంది దివ్యాంగులకు ట్రై స్కూటీలు అందించినట్లు తెలిపారు. సమాజ సేవలో భాగంగా సీఎస్ఆర్ నిధులతో పేదలకు చేయూత ఇచ్చే స్వచ్ఛంద సంస్థలు, దాతలను అభినందించారు.

దివ్యాంగులు వాహనాలను తమ అవసరాలకు, స్వయం ఉపాధికి వినియోగించుకుని స్వావలంబన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. కార్యక్రమంలో 119 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



# ధర్మవరం అభివృద్ధికి రూ.242 కోట్లతో ప్రణాళిక

- హెచ్ఏఎం కింద రూ.43 కోట్లతో పనులు
- అమృత్ పథకాలతో తాగునీటి వ్యవస్థ బలోపేతం
- పురోగతిలో రూ.104.28 కోట్ల పనులు
- అనుమతుల దశలో మరో రూ.95 కోట్ల పనులు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): ధర్మవరం పట్టణ సమగ్ర అభివృద్ధికి వివిధ పథకాల కింద మొత్తం రూ.242.28కోట్ల మేర అభివృద్ధి పనులు చేపడుతున్నామని వైద్య ఆరోగ్య మంత్రి,ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కులు, వీధి దీపాలు తదితర మౌలికవసతులను మెరుగుపరిచి పట్టణ ప్రజలకు మెరుగై న సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులుకొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మౌలికవసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం కుప్పం నుంచి హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం) పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణానికి హెచ్‌ఏఎం కింద రూ.43కోట్ల విలువైన పనులు కేటాయించామని చెప్పారు. రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధితో పాటు పట్టణ మౌలికవసతులను మెరుగు పరిచేందుకు ఈ నిధులను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ధర్మవరంపట్టణంలో ప్రస్తుతం రూ.104.28కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని, హెచ్‌ఏఎం కింద రూ.43 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. యూఐడీఎఫ్–IV కింద రూ.72కోట్లు, యూసీఎఫ్ ఫేజ్–II కింద రూ.23కోట్ల పనులు పరిపాలనా అనుమతుల దశలో ఉన్నాయని వివరించారు. ధర్మవరం పురపాలక సంఘానికి హెచ్‌ఏఎం కింద రూ.43కోట్ల విలువైన పనులు కేటాయించామని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని వెల్లడించారు. అమృత్ 2.0కింద రూ.31.73కోట్ల విలువైన సమగ్ర తాగునీటి ప్రాజెక్టుకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో రోజుకు 10 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి కేంద్రం, రాంనగర్, గిర్రాజు కాలనీ, శాంతినగర్ ప్రాంతాల్లో ఎల్‌ఎస్‌ఆర్‌ల నిర్మాణం, అవసరమైన పైప్‌లైన్ల ఏర్పాటు వంటి పనులు ఉన్నాయని చెప్పారు.

# కానిస్టేబుళ్లే పోలీసు వ్యవస్థకు వెన్నెముక





- ప్రజల్లో భయాన్ని కాకుండా భరోసా కల్పించాలి
- క్రమశిక్షణ, మానవత్వంతో విధులు నిర్వర్తించాలి
- హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపు

అమరావతి(చైతన్యరథం): పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, మానవత్వం అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. తల్లిదండ్రుల త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకుని ప్రజలకు సేవ చేయాలని నూతనంగా విధుల్లోకి అడుగుపెడుతున్న కానిస్టేబుళ్లకు సూచించారు. పోలీసు యూనిఫాం ప్రజల్లో భయాన్ని కాకుండా భరోసాను కల్పించేలా ఉండాలని తెలిపారు. మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ బీటీసీ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం 2025-26 బ్యాచ్‌కు చెందిన 149 మంది స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి అనిత శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు అవార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రాష్ట్రంలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రి యను ఎన్నో అడ్డంకులను అధిగమించి పూర్తి చేశామని తెలిపారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్ల స్టైపెండ్‌ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 21శిక్షణ కేంద్రాల్లో 5,800 మంది కానిస్టేబుళ్లకు శిక్షణ పూర్తయిందని తెలిపారు. వీరిలో 2,330మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారని వెల్లడించారు.

శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో సుమారు 1,000 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉండటం విశేషమని తెలిపారు. పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లే వెన్నెముక అని పేర్కొన్నారు. మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సైబర్ నేరాల నియంత్రణకు సాంకేతిక నైపుణ్యాలు కలిగిన కానిస్టేబుళ్లకు ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, వారికి సత్వర న్యాయం అందించేలా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిన 2047 విజన్‌లో కానిస్టేబుళ్లు కూడా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. పదవీ విరమణ వరకు క్రమశిక్షణతో, ప్రశాంతంగా ప్రజలకు సేవలందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్




- సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఆయనే
- పెద్దాయన దామచర్ల సేవలు చిరస్మరణీయం
- కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలి
- టీచర్లపై గొడ్డలి పార్టీ దాడులు దుర్మార్గం
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

కొండపి(చైతన్యరథం): ఎన్టీఆర్ అనేది మూడక్షరాల పేరు కాదు..అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి కొనియా డారు. కొండపి మండలం పెదకండ్లకుంటలో మంగళవారం స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలసి పాల్గొన్నారు. ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ అనంతరం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ తెలుగుజాతి శక్తిని దశ దిశలా చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. విప్లవాత్మకమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి పేదల గతిని మార్చిన యుగపురుషుడు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. ఎన్టీఆర్ సినీ రంగంలో ఉన్నా, రాజకీయ రంగం లో ఉన్న ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారు. తెలుగుజాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్ కీర్తి అజరామరంగా వెలుగుతూనే ఉంటుందని తెలిపారు. దామచర్ల ఆంజనేయులు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం. ప్రజల గుండెల్లో పెద్దాయనగా చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సీఎం చంద్రబాబు రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. వెలిగొండ పూర్తికాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక యుద్ధ వెలిగొండ పనులు పూర్తి చేసి నీళ్లు ఇచ్చామన్నారు. గొడ్డలి పార్టీ గూండాలు బరితెగించి గురువులపై దాడులకు తెగబడుతున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రలు పన్నుతున్న గొడ్డలి పార్టీ ప్రజా క్షేత్రం లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలని ఆకాంక్షించారు.

## వాయుగుండంగా

# బలపడిన అల్పపీడనం

- కోస్తాకు రెడ్ అలర్ట్.. భారీ వర్షాలకు అవకాశం
- ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష
- ప్రభావిత జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం
- రానున్న మూడురోజులు అత్యంత కీలకం
- ఉత్తరాంధ్ర ప్రజానీకానికి సూచనలు
- అత్యవసర సాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు

మరావతి(చైతన్యరథం): పశ్చిమమధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలోని వాయుగుండం నేపథ్యంలో వాతావరణ శాఖ కోస్తాంధ్రకు రెడ్ అలెర్ట్ ప్రకటించింది. వాయు గుండం నేపథ్యంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో మంగళవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ వాయుగుండం తీవ్రతను హోంమంత్రికి వివరించారు. వాయుగుండం ప్రస్తుతం గోపాల్‌పూర్ (ఒడిశా)కు 180కిమీ, కళింగపట్నానికి 180కిమీ, విశాఖపట్నానికి 270 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు.బుధవారం రాత్రి లేదా గురువారం తెల్లవారుజాము సమయంలో విశాఖపట్నం-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. వాయుగుండం ప్రభావంతో బుధ, గురువారాల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెూంమంత్రి సూచించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, రానున్న మూడురోజులు అత్యంత కీలకమైనందున ప్రభావిత జిల్లాల యంత్రాంగం హై అలెర్ట్‌లో ఉండాలని ఆదేశించారు. ముందస్తు సహాయక చర్యల కోసం ప్రభావిత జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లరాదని, తమ బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాల్లో జాగ్రత్త పరుచుకోవాలని కోరారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వాయుగుండం తీవ్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపించాలని, విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు 112,1070, 18004250101లను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పొంగిపొర్లుతున్న వాగులు,కాజ్‌వేల వద్ద హెచ్చరికబోర్డులను ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించాలని ఆదేశించారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్లు, హోర్డింగ్‌లు, పాతబడిన ఇళ్ల వద్ద ఉండకూడదని హెచ్చరించారు.



# వాయుగుండం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- శ్రీకాకుళం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష

శ్రీకాకుళం(చైతన్యరథం): వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. వాతావరణ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు.

ముఖ్యంగా రాత్రి వేళల్లో అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో



ఫోన్లో మాట్లాడి తుఫాన్ ప్రభావంపై సమీక్షిం చారు. జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి ఎప్పటికప్పుడు

మాట్లాడుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ నదుల్లో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు, పశువుల కాపరులు నదులు, వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లకూడదని, వరద నీటిని దాటేందుకు ప్రయత్నించవద్దని కోరారు.

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దు**

సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న మత్స్యకారులు ఉంటే తమ పరిస్థితిని వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేసి అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సముద్రంలోకి వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని సూచించారు. తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ముంపు ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకు సంబంధించి ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 08942-240557ను సంప్రదించాలని కోరారు.

# కూటమి ప్రభుత్వం బలంగా ముందుకు సాగాలి



- ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి
- పిఠాపురం ప్రజల నమ్మకాన్ని అభివృద్ధిగా తిరిగి ఇస్తున్నాం
- దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రూ.1,500 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన సభలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

పిఠాపురం(చైతన్యరథం): మన కూటమి ప్రభుత్వం మరింత బలంగా, సమర్థవంతంగా ముందుకు సాగాలన్నదే నా కోరిక.. అందుకోసం ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా అందరం కలిసి పనిచేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు.

కష్టాల్లో ఉన్న మనిషికి అండగా నిలబడటం నా స్వభా వం, నా గుణం.. ఈ విలువలను ఈ నేల నేర్పింది.. ప్రజల అభివృద్ధే మన ప్రధాన లక్ష్యం.. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి వాటిని తీర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని పేర్కొన్నారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో నా క్యాంపు ఆఫీసును పిఠాపురంలో పెట్టడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పం.. ఆ లక్ష్యంతోనే ఇప్పటికే వివిధ రంగాల్లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. తాజాగా మరో రూ.1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మంగళవారం పిఠాపురంలో రూ.1,500 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆర్ఆర్‌బిహెచ్ఆర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. పిఠాపురం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధిని కళ్లముందు చూస్తున్నాం. వివిధ రంగాల్లో ఎన్నో కోట్ల రూపా యలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

# టీచర్లపై దాడిలో అరాచక శక్తులు

- పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు
- ఇప్పటికే సుమారు 260 మంది గుర్తింపు
- పాల్గొన్న వారిలో 45 మంది రౌడీ షీటర్లు
- సీసీ, వీడియో ఫుటేజీల ఆధారంగా లభ్యం
- రాజకీయ పార్టీ ముసుగులో.. డీఎస్సీ అభ్యర్థుల పేరుతో రౌడీ మూకలు
- ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు

అమరావతి(చైతన్యరథం): విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై జరిగిన దాడికి సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ధర్నా పేరిట దాడులకు పాల్పడ్డ వైసీపీకి సంబంధించిన నాయకులు, రౌడీషీటర్లను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఘటనాస్థలంలోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. సీసీ కెమెరాలతో పాటు అందుబాటు లో ఉన్న ఇతర వీడియో ఫుటేజ్‌ను విశ్లేషిస్తున్నారు. మీడియా ఛానెల్స్, సోషల్ మీడియా, ఇతర వీడియోల ఆధారంగా కూడా నిందితుల గుర్తించే పనిలో ఉన్నారు. ఘర్షణల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న వ్యక్తుల కదలికలపై పోలీసుల నిఘా ఉంచారు. వీడియో ఫుటేజ్‌లో కనిపించిన వ్యక్తుల ముఖాలు, కదలికలను పరిశీలించి గుర్తిస్తున్నారు. ఇప్పటికే సుమారు 260 మందిని గుర్తించినట్లు సమాచారం. గుర్తించిన వారిలో 220-230 మందికి పైగా వ్యక్తులపై స్పష్టమైన డిజిటల్ ఆధారాలు లభ్యమ య్యాయి. ఘర్షణలకు పాల్పడిన వారిపై ఆధారాల ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేశా రు. మిగిలిన నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. పరారీలో ఉన్న నింది తుల కోసం వారి ఇళ్ల వద్ద, అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిందితుల ఫోన్ నంబర్లు, ఇతర వివరాల ఆధారంగా వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేస్తున్నా రు. ఘటనకు సంబంధించిన పూర్తి వీడియో ఫుటేజ్‌ను సేకరించి భద్రపరిచిన పోలీసులు..ఘర్షణలో ఎవరెవరు ప్రత్యక్షంగా పాల్గొన్నారు? ఎవరెవరు రెచ్చగొట్టారు? అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఘటనలో పాల్గొన్న వ్యక్తుల పాత్రను వీడియో ఆధారాలతో నిర్ధారించిన తర్వాతే కేసులు నమోదు చేస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టప్రకారం చర్యలకు సిద్ధమవుతున్నారు.

**45 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసుల గుర్తింపు**

గుర్తించిన 260 మందిలో 45 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసుల గుర్తించారు. 71 మందిని ట్రబుల్ మాంగర్స్‌గా నిర్ధా రించారు. 46 మంది వివిధ రాజకీయ పార్టీల క్రియాశీల కార్య కర్తలు ఉన్నట్లు గుర్తించారు. 91 మందిపై గతంలోనే వివిధ క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసుల రికార్డుల ఆధారంగా తేల్చారు. ధర్నాలో 8 మంది ఎమ్మెల్సీలు, 5 మంది మాజీ ఎమ్మెల్యేలు, ముగ్గురు మాజీ మంత్రులు కూడా పాల్గొన్నట్లు గుర్తించారు. నలుగురు మేయర్లు, మాజీ మేయర్లు, డిప్యూటీ మేయర్లు ఆందోళనలో పాల్గొన్నారు. కంచికచర్లకు చెందిన మార్తా శ్రీనివాస్‌పై 15 కేసులు, వేమ సురేష్‌బాబుపై 14 కేసులు ఉన్నట్లు పోలీసుల రికార్డుల్లో వెల్లడయ్యాయి. తెనాలికి చెందిన గద్దేటి సురేంద్రపై 12 కేసులు, దేవినేని అవినాష్‌పై 13 కేసులు ఉన్నట్లు గుర్తించారు. అవుతు శ్రీనివాసరెడ్డిపై 12 కేసులు, మొండితోక జగన్ మోహన్‌రావుపై 11 కేసులు ఉన్నట్లు పోలీసు రికార్డుల్లో స్పష్టమయ్యాయి. పలువురు రౌడీషీటర్లు, క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులు ధర్నాలో పాల్గొన్నట్లు తేల్చారు. గుర్తించిన ప్రతి వ్యక్తి పాత్ర, గత నేరచరిత్ర, ఘటనలో వారి ప్రమేయంపై విడివిడిగా పరిశీలన చేస్తున్నారు.



చైతన్యరథం

# డిసెంబరులో నంది అవార్డుల ప్రదానోత్సవం

- అమరావతి లేదా విజయవాడ వేదికగా కార్యక్రమం
- జాతీయ చలన చిత్ర అవార్డులు ఇవ్వనున్నాం
- తిరుపతిలో టీవీ అవార్డులు అందజేస్తాం
- 2025తో పాటు పెండింగ్ అవార్డులకు అంగీకారం
- తెలుగు సినిమాకు సముచిత గౌరవం కల్పిస్తున్నాం
- సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

అమరావతి(చైతన్యరథం): తెలుగు సినీ రంగంలో ప్రత్యేక స్థానం పొందిన నంది అవార్డులను ఈ డిసెంబరులో ఇవ్వనున్న ట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా కళాకారులకు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేస్తూ తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సముచిత గౌరవం కల్పిస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దిశా నిర్దేశం మేరకు నంది అవార్డుల వేడుకలు వైభవంగా నిర్వహి స్తామని మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు సెప్టెంబరులో కమిటీ ఏర్పాటు చేసి అక్టోబరులో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. నవంబరులో అవార్డులను ప్రకటించి డిసెంబరులో ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. 2025 సంవత్సరానికి అన్ని కేటగిరీల్లో నంది ఫిల్మ్, టీవీ అవార్డులను ఇవ్వాలని, దానితో పాటు 2012 నుంచి 2016 వరకు ఇది వరకే ప్రకటించిన 288 ఫిల్మ్ అవార్డ్స్, 330 టీవీ అవార్డ్స్ ఇవ్వను న్నా మన్నారు. అదేవిధంగా 2017 నుంచి 2024 వరకు సంవత్సరానికి 4 అవార్డుల చొప్పున (2 ప్రొడక్షన్, 2 స్పెషల్ జ్యూరీ) ఫిల్మ్ అండ్ టీవీ అవార్డులను ప్రదానం చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. అమరావతి లేదా విజయవాడ వేదికగా నంది ఫిల్మ్, జాతీయ చలన చిత్ర (నేషనల్ ఫిల్మ్) అవార్డులను, తిరుపతి వేదికగా నంది టీవీ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ఈ అవార్డులన్నీ కూడా డిసెంబరు లోగా ఇవ్వనున్నామని వివరించారు. తెర వెనుక శ్రమించిన ప్రతిభకు, తెరపై రక్తికట్టించిన నటనకు ప్రభుత్వం తరపున సత్కరించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో చలనచిత్రాలు, జాతీయ సమైక్యతపై చలన చిత్రా లు, బాలల చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు, విద్యా విషయక చిత్రాలు, తెలుగు సినిమాపై రచించిన ఉత్తమ రచనలు తదితర 46 అవార్డులను నంది ఫిల్మ్ అవార్డులుగా అందించనున్నా మన్నారు.



నంది ఫిల్మ్ అవార్డు గ్రహీతలకు బంగారు, వెండి, కాంస్య, తామ్ర నందులు, ప్రశంసాపత్రంతో పాటు నగదు పారితోషికం అందిస్తామన్నారు. అదే విధంగా వివిధ కేటగిరీల్లో 8 గోల్డ్ మెడల్స్ ఇస్తామని చెప్పారు.

**నేషనల్ అవార్డుల విభాగం**

జాతీయ చలన చిత్ర అవార్డుల విభాగంలో భాగంగా ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డులు(5 లక్షలు), బి.ఎన్.రెడ్డి నేషనల్ ఫిల్మ్ అవార్డులు(రూ.2 లక్షలు), నాగిరెడ్డి అండ్ చక్రపాణి నేషనల్ ఫిల్మ్ అవార్డులు (రూ.2 లక్షలు), రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు లు(రూ.2 లక్షలు) అందించనున్నట్లు చెప్పారు. ఈ కేటగిరీలో అవార్డు గ్రహీతలకు జ్ఞాపిక, సన్మాన పత్రంతో పాటు నగదు పారితోషికం అందించ బడుతుందని వివరించారు.

**నంది టీవీ అవార్డులు**

నంది టీవీ అవార్డుల్లో భాగంగా టెలి చిత్రాలు, టీవీ ఫీచర్స్, టీవీ మెగా సీరియల్స్, టీవీ డైలీ సీరి యల్స్, టీవీ బాలల చిత్రాలు, టీవీ డాక్యుమెంటరీ చిత్రాలు, టీవీ సామాజిక సంబంధిత చిత్రా లు, టీవీ విద్యా విషయక చిత్రాలు తదితర విభాగాల్లో మొత్తం 48 అవార్డులను అందించనున్నామన్నారు. నంది టీవీ అవార్డు గ్రహీతలకు బంగారు, వెండి, కాంస్య, తామ్ర నందులు, ప్రశంసా పత్రంతోపాటు నగదు పారితోషి కం అందిస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సింగిల్ విండో విధానంలో షూటింగ్ కు అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఫిల్మ్ పాలసీని తీసుకొచ్చేందుకు చర్యలుతీసుకుంటామన్నారు. ప్రకృతి సిద్ధమైన లోకేషన్లు ఉన్న ఏపీలో అధికంగా షూటింగ్ లు చేయాలని, డబ్బింగ్ థియేటర్లు, రికార్డింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని వెల్లడించారు

# రూ.3.85 కోట్లతో అభివృద్ధి పనులు



- కొండపి నియోజకవర్గం తూర్పునాయుడుపాలెంలో
- ప్రారంభించిన మంత్రులు డోలా, అచ్చెన్నాయుడు

కొండపి(చైతన్యరథం): కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి ప్రారంభించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామ చర్ల జనార్దనరావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్సన్‌బాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నవీకరించిన చెరువు సుందరీకరణ పనులతోపాటు రూ.3.35 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రులు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

మంత్రి డోలా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్లుగా వేగంగా పరుగులు తీస్తున్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి ప్రాజెక్టులు, అంతర్గత రహదారుల నిర్మాణం వేగవంతం చేసి ప్రతి గ్రామాన్ని ఒక ఆదర్శ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయచోటికి రూ.244 కోట్ల నిధులు

- చంద్రబాబు నాయకత్వంలో పట్టణాభివృద్ధికి మహర్దశ
- రవాణ, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి(చతన్యరథం): రాయచోటి పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి వివిధ పథకాల కింద రూ.244.32 కోట్ల మేర నిధులు కేటాయించడంపై రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా రాష్ట్రంలోని పట్టణాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమా ణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు.



పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పురపాలక పరిపాలన, పట్టణా భివృద్ధి శాఖ చర్యలు చేపడుతోంది. ప్రజలకు సురక్షిత మైన తాగునీటి సరఫరా, సమర్థవంతమైన మురుగునీటి పారుదల వ్యవస్థ, సుస్థిరమైన ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, నాణ్యమైన సీసీ/తారు రోడ్లు, డివైడర్లు, విద్యుత్ ఆదా చేసే వీధి దీపాలు, పార్కులు, ఆటస్థలాలు వంటి మౌలికవసతులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరా, నీటి వనరుల పునరుద్ధరణ పనులకు రూ.3.68 కోట్లు కేటాయించగా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఎస్‌బీఎం 2.0 కింద ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు రూ.4.96 కోట్లు కేటాయించి పనులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, డ్రెయిన్లు, పూడికతీత తదితర పనులకు రూ.3.68 కోట్లు కేటాయించగా పనులు కొనసా గుతున్నాయి. ఈ మూడు విభాగాల్లో ప్రస్తుతం జరుగుతున్న పనుల మొత్తం విలువ రూ.12.32 కోట్లు. రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించగా ప్రస్తుతం టెండర్ దశలో ఉంది. అదేవిధంగా తాగునీటి సరఫరా, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.197 కోట్లు కేటాయించగా ప్రస్తుతం పాలనా అనుమతుల దశలో ఉందని మంత్రి తెలిపారు. నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# గొడ్డలి పార్టీ గూండాలకు గుణపాఠం తప్పదు

- శాప్ కార్యాలయంపై వీధిరౌడీల్లా దాడిచేశారు
- టీచర్ల ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి
- దాడి చేసిన ప్రతిఒక్కరిపైనా చర్యలు తప్పవు
- మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్

అమరావతి(చైతన్యరథం): ఫేక్ స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ఆరోపణ లపై ఉపాధ్యాయులు సంధించిన ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి బతుకే ఫేక్. అతని పార్టీ ఫేక్. చెప్పే ప్రతి మాటా ఫేక్. ఇప్పుడు డీఎస్సీ ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులపై కూడా ఫేక్ ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నియామకం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు 16 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా భర్తీ చేయని జగన్ రెడ్డి.. ఈ రోజు అత్యంత



పారదర్శకంగా జరిగిన నియామకాలపై దాడి చేస్తున్నాడు. ఎంతో శ్రమించి స్పోర్ట్స్ సర్టిఫికెట్లు పొంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిపై దాడులకు తెగబడుతున్నాడు. శాప్ కార్యాలయం ముట్టడి పేరుతో ఉపాధ్యాయులపై రాళ్లు వాటర్ బాటిళ్లతో దాడి చేయడం సిగ్గుచేటు. దాడులు, హత్యలు జగన్ రెడ్డికి అలవాటుగా మారి పోయాయి. ఫేక్ సర్టిఫికెట్లు ఆరోపణలపై స్వయంగా ఉపాధ్యా యులే వచ్చి నిలదీసినా వైసీపీ నేతలకు సిగ్గురాలేదు. వీధి రౌడీలు, గంజాయి మూకలతో శాప్ కార్యాలయంపై, ఉపాధ్యాయులపై దాడికి పాల్పడ్డారు. గొడ్డలి పార్టీ అనేందుకు జగన్ రెడ్డి చేస్తున్న చేష్టలే నిదర్శనం. జగన్ రెడ్డి పదోతరగతిలోనే ప్రశ్నా పత్రాలు కొట్టేశాడు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ఉపాధ్యాయులు ముప్పుతిప్పలు పెట్టాడు. మద్యం షాపుల ముందు కాపలా పెట్టాడు. మరుగుదొడ్లు కడిగించి ఫొటోలు తీయించాడు. ఇప్పుడు ఇలా తప్పుడు ఆరోపణలతో వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాడు. శాప్ కార్యాలయంపై దాడిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపైనా కఠిన చర్యలు ఉంటాయి. చట్టాన్ని అతిక్ర మించిన ప్రతిఒక్కరిపైనా కేసులు తప్పవు. అసత్య ఆరోపణలు చేసి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిం చినా, మనోవేదనకు గురి చేసిన గొడ్డలి పార్టీ గూండాలందరికీ గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# రూ.5 లక్షల అప్పుకు
# 3.5 ఎకరాలు కాజేసే యత్నం

- ఒంటరి మహిళ స్థలంపై కబ్జాదారుల కన్ను.. అడ్డుకుంటే చంపేస్తామంటూ బెదిరింపులు
- రెవెన్యూ అధికారుల మాయాజాలం.. రికార్డులు మార్చి నేషనల్ హైవే పరిహారానికి ఎసరు
- తాకట్టు పెట్టిన భూమిపై టీచర్ కన్ను.. పంట ధ్వంసం చేసి బెదిరింపులు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్, పేరేప ఈశ్వర్



మంగళగిరి(చైతన్యరథం): తనకు అప్పుగా డబ్బు ఇచ్చి భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నారని నంద్యాల జిల్లా మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మైనార్టీ,న్యాయ శాఖ మంత్రి ఫరూక్,ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చైర్మన్ పేరేప ఈశ్వర్ లకు వినతిపత్రం అందజేశారు.తమ గ్రామంలో సర్వే నంబర్లు 526(1.50 ఎకరాలు), 576(2.00 ఎకరాలు)లలో మొత్తం 3.50ఎకరాల భూమిని తమ తండ్రి చాకలి రంగన్న 1978లో కొనుగోలుచేసి తమ ముగ్గురు సోదరుల పేరిట రిజిస్ట్రేషన్‌చేయించారు. కుటుంబ భాగ పరిష్కారాల అనంతరం ఈభూమి పూర్తిగా తమ ఆధీనంలోకి వచ్చింది. గతంలో ఈ భూమిని కౌలుకు సాగుచేసిన వారి వారసులు కంభగౌని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు,మద్దిలేటి తదితరులు పొలం గట్టు జరిపి భూమిని ఆక్రమించుకున్నారు.అనంతరం ఆ ఆక్రమిత భూమితో కలిపి పక్కనే ఉన్న తమ సొంత భూమిని గుంటూరు జిల్లా కొల్లిపర మండలం మున్నంగికి చెందిన అళ్ల ప్రహ్లాదరెడ్డికి విక్రయించారు. 2021లో జిల్లా కలెక్టర్‌కి 'స్పందన'లో ఫిర్యాదుచేయగా రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి 3.48 ఎకరాల భూమి తమదేనని నిర్ధారించి తమ పేరున ఆన్‌లైన్ రికార్డులు నమోదు చేశారు. 2022లో కుటుంబ అవసరాల నిమిత్తం రూ.5 లక్షలు అప్పుగా ప్రహ్లాదరెడ్డి వద్ద తీసుకున్న సమయంలో ఆయన ప్రామిసరీ నోటుతో పాటు ఒక ఖాళీ స్టాంప్ పేపర్‌పై సంతకం తీసుకున్నారు. 2024 డిసెంబరులో బాకీ సొమ్మును వడ్డీతో సహా చెల్లించడానికి వెళ్లగా, ఆ డబ్బులు భూమి కొనుగోలు కోసం ఇచ్చినావంటూ బుకాయించారు. సంతకం చేసిన ఖాళీ స్టాంపు పేపర్‌ను సేల్ అగ్రిమెంట్‌గా మార్చి, తప్పుడు పత్రాలతో కోర్టును ఆశ్రయించారు. తమ పొలంలోకి వ్యవసాయం చేసుకోవడానికి వెళుతుంటే అళ్ల ప్రహ్లాదరెడ్డి, ఆయన అనుచరులు నన్ను చంపుతా మని బెదిరిస్తూ అడ్డుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు.

### స్థలం కబ్జా యత్నం.. చంపుతామని బెదిరింపులు

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుర్రంపాళెం గ్రామానికి చెందిన ఎం. అరుణాదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నంబర్ 3పరిధిలో తమ కుటుంబానికి పూర్వీకులనుంచి వచ్చిన ఇళ్ల స్థలం, ఇతర భూమి ఉన్నాయి. ఇది కాకుండా తమ పేరిట మరోఎకరం పొలంకూడా ఉంది. ఇంట్లో ఆసరాగా ఎవరూలేని ఒంటరి మహిళ కావడం చూసి ఇంటి చుట్టుపక్కల ఉండే కొందరు వ్యక్తులు ఏకమై ఆ భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. అక్కడ ఉన్న బావి సమీపంలో అక్రమంగా గదులు నిర్మించాలనిచూస్తుండగా అడ్డుకోబోతే "నిన్ను ముక్కలు ముక్కలుగా నరికి చంపేస్తాం, ఎవరికి చెప్పుకున్నా మేం భయపడేది లేదు" అంటూ దారుణంగా బెదిరింపులకు దిగారు. ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం కోసం సుమారు రూ. 1,00,000/-విలువైన రాళ్లను తెప్పించి ఉంచగా, వాటిని దొంగిలించి తీసుకెళ్లారు. తమ స్థలాన్ని ఆక్రమించడానికి యత్నిస్తూ అసభ్య పద జాలంతో దూషించి బెదిరింపులకు పాల్పడుతున్నవారిలో కల సుబ్బరాయుడు,జడనాగమణి,పెద్ద చెంచయ్య, సూరి వెంకటమ్మ,స్కంధ తదితరులు ఉన్నారు. వారిపై చర్యలుతీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు.

### అధికారులు పరిహారం స్వాహా చేశారు

వైఎస్సార్ కడప జిల్లా చక్రాయపేటకు చెందిన ముల్లా బషీరున్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్లు 814/1, 830లలో కలిపి మొత్తం 3.14 ఎకరాల భూమి తమ పేరిట ఉంది. సదరు భూమి మీదుగా జాతీయ రహదారి విస్తరణ జరగగా సర్వేనెంబర్ 814/1బీలో 0.89 సెంట్లు, సర్వే నెంబర్ 830/2లో 0.69 సెంట్లు కలిపి మొత్తం 1.58ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈవిస్తీర్ణంలో ఉన్న 27మామిడి చెట్లు, 4వేప చెట్లతో పాటు బోరు, బావి, విద్యుత్ సర్వీస్ మీటర్ కూడా రోడ్డు విస్తరణ పరిధిలోకి వెళ్లాయి. రోడ్డు సేకరణ జరిగిన అనంతరం స్థానిక తహశీల్దార్ రాజాసింహరెడ్డి, మండల సర్వేయర్ సుబ్బన్న, గ్రామ సర్వేయర్ నరసింహ, వీఆర్వో రమణ, కొవ్వూరు మునిరెడ్డిలు కుమ్మక్కై ఆన్‌లైన్‌రికార్డుల్లో అక్రమాలకు పాల్పడ్డారు. తమకి సంబంధం లేని సర్వే నెంబర్ 841-2లో 3.14ఎకరాలు ఉన్నట్లు రికార్డులను ఉద్దేశపూర్వకంగా తారుమారు చేశారు. భూమి, చెట్లకు సంబంధించిన నష్టపరిహారం డబ్బులకు చెక్కు వస్తుందని తొలుత అధికారులే నోటీసు ఇచ్చారు. తీరా పరిహారం మంజూరయ్యాక తమకి సమాచారం ఇవ్వకుండా తనకు అందాల్సిన పూర్తి నష్టపరిహారం డబ్బులను సదరు అధికారులు, కొవ్వూరు మునిరెడ్డి కలిసి తమ ఖాతాల్లోకి మళ్లించి స్వాహా చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని ఆక్రమించి కౌలుకు ఇచ్చారు

కర్నూలు జిల్లా మద్దికేర మండలం ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన కటిగేరి రాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..హంప రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 276లోని 3.20ఎకరాల భూమిని తమ తాత కటిగేరి పక్కీరప్ప కొనుగోలుచేశారు. తాత మరణానంతరం తండ్రి కటిగేరి శ్రీరాములు ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగించారు. పంటలు సరిగా పండక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో తన తండ్రి ఎం.అగ్రహారం జెడ్పీ హైస్కూల్‌లో ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్న గుంతకల్లు నివాసి ఎన్.పద్మావతి వద్ద సదరు భూమిని తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నారు. ఈ విషయం కుటుంబసభ్యులకు చెప్పకుండానే తండ్రి మరణించారు. తండ్రి మరణానంతరం తల్లి లింగమ్మ,తాను వ్యవసాయం చేసుకుంటుండగా టీచర్ పద్మావతి,ఆమె భర్త ఎన్.రమేష్‌బాబు భూమి తమదంటూ అడ్డుకోవడం ప్రారంభించారు. వారు ఇచ్చిన అప్పును తిరిగి చెల్లిస్తామని చెప్పినప్పటికీ వినకుండా పొలంలో వేసిన కంది పంటను పూర్తిగా నాశ నం చేశారు. అంతేకాకుండా గత రెండేళ్లుగా ఆ భూమిని హంప లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి అక్రమంగా కౌలుకు ఇచ్చారు. తమ పొలంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తే టీచర్ పద్మావతి, ఆమె భర్త రమేష్ బాబు, హంప లక్ష్మీనారాయణలు కలిసి తీవ్రంగా బెదిరిం పులకు దిగుతున్నారు. "నాపై ఇప్పటికే అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి, పొలం వైపు వస్తే నిన్ను,నీ కుటుంబాన్ని చంపేస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో" అంటూ లక్ష్మీనారాయణ ప్రాణ భయం కల్పిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### చెరువులను కాజేసేందుకు ప్రయత్నాలు

విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం మరడా గ్రామానికి చెందిన బొత్స వెంకటరమణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్లు 284/2, 282/4లలో రెండు చెరువులు ఉన్నాయి. 1993లోనే న్యాయస్థానం ఈ చెరువులపై సర్వహక్కులు తమ కుటుంబానివేనని స్పష్టమైన తీర్పు నిచ్చింది. నాటి నుంచి నేటి వరకు దశాబ్దాలుగా తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఆ రెండు చెరువుల వివరాలను పట్టాదారు పాస్‌బుక్‌లో ఎక్కించకుండా అధికారులు కాలయాపన చేస్తూ వచ్చారు. ప్రస్తుతం తన బీఎస్ఎఫ్ జవాన్‌గా సరిహద్దు రక్షణ విధుల్లో భాగంగా ఇంటికి దూరంగా ఉంటున్నా ను. ఇంట్లో వృద్ధురాలైన తల్లి ఒంటరిగా ఉండటాన్ని గమనించిన కొందరు స్థానిక పెద్దలు, బయటి వ్యక్తులతో చేతులు కలిపి ఆ చెరువులను అక్రమంగా కాజేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. స్థానిక రెవెన్యూ యంత్రాంగం కూడా కబ్జాదారులకే కొమ్ముకాస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిలోకి వెళ్లకుండా బెదిరిస్తున్నారు

అనంతపురం జిల్లా కూడేరుకు చెందిన పరమేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 246/5 లోని 4 ఎకరాల భూమిని ప్రభుత్వం 09-04-1999న ఎస్సీ మాల వర్గానికి చెందిన తన తల్లిదండ్రులు ఓబుళమ్మ, ఓబన్న పేరిట డి-పట్టాగా మంజూరు చేసింది. తల్లిదండ్రుల మరణానంతరం వారసుడైన తాను నాటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుం టూ రోజువారీ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఇటీవల వర్షాలు పడటంతో పంట సాగు కోసం కుటుంబసభ్యులతో కలిసి విత్తనాలు వేయడానికి వెళ్లగా, స్థానికుడైన వి.నవీన్ తన కుటుంబసభ్యులతో కలిసి పొలంలోకి చొరబడ్డారు. "ఈ భూమి మీది కాదు" అంటూ గొడవకు దిగి కులం పేరుతో తీవ్రంగా దూషించి భౌతిక దాడికి పాల్పడ్డారు. మళ్లీ పొలం వైపు వస్తే ప్రాణాలు తీస్తామంటూ తీవ్రస్థాయిలో బెదిరింపులకు దిగారు. అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### భూమిని ఆన్‌లైన్ చేయకుండా వేధింపులు

వైఎస్ఆర్ కడప జిల్లా ముద్దనూరుకు చెందిన శ్రీనివాసరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. బొందలగుంట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 276/2ఎ3 (1.57 ఎకరాలు), 276/1బి (0.96 ఎకరాలు), 249-1 (2.03 ఎకరాలు), 231-12 (0.50 ఎకరాలు), 204 (1.04 ఎకరాలు)లలో మొత్తం 6.10 ఎకరాల భూమిని 2011లో (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.724/2011)కొనుగోలు చేసి, నాటి నుంచి సాగు చేసుకుంటున్నాం. రాజకీయ ఒత్తిళ్లతో అప్పటి జమ్మలమడుగు ఆర్డీవో గతంలో చట్టవిరుద్ధంగా ఉత్తర్వులు జారీచేసి తనపేరును రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించారు. దీనిపై కడప జాయింట్ కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోగా,రికార్డులన్నీ పరిశీలించిన జేసీ.. ఆర్డీవో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ 07-10-2025న ఆదేశాలు జారీ చేశారు. జేసీ ఉత్తర్వుల ప్రకారం భూమిని తిరిగి ఆన్‌లైన్ చేయాలని ముద్దనూరు తహశీల్దా ర్ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు కాలయాపన చేశారు. 22-12-2025న కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, వీఆర్వో నివేదిక సిద్ధమైనప్పటికీ డిప్యూటీ తహశీల్దార్ వరదకిషోర్ దాన్ని తొక్కిపెట్టారు. లింగాల మండలం తెరనాంపల్లికి చెందిన మలికిరెడ్డి విజయభాస్కరరెడ్డి అనే వ్యక్తితో కుమ్మక్కై, సుజిత్ సహా కారంతో రూ.2 లక్షల లంచం తీసుకుని జేసీ ఆదేశాలను తుంగ లో తొక్కారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### లంచం ఇచ్చినా పనిచేయకుండా వేధిస్తున్నారు

బాపట్ల జిల్లా కారంచేడుకు చెందిన యార్లగడ్డ హరి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెం. 935/2ఏలో తనకి 1.00 ఎకరం మాగాణి భూమి ఉంది. దీనిని 2006లో కొనుగోలు చేయగా, 2009లో సాధారణ పాస్‌బుక్, 2025లో తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్ ఈ-పట్టాదారు పాస్‌బుక్ కూడా పొందాం. గత మే నెలలో కర్లపాలెం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆనందరావు, వీఆర్వో సుభానిలు ఫోన్ చేసి "మీ పొలం సర్వే నంబర్లు తప్పు పడ్డాయి, ఓటీపీ చెబితే సరిచేస్తాం" అని చెప్పారు. తాను నేరుగా వెళ్లి తన ఆన్‌లైన్ పాస్‌బుక్ చూపించగా చలానా కట్టిస్తే రీ-సర్వే చేసి కొత్త పాస్‌బుక్ ఇస్తామన్నారు. సర్వే పేరిట తొలుత 2.00 ఎకరాలు ఉన్నట్లు తప్పుడు రిపోర్టు ఇచ్చి ప్రశ్నించిన తర్వాత మళ్లీ 1.00 ఎకరానికి సరిచేసి ఇచ్చారు. అనంతరం సర్వే నంబర్లు ఆన్‌లైన్‌లో సరిచేస్తామని నమ్మించి తన వద్ద నుంచి ఓటీపీ తీసుకున్నారు. ఓటీపీ తీసుకున్న వెంటనే ఆన్‌లై న్ రికార్డుల్లో ఉన్న డిజిటల్ సంతకాన్ని తీసివేశారు. కుటుంబ అవసరాల నిమిత్తం ఆ భూమిని అమ్ముకునేందుకు ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్ తీసుకున్నాను. రికార్డులు సరికాకపోవ డంతో రిజిస్ట్రేషన్ చేయలేక కొనుగోలుదారుల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నాను. దీనిపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా స్పంద‌న రాలేదు. పైగా వీఆర్వో సుభాని పని కావాలంటే రూ.50,000 లంచం డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆన్‌లైన్ పేమెంట్ (ఫోన్‌పే/గూగుల్‌పే) ద్వారా ఒకసారి రూ. 4,000, మరోసారి రూ. 6,000 కలిపి మొత్తం రూ.10,000 లంచంగా ఇచ్చాను. అయినప్పటికీ పని చేయకుం డా నెలల తరబడి వేధింపులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం

నంద్యాలకు చెందిన నాగశిరోమణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త జగదీష్ చంద్రబోస్ 2013 జూలై 12నగిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బలుసు సుబ్బమ్మ వద్ద ఒక ఎకరం పొలాన్ని కొనుగోలు చేశారు. సర్వే నంబర్ 69/1లో 0.38 సెంట్లు, సర్వే నంబర్ 69/4లో 0.62 సెంట్లు కలిపి మొత్తం ఎకరం భూమికి గాను అప్పట్లోనే రూ. 9,00,000/- పూర్తి మొత్తాన్ని చెల్లించాం. నగదు చెల్లించిన రోజు ప్రభుత్వ సెలవు దినం కావడం, అలాగే సుబ్బమ్మ మనవడు బలుసు వెంకటరమణ వివాహం ఉండటంతో వెంటనే రిజిస్ట్రేషన్ చేయించలేకపోయారు. అందుకు బదులుగా జగదీష్ పేరిట భూమి స్వాధీనపత్రం రాసిచ్చారు. త్వరలోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామని నమ్మబలికారు. దాదాపు 13 ఏళ్లు గడుస్తున్నా సదరు వ్యక్తులు భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తూ నిలువునా మోసం చేశారు. ఈ తీవ్ర మానసిక ఒత్తిడి తట్టుకోలేక తన భర్త జగదీష్ చంద్రబోస్‌కు కుడి భాగం మొత్తం పక్షవాతం వచ్చింది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి ఆక్రమణకు యత్నం

అనంతపురం జిల్లా కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఎం. నారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రాచానపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 46/2 బీ4లోని 4 ఎకరాల భూమిని ప్రభుత్వం 02-12-1993న ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన తన తండ్రి దివంగత ఓబన్న కుటుంబానికి డి-పట్టాగా మంజూరు చేసింది.నాటినుంచి ఆభూమిని సాగుచేసుకుంటూ, రోజువారీ కూలీ పనులుచేస్తూ కుటుంబం జీవనం సాగిస్తున్నాం. ప్రక్క పొలానికి చెందిన భూ స్వాములు ఇ.ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తులు దురుద్దేశంతో ఆ 4ఎకరాల భూమిని ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నారు. కుల అహంకారంతో తమపై దాడులకు పాల్పడుతూ, భూమిని వదులుకోవాలని వేధిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం తాము పిలిపించుకున్న పొక్లెన్ (జేసీబీ) వాహనాన్ని సైతం అడ్డుకుని పనులు చేస్తే ప్రాణాలు తీస్తామంటూ తీవ్రస్థాయిలో బెదిరింపులకు గురిచేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# గురువులపై వైసీపీ రౌడీమూకల దాడికి నిరసన

- రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, క్రీడా సంఘాల ఆందోళనలు
- మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయుల నిరసన
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- టీచర్లకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని వినతి

అమరావతి(చైతన్యరథం): విజయవాడ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం వద్ద సోమవారం మెగా డీఎస్సీ 2025 స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, క్రీడా సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. ఉపాధ్యాయులపై భౌతిక దాడులు, దూషణలు, బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తూ.. దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఉపాధ్యాయుల పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ఉపా ధ్యాయుల భద్రతకు ప్రభుత్వం భరోసా కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




### రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

- గుంటూరు: కావటి శంకరరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు బొనిగల హైమారావు, షేక్ అబ్దుల్ ఖలీల్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ పి.లలిత బాబు, ఎన్.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.
- పల్నాడు జిల్లా: ముప్పాళ్ల మండలంలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు పి.ఐ.జె. మరియరాజు, మాతంగి సాంబశివరావు, పాపసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం: చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘం నేత బోని అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు పి.వి.కె.ఎం. లక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- అనంతపురం: యర్రగుంట జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జిల్లా ఉపాధ్యాయ నాయకుడు పతకమురి శ్రీనివాసులతో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని దాడిని ఖండించారు.
- కర్నూలు: కర్నూలులో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా ఉపాధ్యాయ సంఘం నేతలు టి.కృష్ణ, ఎం.నాగరాజు, పర్లకల్లూరు మండలానికి చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- అన్నమయ్య: జిల్లా ఉపాధ్యాయ సంఘం నేతలు నల్లమల రామాంజులు, దాదం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విజయవాడ ఘటనను ఖండించారు. ఈ నిరసనలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.
- పశ్చిమగోదావరి: పాలకోడేరు మండలం మోగల్లు హైస్కూల్‌లో, ఉండి మండలంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపట్టారు. జిల్లా ఉపాధ్యాయ సంఘం నేతలు జీఎం సాయిప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. వీరితో పాటు జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- అల్లూరి సీతారామరాజు జిల్లా: పాడేరులో ఉపాధ్యాయ సంఘం నేతలు విజయవాడ ఘటనను ఖండించారు. జిల్లా ఉపాధ్యాయ నాయకులు బోయపల్లి సింహాచలం, మండ్య కేడీ పౌలు తదితరులు ఉపాధ్యాయుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు.
- అనకాపల్లి: కోటపాడు మండలంలో ఉపాధ్యాయులపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసనతో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు నిరసన తెలపడంతో పాటు ఉపాధ్యాయుల భ్రదతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
- బాపట్ల జిల్లా: శావల్యాపురం జడ్పీహెచ్ఎస్‌లో బెజవాడ వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్ర మం జరిగింది. ఈ నిరసనలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.
- అనకాపల్లి జిల్లా: అచ్యుతాపురం మండలం ఎం.జగన్నా థపురం హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విజయవాడ ఘటనను ఖండించింది.





### వైసీపీ గూండాలు వెంటనే శిక్షించాలి

#### ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఏదైనా నియామక ప్రక్రియ, అర్హతలు లేదా స్పోర్ట్స్ కోటా ఎంపికపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య మార్గాలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులపై భౌతిక దాడులకు పాల్పడటం, దూషించడం, బెదిరించడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. జగన్‌రెడ్డి గొడ్డలి సంస్కృతి ఉపాధ్యాయులపై కూడా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య నేర్పించే గురువుల పైనే దాడి చేసి సమాజానికి ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారు అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, విధుల్లో ఉన్న ఉపాధ్యా యులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### క్రీడాకారుల గౌరవాన్ని కాపాడాలి

#### పారా స్పోర్ట్స్ అసోసియేషన్

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వి.రామస్వామి తదితరులు కూడా క్రీడాకారులు, స్పోర్ట్స్ టీచర్లపై దాడులను ఖండించారు. క్రీడాకారుల ప్రతిభను, వారి కష్టాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగి అవమానించవద్దని కోరారు. డీఎస్సీ ద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన క్రీడాకారుల విజయాలను గౌరవించాలని, క్రీడారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచా లని పారా స్పోర్ట్స్ సంఘం విజ్ఞప్తి చేసింది. క్రీడాకారులు, స్పోర్ట్స్ టీచర్లు, కోచ్‌లు, ప్రభుత్వ ఉద్యోగులు భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించేలా ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరింది.

### ఆంధ్ర కబడ్డీ సంఘం ఖండన

ఆంధ్ర కబడ్డీ సంఘం కూడా మెగా డీఎస్సీ–2025 ద్వారా ఎంపికైన క్రీడాకారులపై జరిగిన దాడులు, బెదిరింపులు, అవ మానాలను ఖండించింది. తమ అధికారిక రికార్డుల ప్రకారం డీఎస్సీ ద్వారా నియమితులైన కబడ్డీ క్రీడాకారులు క్రీడా ప్రతిభ కలిగిన వారేనని సంఘం తెలిపింది. ఉపాధ్యాయులు, క్రీడాకారుల గౌరవం, భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పు చేసినట్లు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకా రం చర్యలు తీసుకోవాలని కోరింది.

# కల్కి అవతారంలో మలయప్ప స్వామి

- శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అశ్వవాహనంపై దివ్యదర్శనం
- గోవిందనామస్మరణతో తిరుమాడ వీధులు
- అలరించిన భజనలు, కోలాటాలు, వాయిద్యాలు



తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం రాత్రి అశ్వవాహనంపై కల్కిఅలంకారంలో మలయప్పస్వామి వారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. అశ్వ వాహనానికి ముందు గజరాజులు నడుస్తుండ గా, భక్త బృందాల భజనలు,కోలాటాలు, జీయ్యం గార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ వాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. విశేషసంఖ్యలో తరలివచ్చిన భక్తులు అడుగడు గునా కర్పూర హారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు.

### ఇంద్రియ నియంత్రణకు అశ్వ వాహనం సందేశం

ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలతో పోలు స్తాయి. అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రి యాలను నియమించే నియామకుడిగా ఈ వాహన సేవద్వారా తెలియజేస్తున్నారు. కృష్ణయజుర్వేదం పర మాత్మను అశ్వ స్వరూపంగా తెలియజేస్తుంది. కల్కి స్వరూపంలో అశ్వ వాహనంపై విహరించిన శ్రీమల యప్ప స్వామివారు కలియుగ దోషాలకు దూరంగా ఉండి, నామసంకీర్తనను ఆశ్రయించి భగవంతుని అనుగ్రహం పొందా లని భక్తులకు ప్రబోధిస్తున్నట్లు ఈ వాహనసేవ అంతరార్థాన్ని తెలియజేస్తోంది. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# గురువులపై గూండాగిరి చేసి గవర్నర్‌ని కలుస్తారా?

- పాపాలు బట్టబయలవుతున్నాయనే డైవర్షన్ పాలిటిక్స్
- మిమ్మల్ని చూసి సభ్య సమాజం ఛీకొడుతోంది
- టీచర్లపై రౌడీలతో దాడి చేయించడానికి సిగ్గుండాలి
- అసభ్యకరమైన బూతులు.. ఇదేనా మీ సంస్కృతి?
- వెళ్లి మీరు చేసిన అకృత్యాల గురించి చెబుతారా?
- మీ ప్రభుత్వంలో ఇచ్చిన సర్టిఫికెట్లు కూడా ఫేకేనా?
- రాష్ట్రాన్ని మరో బీహార్‌లా మార్చాలని చూస్తున్నారా?
- రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- జగన్‌రెడ్డి, గొడ్డలి పార్టీపై ఎమ్మెల్యే సోమిరెడ్డి ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలోనే గురువులపై గొడ్డలిపార్టీ గూండాగిరి అత్యంత సిగ్గుచేటు, చీకటి రోజు అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మెరిట్, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన గురువులపై వైసీపీ గూండాలు అమానుషంగా దాడి చేసి పైగా సిగ్గులేకుండా గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక కేసుల్లో ముద్దాయిగా ఉన్న గొడ్డలి పార్టీ నేత జగన్‌రెడ్డి.. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ వద్దకు వెళ్లి ఏం ఫిర్యాదు చేస్తారు? పాఠశాల పిల్లలతో వెళుతున్న బస్సును అడ్డుకోవడం, ఉద్యోగాలు సాధించిన టీచర్లపై గూండాగిరి చేయడం, దౌర్జన్యాలకు పాల్పడటం మీ ఘన కార్యమా? ప్యాంట్ జిప్పులు విప్పడం, తొడలు కొట్టడం, కట్టెలతో దాడి చేయడం, ఆడవాళ్లు-మగవాళ్లు అని లేకుండా ఉపాధ్యాయు లను అసభ్యకరమైన బూతులు తిట్టడం.. ఇదేనా మీ సంస్కృతి? గవర్నర్ దగ్గరకు వెళ్లి ఈ అకృత్యాల గురించే చెబుతారా? మొగుణ్ని కొట్టి మొగసాలకు ఎక్కినట్టు', 'దొంగే దొంగ అన్నట్లు' వైసీపీ తీరు ఉందని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని కళ్లు మూసుకుని అబద్ధాలు మాట్లాడటం కాదు.. జగన్‌రెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే నిన్న జరిగిన దాడి వీడియో ఫుటేజ్‌ను నేరుగా గవర్నర్ ముందు ఉంచాలి. గత ఐదేళ్లలో నిరుద్యోగులను మోసం చేసిన మీరు కూటమి ప్రభుత్వం రాగానే లోకేష్ చొరవతో 16 వేల మందికి పైగా డీఎస్సీ ద్వారా ఉద్యోగా లు వస్తే ఓర్వలేకపోతున్నారు. ఎంతో కష్టపడి మెరిట్ సాధించి, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన యువతపై, లోకేష్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ దాడులకు పాల్పడుతున్నారు. నిన్న జరిగిన అమానుష ఘటనకు వైసీపీ నాయకత్వం సభ్య సమాజానికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

## మీ హయాంలో ఇచ్చిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లు కూడా ఫేకేనా?

ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము లేక రోడ్లపైకి వచ్చి ఇంత వల్గర్‌గా, గలీజుగా ప్రవర్తిస్తారా అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తుంటే ఎందుకు ఇంత కడుపుమంటతో రగిలిపోతు న్నారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం 16 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇస్తే అవన్నీ ఫేక్ అంటూ మొదట తప్పుడు ప్రచారం చేశారు. ఆ తర్వాత కేవలం స్పోర్ట్స్ కోటాపై పడ్డారు. వాస్తవానికి 372 మందికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తే అందులో 252 మందికి వైఎస్ఆర్, జగన్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్న హయాం లోనే సర్టిఫికెట్లు వచ్చాయి. మరి ఆ సర్టిఫికెట్లన్నీ ఫేక్ అని ఒప్పు కుంటారా? గత ప్రభుత్వంలో రోజా క్రీడాశాఖ మంత్రిగా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి శాప్ చైర్మన్‌గా ఉన్నప్పుడు సాఫ్ట్‌బాల్ నేషనల్స్‌కు ఎంపికయ్యారని 25 మందికి రూ.3 లక్షల చొప్పున నగదు పురస్కారాలు ఇచ్చారు. వారిలో ఇప్పుడు 15 మందికి ఉద్యోగాలు వచ్చాయి. మరి మీ ప్రభుత్వంలో మీరిచ్చిన ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు కూడా నకిలీవేనా? పరీక్షలు రాసి మెరిట్ సాధించిన నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం ఇష్టం లేదా? రోడ్లపై బస్సుల ను ఆపి కేకలు వేయడం, శాప్ డైరెక్టర్ ఆఫీస్ నుంచి బయటకు వస్తుంటే దాడి చేయడం, పాఠశాల విద్యార్థులు వెళ్లే బస్సులపై ఎక్కి ప్యాంట్ జిప్పులు విప్పడం, తొడలు కొట్టడం వంటి పనులకు సిగ్గు, శరం ఉండాలి. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో నిరుద్యో గులను నట్టేట ముంచి ఒక్క డీఎస్సీ ద్వారా కూడా ఉద్యోగం ఇవ్వలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో మెగా డీఎస్సీతో పాటు వివిధ శాఖల్లో వేలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తూ నిరుద్యోగులకు అండగా నిలు స్తుంటే ఓర్వలేకపోతున్నారని ధ్వజమెత్తారు.

## మీరు చేసిన పాపాల గురించి ఫిర్యాదు చేసుకోవాలి

గవర్నర్ వద్దకు వెళుతున్న జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే తన పాపాల గురించే ఫిర్యాదు చేసుకోవాలని హితవు పలికారు. తండ్రి అధికారంలో ఉండగా పాల్పడిన రూ.43,000 కోట్ల అవినీతిపై సీబీఐ నమోదు చేసిన 30 కేసులు 14 ఏళ్లు గడుస్తున్నా ఎందుకు విచారణకు రావడం లేదో గవర్నర్‌ను అడగండి. గత ప్రభుత్వం లో జరిగిన రూ.3,500 కోట్ల కల్తీ మద్యం కుంభకోణం, సిట్ విచారణ నివేదికలో తాడేపల్లి ప్యాలెస్ పాత్ర బయటపడిన అంశాన్ని చెప్పండి. కల్తీ మద్యం తాగి సుమారు 30,000 మంది పేదలు ప్రాణాలు కోల్పోవడానికి కారకుడైన తనను ఇంకా ఎందు కు అరెస్ట్ చేయలేదో గవర్నర్ దగ్గరే నిలదీయాలని ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తుంటే, రాజకీయ లబ్ధి కోసం అడ్డంకులు సృష్టి స్తూ గూండాగిరి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## మద్యం కుంభకోణం నుంచి మళ్లించడానికే డ్రామాలు

గత ప్రభుత్వ మద్యం కుంభకోణం పాపాలను కప్పిపుచ్చు కోవడానికే రోడ్లపై రోత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని శాఖలను మూలన పడేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు బడ్జెట్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నాయి. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ బాధ్యతలు చేపట్టాక విద్యాశాఖలో సమూల ప్రక్షాళన జరిగింది. మోడల్ స్కూల్స్ బలోపేతం కావడం, క్లాస్‌కు ఒక టీచర్‌ను నియమించే విధానం తీసుకురావడం, వేలాది మందికి ఉద్యోగాలివ్వడమే కాకుండా మరో డీఎస్సీకి సిద్ధమవ్వడం చూసి తట్టుకోలేకపోతున్నారు. లోకేష్ సక్సెస్ అవుతుండటంతో కడుపుమంటతో బద్నాం చేసే కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

## ప్రశ్నించే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుంది. నిజంగా ప్రశ్నించే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లా డాలి. రెండేళ్లుగా అసెంబ్లీలో అడుగుపెట్టే ధైర్యం లేని జగన్‌రెడ్డి రోడ్లపైకి రౌడీలను పంపి సిగ్గులేని చేష్టలు చేయిస్తున్నారు. నిన్నటి ఘటనను చూసి సభ్య సమాజం ఛీకొడుతోంది. అక్కడ ధర్నా చేసింది ఏమైనా డీఎస్సీ అభ్యర్థులా? చదువుకున్న గ్రాడ్యుయేట్లా? నిరుద్యోగులా? అంతా జగన్ పంపిన రౌడీ గ్యాంగ్, ఏ సంబంధం లేని వ్యక్తులు. అలాంటి గూండాలను పెట్టి ఉద్యోగాలు సాధించిన టీచర్లపై దాడులు చేయించి ఎదురుదాడి అంటూ గవర్నర్‌కు చెప్పుకోవడానికి సిగ్గుండాలి. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయా లను రోడ్డుకీడ్చి రాష్ట్రాన్ని మరో బీహార్‌లా మార్చాలని వైసీపీ చూస్తోంది. పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ మాదిరిగానే జగన్‌కు కూడా ప్రజలు తగిన బుద్ధి చెబుతారు, రాజకీయంగా అదే గతి పడుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చే ఇలాంటి అరాచకాలను సాగనిచ్చే ప్రసక్తే లేదు. గత ప్రభుత్వంలో జరిగిన రూ.3,500 కోట్ల కల్తీ మద్యం కుంభకోణం, సిట్ నివేది కల ద్వారా పచ్చి నిజాలు పత్రికలు, టీవీలు, సోషల్ మీడియాలో బయటపడుతున్నాయి. దీనిపై సమాధానం చెప్పుకోలేక, ఎదుర్కొనే ధైర్యం కూడా లేక ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ డీఎస్సీ వివాదాన్ని, రోడ్డు డ్రామాలను తెరపైకి తెచ్చారు. గతంలో ప్రజలు అడిగిన బ్రాండ్లు ఇవ్వకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం తెచ్చిన నాసి రకం బ్రాండ్లు తాగి 30,000 మంది ప్రాణాలు కోల్పోయారు. బయట రాష్ట్రాల నుంచి తెచ్చుకునే వెసులుబాటు లేకుండా చేసి రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఈ పాపాలు బట్టబయలవుతుండ టంతోనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇప్పటికైనా గవర్నర్ దగ్గరకు వెళితే 14 ఏళ్లుగా విచారణకు రాని రూ.43,000 కోట్ల సీబీఐ కేసులు, వేలాది మంది ప్రాణాలు తీసిన మద్యం మాఫియా గురిం చే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## దాడులు చేసే హక్కు మీకెవరిచ్చారు?

ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నిరసన తెలిపే హక్కు ఉంటుంది తప్ప, రోడ్లపై పడి దాడులు చేసే హక్కు, అసభ్యంగా ప్రవర్తించే హక్కు ఎవరికీ లేదని జగన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా చుట్టూ ఉన్న కోటరీని పక్కనపెట్టి ప్రజల్లో తనపై ఉన్న అసహ్యాన్ని తెలుసుకుని పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఎంతో కష్టపడి మెరిట్‌లో ఎంపికైన ఆడబిడ్డలు సమాజంలో గౌరవంగా తలెత్తుకోకుండా వారిపై బురదజల్లే నీచ ప్రయత్నం చేస్తున్నారు. మీ తండ్రి వైఎస్సార్, మీ హయాంలో స్పోర్ట్స్ కోటా కింద ఇచ్చిన 250కి పైగా సర్టిఫికెట్లకు, రోజా గారి హయాంలో ఇచ్చిన ప్రోత్సాహకాలకు మీరిచ్చే సమాధానం ఏమిటి? వాటిపై నిలదీస్తే సమాధానం చెప్పలేక తలదించుకుంటున్నారు. లోకేష్ బాబు సాధించిన విజయాన్ని చూసి ఓర్వలేక రగిలిపోతున్నారు. రేపు గవర్నర్ దగ్గరకు వెళ్లి ఏమి చెబుతారు? రాష్ట్రంలో పేద పిల్లల భవిష్యత్తు బాగుపడకూడదు, డిసెంబరులో వచ్చే మరో డీఎస్సీని ఆపేయండి, నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇవ్వనివ్వను అని చెబుతారా? రక్తం అంటిన చేతులతో వెళ్లి గవర్నర్ కాళ్లు పట్టుకుని, తమ పార్టీ చేసిన అకృత్యాలకు క్షమాపణ చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. అసెంబ్లీని ఎగ్గొట్టిన జగన్‌కు ప్రజా సమస్యల గురించి మాట్లాడే ఏ అర్హత లేదని గవర్నర్ గారే నిలదీయాలి. లోకేష్ డీఎస్సీపై దమ్ముంటే ప్రజల సమక్షంలో చర్చకు రావాలని సవాల్ విసిరితే పారిపోయిన వ్యక్తి జగన్. మహనీయుడు ఎన్టీఆర్ 'తెలుగుదేశం పార్టీ' పెట్టి సైకిల్ గుర్తుతో "ప్రజలే దేవుళ్లు – సమాజమే దేవాలయం" అని నినదిస్తే.. అరాచకాలే ధ్యేయంగా పెట్టుకున్న జగన్‌రెడ్డి తన పార్టీకి 'గొడ్డలి' గుర్తు పెట్టుకుని 'రప్ప రప్ప' అనే స్లోగన్ పెట్టుకుంటే సరిగ్గా సరిపోతుందని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, చిల్లర రాజకీయాలతో రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# గొడ్డలి పార్టీకి ప్రజలే సమాధానం చెబుతారు



- టీచర్లపై రౌడీయిజం అప్రజాస్వామికం
- టీడీపీ మైనారిటీ కార్యదర్శి షేక్ మహమ్మద్ నూర్

అమరావతి(చైతన్యరథం): డీఎస్సీ స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేయడం కట్టెలు, రాడ్లు తీసుకుని రౌడీయిజం చేయడం నీచమైన చర్య అని టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ నూర్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియను మంత్రి నారా లోకేష్ ఎంతో పారదర్శకతతో పూర్తి చేశారు. అయినా వైసీపీ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డా రు. వారి ఆరోపణలకు ఇప్పటికే అధికారులు ఆధారాలతో సహా సమాధానం ఇవ్వడం డీఎస్సీ పారదర్శకతకు నిదర్శనమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసగించి.. ఇప్పుడు పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తుంటే ఏదోరకంగా వక్రీకరించి బురదజల్లాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ నాయకులు చేస్తున్న దుశ్చ ర్యలకు ఉద్యోగులు, నిరుద్యోగులు గట్టిగా సమాధానం చెబుతారని హెచ్చరించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ అయితే..నీతి నిజాయితీకి మారుపేరు తెలుగుదేశం ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాన్ని చుట్టుముట్టి స్పోర్ట్స్ టీచర్లపై దాడి చేసేలా ప్రేరేపించడం హేయమైన చర్య అని ఖండించారు. వచ్చే ఎన్నికల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు గొడ్డలి పార్టీకి బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు సహకరించాలని, లేదంటే ప్రజలలో అభాసుపాలు కావడం ఖాయమని హితవు పలికారు.

# ఆపదలో ఉన్న పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

● బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దుగ్గిరాల (చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్యసేవతో ద్వారా అత్యవసర, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నిత్య ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని పాల్గొని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం, మెరుగైన వైద్య సహాయం నిమిత్తం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు..పెదపాడు మండలం ఏపూరు గ్రామానికి చెందిన కొలుసు జగదీష్ వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 2 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి కొలుసు కోమలేష్ వైద్య చికిత్స కోసం మంజూరైన రూ. 1.20 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు అందించి కొండంత భరోసా కల్పించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న మరో చిన్నారికి మెరుగైన వైద్య సేవలు పొందేందుకు వీలుగా అవసరమైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ప్రతిపాదనలను సంబంధిత శాఖ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించడం జరిగిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. క్లిష్ట సమయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని తమకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి ప్రాణదాతగా నిలిచారని లబ్ధిదారుల కుటుంబసభ్యులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రూ.122 కోట్ల హెచ్ఏఎం నిధులతో ఏలూరు జిల్లాలో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లాలోని పురపాలక సంఘాలు, ఏలూరు నగరపాలక సంస్థలో రూ.122 కోట్లహెచ్ఏఎం నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లతో కలిసి మంగళవారం ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో శంఖుస్థాపన చేశారు. హైబ్రిడ్ యాన్యూటి మోడల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడి పట్టణాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, ప్రజలు తిలకించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ... ఏలూరు నగరపాలక సంస్థలో లో రూ 50 కోట్లు అభివృద్ధి పనులు చేపట్టడం శు భపరిణామమన్నారు. ఈ నిధుల ద్వారా నగరంలో పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఏలూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా.ఎం.జె. అభిషేక్ గౌడ, కమీషనర్ ఏ. భానుప్రతాప్, ఏలూరు ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్లలో ఎన్నడూ లేని అభివృద్ధి : మంత్రి నిమ్మల

●పాలకొల్లులో హామ్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు శ్రీకారం



పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయి అశాంతి, కక్షసాధింపులు, వేధింపులే కనిపించాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని తెలిపారు. పాలకొల్లులో జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం హామ్ నిధులు రూ 43. 88 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో శ్రీకారం చుట్టిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసార సమావేశంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడారు. పట్నంలోని అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. పాలకొల్లు పట్టణ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో గత టీడీపీ ప్రభుత్వంలో రూ.200 కోట్లతో గోదావరి జలాల సరఫరా పథకాన్ని మంజూరు చేశామని మంత్రి తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పథకం నిర్లక్ష్యానికి గురై నిలిచిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని పునరుద్ధరించి పనులు జరిగేలా చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ పథకం పూర్తయితే వేసవి కాలంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సురక్షిత తాగునీరు అందుతుందన్నారు.

**పేదలకు వైద్యసాయం**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యసాయం అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో గత రెండేళ్లలో సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.17.59 కోట్లకు పైగా వైద్యసాయం అందించామని తెలిపారు. ప్రతి వారం అర్హులైన బాధితులకు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. పాలకొల్లులోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని గత టీడీపీ ప్రభుత్వంలో 100 పడకల స్థాయికి పెంచడంతో పాటు కొత్త భవన నిర్మాణానికి రూ.12.60 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ఏడాదిలో పూర్తికావాల్సిన ఈ భవనం గత ఐదేళ్లలో పూర్తి కాలేదని విమర్శించారు. ప్రస్తుతం పనులను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

**మంచినీటి చెరువుకు సుందరీకరణ**

బ్రాడీపేట బైపాస్ రోడ్డులోని మంచినీటి చెరువును ఆధునిక పార్కుగా తీర్చిదిద్దే పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేలా సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు పాలకొల్లు నియోజకవర్గానికి రూ.1170 కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చి రహదారులు, తాగునీరు, వైద్యం, విద్యుత్, సాగునీరు, పార్కులు, పాఠశాలలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున పనులు చేపట్టామని మంత్రి రామానాయుడు తెలిపారు.

# నియోజకవర్గాల్లో మౌలిక వసతుల కల్పనకి పెద్దపీఠ

●రెండేళ్లలో అభివృద్ధి పనుల కోసం రూ.532 కోట్లు కేటాయింపు : స్పీకర్



అనకాపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించడం జరుగుతుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. మంగళవారం నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేతృత్వంలో జరిగిన పట్టణాల ముఖచిత్రం మారేలా ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచే వర్చువల్ శంకుస్థాపన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండేళ్లలో రికార్డు స్థాయిలో నర్సీపట్నం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం రూ.532 కోట్లని ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. స్థానిక నేతలు ఈ అభివృద్ధిని ప్రజలకు చూపించాలని కోరారు. వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో వి.ఎం.ఆర్.డి.ఏ నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు దూసుకుపోతోందని, ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. వి.ఎం.ఆర్.డి.ఏ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాలు, వసతుల కల్పనకి ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. నర్సీపట్నం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచనల మేరకు రూ.41.50 కోట్ల వీఎంఆర్డీఏ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రహదారులు, కాలువలు, కల్వర్టులు, తాగునీరు, వీధి దీపాలు, కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వీఎంఆర్డీఏను పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా చిరునామాగా మారుస్తున్నామని పేర్కొన్నారు.

# వాయుగుండం ప్రభావంపై జిల్లా అధికారులతో ఎంపీ కలిశెట్టి సమీక్ష



విజయనగరం (చైతన్యరథం): వాయుగుండం ప్రభావంపై జిల్లా అధికారులతో సమీక్ష, ప్రజలు భద్రత దృష్ట్యా ప్రస్తుత పరిస్థితులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అధికారులకు పలు సూచనలు చేశారు. విజయనగరం జిల్లాలో పరిస్థితులపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్లో మాట్లాడి సమీక్షించారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట్ల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు 23, 24 తేదీల్లో వాయుగుండం ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, కాల్ సెంటర్ల ద్వారా అవసరమైన సమాచారం అందించాలని ఎంపీ సూచించారు. "ప్రజల భద్రతే తొలి ప్రాధాన్యత – ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి" అని ఎంపీ స్పష్టం చేశారు.

# క్రీడా ఉపాధ్యాయులపై గొడ్డలిపార్టీ దాడి పిరికిపంద చర్య

● మండిపడ్డ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో 14 డీఎస్సీలు నిర్వహించి లక్షలాది ఉద్యోగాలు నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని అక్కస్సుతో నిరుద్యోగుల్లో ప్రజాధరణ కూటమి ప్రభుత్వానికి వస్తున్న వైనం చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు. శాప్ కార్యాలయం వద్ద క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందిన యువతి యువకులపై వైసీపీ రౌడీలు గూండాలు రాజమండ్రి విజయవాడ ప్రాంతాల నుండి పోగిచేసి నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారే ఈ దాడికి అవినాష్ నాయకత్వం వహించి లేళ్ళ అప్పిరెడ్డి, పేర్ని కిట్టు, మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాసరావు రౌడీ షీటర్లను ప్రోత్సహించి కోడిగుడ్లు రాళ్లు కర్రలు పట్టుకొని పోలీసులు తోసివేసి ఉద్యోగులపై దాడి చేసి భయాందోళన కలిగించారని అన్నారు. ఇటువంటి చర్యలు జగన్ రెడ్డికి తగదని అతనికి సత్తా ఉంటే అసెంబ్లీ కొచ్చి తన వాని వినిపించి డీఎస్సీలో అవకతవకలపై మాట్లాడాలని నాగ జగదీష్ సవాల్ విసిరారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## రూ.19 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శ్రీకారం

**● ఏలూరు జిల్లాలోనే జంగారెడ్డిగూడెంను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలు పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయగా, అందులో భాగంగా జంగారెడ్డిగూడెం పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.19 కోట్ల పనులకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ఆలపాటి గంగాభవాని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, అనంతరం స్థానికంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నావీ పథకం కింద మంజూరైన ఈ రూ.19 కోట్ల నిధులతో పట్టణంలోని అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పార్కుల సుందరీకరణ, ఆధునిక వీధి దీపాలు, రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ... వాస్తవానికి జంగారెడ్డిగూడెం పట్టణానికి కూటమి ప్రభుత్వం మొత్తం రూ.169.06 కోట్ల భారీ నిధులు మంజూరు చేసిందని, ఇందులో ఇప్పటికే హెచ్‌ఏఎం పథకం ద్వారా తాగునీటి సరఫరాకు రూ.101.16 కోట్లు, అమృత్ 2.0 కింద నీటి పారుదల పునరుద్ధరణకు రూ.2.87 కోట్లు, నదీవీ 2.0 మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధుల కింద మరో రూ.6.03 కోట్లు కలిపి మొత్తం రూ.110.06 కోట్ల విలువైన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుచున్నాయని తెలిపారు. వీటికి అదనంగా కొత్తగా మంజూరైన రూ.59 కోట్లలో భాగంగా జంగారెడ్డిగూడెం పట్టణానికి రూ.19 కోట్ల HAM పనులకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేయగా, మిగిలిన రూ.40 కోట్ల UCF Phase-III డ్రైనేజీ పనులకు త్వరలో అనుమతులు వచ్చి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 169 కోట్ల నిధులు తీసుకువచ్చి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, ఈ పనులన్నీ నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేసి జంగారెడ్డిగూడెంను ఏలూరు జిల్లాలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనివ్వాలి

**● బాపట్ల జిల్లా అభివృద్ధిపై డీడీఆర్సీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు**



బాపట్ల (చైతన్యరథం): బాపట్లలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన బాపట్ల జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశంలో వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులతో నక్కా ఆనందబాబు చర్చించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని అమృతలూరు, భట్టిప్రోలు, కొల్లూరు, చుందూరు, వేమూరు మండలాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని నక్కా ఆనందబాబు సూచించారు.

## ఉపాధ్యాయులపై దాడి అత్యంత హేయం : దొండపాటి విజయ్

గౌరవప్రదమైన టీచర్లపై గంజాయి, బ్లేడ్ ముఠాలతో దాడులు చేయించడం అత్యంత దారుణమని, ప్రకాశం, గుంటూరు ప్రాంతాల నుంచి రౌడీలను రప్పించి పథకం ప్రకారమే దాడులు చేయించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. క్రీడలు, మాజీ సైనికుల కోటాలో నిబంధనల ప్రకారం ఎంపికైన ఉపాధ్యాయులను అవమానించడం సరికాదన్నారు. గ్రూప్-1 అక్రమాల నుంచి దృష్టి మళ్లించేందుకే మెగా డీఎస్సీపై జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సమాజానికి మార్గదర్శులైన గురువులతో పెట్టుకుంటే జగన్‌కు భవిష్యత్తు ఉండదని ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్తుకు లోకేష్ చేస్తున్న కృషిని చూసి జగన్ విస్తుపోతున్నారని విమర్శించారు. వైసీపీ ముసుగులో రాష్ట్రంలో అరాచక శక్తులు తిరుగుతున్నాయని మెగా డీఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం 16340 ఉద్యోగాలు ఇచ్చిందని, వైసీపీ చేస్తున్నది అసలు ఉద్యమమే కాదని, వారు చేసే ఉద్యమంలో అసలు నిరుద్యోగ యువత లేరని ఆరోపించారు.

## పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి బృహత్తర అడుగు

**●హెచ్ఏఎం పథకం ద్వారా నగరానికి రూ.300 కోట్లు**

**●70--80 ఏళ్లుగా ఉన్న క్వారీ ప్రాంత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**




రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM) పథకం ద్వారా నగరంలో రూ.300 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆనం కళా కేంద్రంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కలెక్టర్ కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలో పదేళ్ళు, పదిహేనేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను తాము గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పరిమితమైన నిధులు ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ గత రెండేళ్లుగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. క్వారీ ప్రాంతంలో 70--80 సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందన్నారు. అమృత్ 2.0 పథకం కింద సుమారు రూ.230 కోట్ల విలువైన పనులు చేపట్టగా, అందులో క్వారీ ప్రాంత నీటి సమస్య పరిష్కారానికి సుమారు రూ.100 కోట్లతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. పనుల సమయంలో ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ వారు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఎస్బీఎం 2.0 కింద సుమారు రూ.61 కోట్ల పనులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రోడ్లు, డ్రైన్లు, పూడికతీత పనులకు రూ.5 కోట్లు, గోదావరి పుష్కరాల పనులకు రూ.100 కోట్లు, ఎన్ఆర్‌సీపీ కింద మరో రూ.110 కోట్లతో పనులు చేపడుతున్నామని వివరించారు. వీటితో కలిపి నగరపాలక సంస్థ పరిధిలో సుమారు రూ.505 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. హెచ్ ఏ ఏం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.7వేల కోట్ల పనులు మంజూరు కాగా, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధికి సుమారు రూ.300 కోట్ల నిధులు వచ్చినట్లు చెప్పారు. వీటిలో సుమారు 65 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 13 కిలోమీటర్ల బీటీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.130 కోట్లు వినియోగించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం నిర్మాణమే లక్ష్యంగా గత రెండేళ్లలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీలను మరమ్మతు చేయడంతో పాటు కొత్త డ్రైన్లను నిర్మించామన్నారు.

## మేరిస్ స్టెల్లా విద్యార్థినులతో 'యువత భవితకు భరోసా' ముఖాముఖి

**●యువత ఆకాంక్షలకు అనుగుణంగా విజయవాడను ప్రగతి పథంలో నడిపిస్తాం: ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ స్టెల్లా కళాశాల విద్యార్థినులతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) 'యువత భవితకు భరోసా' పేరుతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో విద్య, ఉపాధి, మహిళా సాధికారత, రాజకీయాలు, సామాజిక అంశాలు, విజయవాడ అభివృద్ధి తదితర అంశాలపై ఆయన విస్తృతంగా చర్చించారు. అనంతరం ఎంపీ చిన్ని మాట్లాడుతూ.. నేటి యువత కేవలం విద్యకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలు, రాజకీయాలు, మహిళలకు కల్పిస్తున్న అవకాశాలు, రిజర్వేషన్లు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం సంతోషకరమన్నారు. మేరిస్ స్టెల్లా విద్యార్థినులు సమాజం, రాజకీయాలు, మహిళా రిజర్వేషన్లపై ప్రదర్శించిన చైతన్యం తనను ఆకట్టుకుందని పేర్కొన్నారు. యువతకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు పారదర్శకమైన నియామక ప్రక్రియ ద్వారా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. DSC, APPSC వంటి నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాల భర్తీలో పారదర్శకతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని యువతకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్గదర్శకత్వం, అవకాశాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించినప్పుడే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని చిన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సెల్ఫీ వీడియో తీసుకున్నారు. మహిళలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విజయవాడ నగర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. యువత ఆకాంక్షలు, అవసరాలు, భవిష్యత్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విజయవాడను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## పారా క్రీడల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు... ఎన్నో కుటుంబాలకు భరోసా

**● రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు**



వినుకొండ (చైతన్యరథం): పారా స్పోర్ట్స్‌లో ప్రతిభ కనబరిచి అనేక మంది క్రీడాకారులు క్రీడా కోటా, తమ విద్యార్హతలు మరియు ప్రతిభ ఆధారంగా వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సాధించారని, రంగోలి రవి - ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్, బెంగళూరు. రెడ్డి నారాయణరావు - కస్టమ్స్, విశాఖపట్నం. పామంజి రాజేష్ - కోచ్, DSA, నెల్లూరు. ఉప్పు అభినవ్ - MBBS... ఇలా ఎంతోమంది పారా క్రీడాకారులు క్రీడల ద్వారా తమ జీవితాలను నిలబెట్టుకోవడంతో పాటు, తమ కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారు. మరెంతోమంది క్రీడాకారులకు క్రీడా కోటా, విద్యా అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఇతర ఉపాధి అవకాశాలు లభించాయని రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. పారా స్పోర్ట్స్ కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాకుండా, దివ్యాంగుల జీవితాల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం మరియు ఆర్థిక స్వావలంబన తీసుకురావడానికి కూడా ఒక గొప్ప మార్గం అని ఈ విజయాలు నిరూపిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పారా క్రీడాకారులు ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఇప్పటివరకు 527 జాతీయ పతకాలు, 52 అంతర్జాతీయ పతకాలు సాధించారు. అంతేకాకుండా ముగ్గురు పారా క్రీడాకారులు పారిస్ 2024 పారాలింపిక్స్‌లో పాల్గొన్నారు. ఆరుగురు పారా క్రీడాకారులు పారా ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనగా, వారిలో ముగ్గురు రజత పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచారు. పారా క్రీడాకారుల ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ.3 కోట్ల వరకు క్రీడా ప్రోత్సాహక నగదు పురస్కారాలను పారా క్రీడాకారుల ఖాతాల్లో జమ చేసిందన్నారు.

## పొన్నూరును స్వర్ణపురిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు : ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**● రూ.28 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్ శంకుస్థాపన**



పొన్నూరు (చైతన్యరథం): పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (HAM మోడల్) కింద రూ.28 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. పొన్నూరు పట్టణంలోని ఎస్.పి.పీ. రోడ్‌లోని వై.జె. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పొన్నూరు ఎమ్మెల్యే శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... పొన్నూరు పట్టణ అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే వేగం పుంజుకుందని అన్నారు. తన తండ్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి హయాం నుంచి పొన్నూరు అభివృద్ధికి కృషి కొనసాగుతోందని, తాను 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ఐడీఎస్సీ నిధులతో పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. నిడుబ్రోలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన నిధులను తీసుకురావడంతో పాటు, చెరువు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకువెళ్లి, భూములు ఇచ్చిన రైతులకు ఐదు రెట్ల పరిహారం అందేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. నిడుబ్రోలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, పొన్నూరు రక్షిత మంచినీటి పథకాలను రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా నిలిచేలా నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ కాంప్లెక్స్, రాజీవ్ గాంధీ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు పట్టణంలోని మురుగునీటి కాలువల నిర్మాణాన్ని కూడా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పురపాలక సంఘం నిర్వహణపై ప్రజల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి పురపాలక సంఘం అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. 54 చెత్త సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి పొన్నూరు పురపాలక సంఘాన్ని స్వచ్ఛ పురపాలక సంఘంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. తాజాగా రూ.28 కోట్ల HAM నిధులతో పట్టణ పరిధిలో మిగిలిన రహదారులను అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఈ నెల 24వ తేదీన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శ్రీకారం

**●అమరావతి మండలం మునగోడులో రూ.3.37 కోట్ల పనులు ప్రారంభం**



పెదకూరపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అమరావతి మండలం మునగోడులో రూ.3.37 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. మునగోడు-అత్తలూరు బీటీ రోడ్డు, సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు తదితర మౌలిక వసతుల పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. మునగోడులోని వివిధ ప్రాంతాలతో పాటు ఎస్సీ కాలనీ, ఉర్దూ పాఠశాల, ఆలయాల పరిసరాలు, కాపుల బజార్‌లో కూడా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు సమకూర్చి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకోని అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు వంటి పనులు జరుగుతున్నాయని, ప్రజలకు కనిపించేలా అభివృద్ధి పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్లు

**●రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.5,500 కోట్లు.. వినుకొండకు రూ.25 కోట్లు: చీఫ్ విప్ జీవీ**

**●వర్చువల్‌గా అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం చంద్రబాబునాయుడు**



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గుర్రం జాషువా కళాప్రాంగణంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.5,500 కోట్లతో కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా వినుకొండ అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో వినుకొండ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి, మౌలిక వసతుల పనులను చేపట్టి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని జీవీ ఆంజనేయులు తెలిపారు. రూ.25 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు జీవీ తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడతామని చెప్పారు. వినుకొండ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుమారు రూ.240 కోట్లతో చేపడుతున్న తాగునీటి పథకం పనులను కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**ఉపాధ్యాయులపై దాడి అమానుషం**

విజయవాడ శాప్ కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై జరిగిన దాడిని జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఉద్యోగ నియామకాలపై వినతిపత్రం అందించేందుకు వెళ్లిన ఉపాధ్యాయులపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. గురువులపై దాడులను సహించేది లేదని, ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోంమంత్రిని కోరినట్లు తెలిపారు. రౌడీయిజం, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు యంత్రాంగాన్ని కోరారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## టీచర్లపై చిల్లర రౌడీల దాష్టీకం

**● ఖండించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు**




గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తు కోసం నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే జగన్ రెడ్డి ప్యాంటు తడిసిపోతుంది. రౌడీలు, గంజాయి, బ్లేడు బ్యాచ్‌కి వైసీపీ కార్యకర్త అనే ముసుగు వేసాడు జగన్ రెడ్డి.. అని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ నాయకులుగా చలామణి అవుతున్న వారు చిల్లర రౌడీలు, గంజాయి బ్యాచ్.. ఈ సంతతిని సృష్టించింది జగన్‌రెడ్డే అని, డీఎస్సీ నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగ అవకాశాలు కల్పించి తద్వారా నాణ్యమైన విద్యను ప్రతీ కుటుంబానికి చేర్చి రాష్ట్రంలో విద్యావ్యాప్తికి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని అన్నారు. సీబీటీ విధానంలో పారదర్శకంగా ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు జరిగాయని, అర్హులైనవారు ఉద్యోగాలు సాధించి విధులు నిర్వహిస్తున్నారని అ న్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా చేపట్టలేని జగన్... నేడు కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీపై ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. రాజకీయంగా పతనమైన జగన్ రెడ్డి రౌడీలను, సైకో బ్యాచ్, బ్లెడ్ బ్యాచ్‌ని పోగేసుకొని అధ్యాపకులపై దారుణాలకు ఒడిగట్టడం సమాజం మొత్తం చూస్తోందని, తన రాజకీయాల కోసం ఉపాధ్యాయులుగా వృత్తిలోకి ప్రవేశించిన అధ్యాపకులను అవమానించడం సరికాదన్నారు. విజయవాడలో గత సోమవారం జరిగిన సంఘటన బాధ్యులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

**జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ...** తమ నైపుణ్యంతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందితే వారిపై జగన్‌రెడ్డి, వైసీపీ గుండాలు బురద జల్లుతున్నారని అన్నారు. జగన్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను ముంచారని అన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ పోస్టులను భర్తీ చేస్తే జగన్ తట్టుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నాడని, రాష్ట్రంలోని యువత తమ స్కిల్స్‌తో గౌరవ ప్రధమైన ఉద్యోగాలు చేసుకోవాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ మాట్లాడుతూ...**

జగన్‌రెడ్డి తన హయాంలో దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని, ఐదేళ్లలో ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేకపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలిస్తే ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని పదేపదే ఆరోపణలు చేస్తున్నాడే తప్ప ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసీపీ నాయకులు ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వారికి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

## గుంటూరు అభివృద్ధికి సహకరించిన సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు : ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష



గుంటూరు (చైతన్యరథం): వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటూరు నగర అభివృద్ధికి సంబంధించి రూ.205 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నా తరఫున, గుంటూరు నగర ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ షేక్.హసన్‌భాష తెలిపారు. గుంటూరు నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన మరియు నగర సమగ్ర అభివృద్ధికి ఈ నిధుల కేటాయింపు దోహదపడనుంది. గుంటూరు నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## గురువులపై దాడి సమాజం సిగ్గుపడేలా ఉంది : గద్దె క్రాంతి

విజయవాడ (చైతన్యరథం): పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మంగళవారం నాడు తీవ్రంగా మండిపడ్డారు. విజయవాడలో స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయుల విషయంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, వారిపై దాడి చేయడానికి ప్రయత్నించడం బాధించాయని పేర్కొన్నారు. గురువులు ఎక్కడ కనిపించినా గౌరవంతో నమస్కరించే సంస్కృతి మనదని, అలాంటి గురువులపైనే దాడులకు దిగడం సభ్య సమాజం సిగ్గుపడే విషయం అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, వారి సర్టిఫికెట్లపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులను ఆశ్రయించి ఆధారాలతో విచారణ కోరాలి తప్ప.. భౌతిక దాడులకు దిగడం, భయభ్రాంతులకు గురిచేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించారని, ఇప్పుడు కూడా వారిని రాజకీయ వివాదాల్లోకి లాగడం దురదృష్టకరమన్నారు.

## ఏ ముఖం పెట్టుకుని గవర్నర్‌ను కలుస్తావు జగన్ !

**●శాప్ కార్యాలయం వద్ద చేసిన వికృత చేష్టలు, రోతపనుల వీడియో చేపిస్తావా?**

**●విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపై దాడికి పాల్పడటం దారుణం : సోమిరెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం): ఏ ముఖం పెట్టుకుని వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర గవర్నర్‌ను కలుస్తున్నారో చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. శాప్ కార్యాలయం వద్ద చేసిన వికృత చేష్టలు, రోతపనుల వీడియోను చూపిస్తారా? విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపై దాడికి పాల్పడ్డామని చెబుతారా? రాష్ట్రంలో టీచర్ ఉద్యోగాల భర్తీ వద్దు,....మళ్లీ డీఎస్సీ నిర్వహించవద్దని కోరుతారా? ముందు రూ.3200 కోట్ల లిక్కర్ స్కామ్ గురించి, 14 ఏళ్ళగా కోర్టుల్లో విచారణ ప్రారంభం కాని రూ.43 వేల కోట్ల అక్రమాస్తుల కేసుల గురించి కూడా ప్రస్తావించాలని అన్నారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... 372 స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలకు సంబంధించి 252 మందికి క్రీడా సర్టిఫికెట్లు తామే(వైఎస్సార్, జగన్ రెడ్డి) ఇచ్చామని కూడా గుర్తుచేయాలని, ఫిర్యాదులు చేయడం కాదు...చేసిన పాపాలకు గవర్నర్ కాళ్లు పట్టుకుని జగన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. అసెంబ్లీకి వచ్చే దమ్ము లేదు, కానీ రోడ్లపై రప్పారప్పా అనడానికి సిగ్గులేదా? బెంగాల్‌లో మమతా బెనర్జీకి పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి కూడా తప్పదని హెచ్చరించారు.

## కూటమి నేతలకు దిష్టి తీసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు నగర కార్పొరేషన్‌కు రూ.240 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయడంపై టీడీపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, నారాయణ చిత్రపటాలకి ఎమ్మెల్యే కోటంరెడ్డి దిష్టి తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందన్నారు. భావితరాల భవిష్యత్ కోసం అనేక పరిశ్రమలను తీసుకొస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధికి 240 కోట్ల రూపాయలు నెల్లూరు నగర కార్పొరేషన్‌కు ప్రభుత్వం కేటాయించిందన్నారు. వైసీపీ దిష్టి, శాపనార్థాలు, తిట్లు కూటమికి తగలకూడదని దిష్టి తీశామని చెప్పారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగబోతోందని ఎమ్మెల్యే అన్నారు. చరిత్ర కనీవినీ ఎరుగని రీతిలో రెండున్నరేళ్లలో రూరల్‌లో విస్తృత అభివృద్ధి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరో రూ.300 కోట్ల నిధులు కార్పొరేషన్‌కు వచ్చేలా మంత్రి నారాయణ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని గెలిపించాలని ప్రజలని కోరుతున్నామన్నారు. 1000 ఓట్లు తక్కువ కాకుండా 72 డివిజన్లలో క్లీన్ స్వీప్‌తో కూటమికి గెలుపు గిఫ్ట్ ఇవ్వాలన్నారు. కూటమి మేయర్ అభ్యర్థికి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందించాలని కోటంరెడ్డి కోరారు.

## కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.165.73 కోట్లు

**●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శంకుస్థాపన**



కొండపల్లి (చైతన్యరథం) : కొండపల్లి మున్సిపాలిటీలో పట్టణ మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీలో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి హెచ్.ఎ.ఎం. విధానంలో సుమారు రూ.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. కొండపల్లి అనుమోలు కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఎ.ఎం) విధానం ద్వారా రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధికి తాజాగా రూ.25 కోట్లు మంజూరు చేయగా, వీటిని కొండపల్లి మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణానికి రూ.3.35 కోట్లు, 13.403 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.16.61 కోట్లు, మున్సిపల్ కార్యాలయం వద్ద పార్కు అభివృద్ధికి రూ.53.72 లక్షలు, రివర్ పార్క్, ఫెర్రీ ఘాట్ పార్కు అభివృద్ధికి రూ.3.38 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికత, పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

## బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి మరో అడుగు.. హ్యామ్‌తో రూ.22 కోట్ల పనులకు శ్రీకారం

కోవూరు (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జరిగిన హ్యామ్ (Hybrid Annuity Model) ప్రాజెక్టుల వర్చువల్ ఫౌండేషన్ కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం తిరుమల నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.22 కోట్ల నిధులు కేటాయించడంతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే దాదాపు రూ.68 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని గ్రేడ్-2 మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. తాజాగా హ్యామ్ విధానంలో భాగంగా మరో రూ.22 కోట్ల నిధులు కేటాయించడంతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊతం లభించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే చేపట్టిన రూ.68 కోట్ల పనులకు తాజా రూ.22 కోట్లను కలిపితే మొత్తం దాదాపు రూ.90 కోట్లతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఏర్పడిందని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ అవసరమైన నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గిద్దలూరు మున్సిపాలిటీ అభివృద్ధికి విప్లవాత్మక అడుగులు : ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అభివృద్ధిలో నూతన అధ్యాయానికి శ్రీకారంచుడుతూ... మున్సిపల్ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM) కార్యక్రమంలో భాగంగా పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ శుభసందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ మరియు కూటమి నాయకులు కలిసి ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.7,469.46 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టగా, ఇందులో మూలధన వ్యయం రూ.5,500 కోట్లు మరియు అంచనా వడ్డీ వ్యయం రూ.1,969.46 కోట్లుగా ఉంది. HAM ప్రాజెక్ట్ కింద గిద్దలూరు మున్సిపాలిటీకి రూ.25 కోట్ల విలువైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ నిధుల కేటాయింపుతో గిద్దలూరు పట్టణ ముఖచిత్రం మారడమే కాకుండా, ప్రజలకు మరింత నాణ్యమైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయని స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పల్లె పండుగ-3.0 సభా ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల



వరికుంటపాడు (చైతన్యరథం): ఈ నెల 29వ తేదీన మంగళవారం నెల్లూరు జిల్లా, వరికుంటపాడు మండలం, రామాపురం గ్రామ పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పల్లె పండుగ-3.0 కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కార్యక్రమం నిర్వహించనున్న సభా ప్రాంగణం, ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతం, హెలిప్యాడ్ తదితర ప్రాంతాలలో నిర్వహిస్తున్న పనులను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన వెంకట సత్యనారాయణ రాజు, నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మండల కూటమి ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సభా ప్రాంగణం, పార్కింగ్, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే హెలిప్యాడ్ వద్ద భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా పాటించాలని, సభా ప్రాంగణంలో అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం విజయవంతంగా, సజావుగా జరిగేలా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం

**●వైసీపీని వీడి టీడీపీలోకి 150 మంది చేరిక... ఆహ్వానించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): వైసీపీకి రాష్ట్రంలో అడ్రస్ గల్లంతు ఖాయమని, రెండున్నరేళ్ల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి టీడీపీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక పొన్నూరు రోడ్డులోని తూర్పు కార్యాలయంలో 2వ వార్డుకు చెందిన మన్నెపల్లి బెనర్జీ ఆధ్వర్యంలో 150 మంది వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. నూతనంగా చేరిన వారిని ఎమ్మెల్యే నసీర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో మైనార్టీలకు, స్థానిక ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని పదేళ్లు వెనక్కి తీసుకెళ్లారని, అన్ని వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రెండున్నరేళ్ల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.350 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అన్ని ప్రాంతాలనూ సమాన స్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామని, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని భావించి ప్రజలు వైసీపీని వీడుతున్నాన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంపై ప్రజలలో నమ్మకం పెరిగిందని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలిపారు.

# పట్టణాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



గూడూరు (చైతన్యరథం): గూడూరు టౌన్‌లో నిర్వహించిన పట్టణాల మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. రాష్ట్రంలోని పట్టణాల్లో రహదారులు, డ్రైనేజీలు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే దిశగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీల్లో 11, 360 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం నారా చంద్రబాబునాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్న కార్యక్రమం నేపథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గూడూరు మున్సిపాలిటీకి సుమారు 12 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఇందులో భాగంగా నేడు ఒక కోటి 25 లక్షల రూపాయలతో డ్రైనేజీ కాలువల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. గూడూరు పట్టణ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు, ex మున్సిపల్ వైస్ చైర్మన్ రామాంజనేయులు, కూటమి నాయకులు కార్యకర్తలు, గూడూరు టౌన్ ప్రజలు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం ద్వారా మంజూరైన రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. పట్టణంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. రూ.30 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం ద్వారా రాయదుర్గం పట్టణ అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# గుంతకల్లు మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయం : ఎమ్మెల్యే గుమ్మనూరు



గుంతకల్లు (చైతన్యరథం): మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యానించారు. మంగళవారం గుంతకల్లు పట్టణం మున్సిపాలిటీ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ రూ.39కోట్లలతో భూమి పూజ మరియు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... తాగునీటి వ్యవస్థ బలోపేతం గుంతకల్లు పట్టణంలోని వార్డులలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేలా పైప్‌లైన్‌ల మరియు ఇంటింటికి మంచి నీటి కొళాయి నిర్మాణం మరియు నిల్వ ట్యాంకుల ఆధునీకరణ? అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు మురుగునీటి కాలువలు పట్టణంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టామన్నారు. సీసీ డ్రెయిన్లు, మురుగునీటి వ్యవస్థ నిర్మాణం, బీటీ మరియు సీసీ రోడ్ల నిర్మాణం ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రధాన రహదారులు అంతర్గత వీధుల్లో కొత్త రోడ్ల నిర్మాణం మరియు మరమ్మతులు. పట్టణంలో ఎల్ఈడీ వీధిదీపాల ఏర్పాటుతో పాటు కీలక కూడళ్ల ఆధునీకరణ చేపడుతున్నామని అన్నారు. గుంతకల్లు పట్టణాన్ని అన్ని రంగాల్లో మోడల్ గుంతకల్లు మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా విడుదలైన రూ.39 కోట్ల నిధులతో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయని, గత కొంతకాలంగా ఉన్న తాగునీరు, రోడ్లు డ్రైనేజీ సమస్యలకు ఈ పనుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

# పురపాలక చరిత్రలో నూతన అధ్యాయం... రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు

## ● శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు కార్పొరేషన్ల అభివృద్ధి పనులలో భాగంగా నేడు ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి కేటాయించిన 296కోట్ల నిధులలో భాగంగా సిసిరోడ్డు, పార్కులు అభివృద్ధి కొరకు కేటాయించిన 40కోట్ల అభివృద్ధి పనులకు ముఖమంత్రి వర్చువల్ ప్రారంభోత్సవంలో భాగంగా ప్రొద్దుటూరు పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. రూ.40కోట్లతో రోడ్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, రాబోయే రోజుల్లో 252కోట్ల రూపాయల నిధులతో డ్రైన్లు, నీటి పైపులైన్‌ల్, సీవరేజ్ ట్రీట్మెంట్ పనులు UFIDC ద్వారా చేపడతామని, కూటమి ప్రభుత్వంలో ప్రొద్దుటూరు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, గత ప్రభుత్వం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యమని, ప్రొద్దుటూరులో నిరుపేదలకు ఒకచేతో ఇంటితాలాలు, ఒకచేతో పట్టా ఇప్పిస్తానన్న మాజీ ఎమ్మెల్యే జగనన్న కాలనీ భూసేకరణలో ప్రభుత్వ సొమ్ము కోట్లలో దోపిడీ చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో పేదవాళ్ళలో ఒక్కడికి ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని, ప్రొద్దుటూరులో గత పాలనలో జరిగిన అవినీతిని ప్రజలంతా గుర్తుచేసుకోవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ప్రజలంతా ఆదరించాలని సూచించారు.

# దర్శి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల జాతర : ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి (చైతన్యరథం): పట్టణాల రూపురేఖలు మార్చేలా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లల్లో వివిధ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. దర్శి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రూ.12 కోట్ల విలువైన పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా పట్టణ స్థానిక సంస్థలల్లో రూ.11,359 కోట్ల విలువైన పనులకు శ్రీరాం చుట్టినట్లు తెలిపారు. 123 మున్సిపాలిటీల్లో రూ.7469 కోట్ల పనులు, దర్శి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రూ.12 కోట్ల విలువైన పనులు ప్రారంభించడం



సంతోషంగా ఉందన్నారు.

# కడప నగరానికి మహర్దశ... రూ.98 కోట్ల నిధులు

## ●పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆర్ మాధవి శంకుస్థాపన



కడప (చైతన్యరథం): రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో దాదాపు రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కుప్పం వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా కడప నగరానికి రూ.98 కోట్ల భారీ నిధులు మంజూరు కావడం పట్ల కడప కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు రెడ్డెప్పగారి మాధవిరెడ్డి పాల్గొని అధికారికంగా అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కడప నగరంలో మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేసింది, చేయబోయేది కూడా టీడీపీనే

## ●వడ్డెర్లను గుర్తించిన ఏకైక పార్టీ టీడీపీ.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): బీసీలకు గతంలో న్యాయం చేసింది.. రేపు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్లకు అత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇటీవల ఎమ్మెల్సీగా నియమితులైన రమాదేవి గారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపులో వడ్డెర్ల పాత్ర కూడా ఎంతో ఉందన్నారు. ఆ రోజు అనంతపురంకి కొత్తగా వచ్చిన తనను ఆదరించిన వారిలో వడ్డెర్లు కూడా ఉన్నారన్నారు. వడ్డెర సమాజానికి మన రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో గొప్ప పాత్ర ఉందని... రోడ్లు, భవనాలు, చెరువులు, కాలువలు, రాయి పనులు, నిర్మాణ రంగం- ఇలా ఎన్నో రంగాల్లో వడ్డెర సోదరులు తమ శ్రమతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం వడ్డెర్ల సంప్రదాయ వృత్తిని గుర్తించి, వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. క్వారీ రంగంలో వడ్డెర్లకు తీసుకొచ్చిన 33 శాతం ప్రత్యేక కేటాయింపు ద్వారా వారి సంప్రదాయ వృత్తికి ఒక కొత్త ఆర్థిక బలం కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆదరణ-3 ద్వారా ఆధునిక పనిముట్లు, యంత్రాలు అందించడం, బీసీ యువతను స్వయం ఉపాధి, ఎంఎస్ఎంఈ రంగాల వైపు తీసుకెళ్లే చర్యలు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వడ్డెర్ల పిల్లలు ఉన్నత విద్య చదవాలని.. ఇంజనీర్లు, డాక్టర్లు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు కావాలన్నారు. వడ్డెర సమాజం కూడా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మరింత బలపడాలన్నారు. అందుకే ఎన్నికలలో వడ్డెర కులానికి ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర ఆడబిడ్డకు ఎమ్మెల్సీ పదవి కేటాయించారన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పిస్తోందని.. ఇది బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి, టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఇంటుంటికి కుళాయి పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి : ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం (చైతన్యరథం): ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సాహకారంతో ప్రతి ఇంటికి కుళాయి ఇచ్చి నీటిని అందించే పథకాన్ని 179 కోట్లతో ప్రారంభించాం ఆపనులు కూడా శరవేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వ్యాఖ్యానించారు. రోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, మున్సిపాలిటీ పూర్తిగా అభివృద్ధి చెందాలంటే మరో 5 నుంచి 10 ఏళ్ల సమయం పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీలలో హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి కోసం 11,360 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభం కాగా మున్సిపాలిటీలోని విద్యానగర్ నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన... టీడీపీ నాయకులు మున్సిపల్ అధికారుల సమక్షంలో ఘనంగా శంకుస్థాపన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేదని కేవలం మీకు సేవ చేయడం కోసమే పనిచేస్తానని, 19 కోట్ల రూపాయలతో 8.5 కిలోమీటర్ల రోడ్లు, అందమైన మున్సిపల్ కాంప్లెక్స్ కోసం 2.40 కోట్లు, నగరానికి దగ్గర్లో మరో రెండు పార్కుల నిర్మాణం కోసం 1.40 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ఇప్పటికే ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే నగరవనం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.



# తెలుగు విద్యార్థినుల పెద్ద మనసు

### క్యాన్సర్ ఫౌండేషన్‌కు రూ.40వేలు అందజేసిన ఆరాధ్య, శ్రుతి

**ఫిలడెల్ఫియా:** అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రం హానీబ్రూక్‌లోని ట్విన్ వ్యాలీ స్కూలుకు చెందిన తెలుగు విద్యార్థినులు కొడాలి ఆరాధ్య, శ్రుతి చౌదరి మేడేపల్లి మంచి మనసు చాటుకున్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సహాయం చేసేందుకు వీరు వినూత్న రీతిలో నిధుల సేకరణ చేపట్టారు. ఇద్దరూ కలిసి స్వయంగా వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి వాటిని విక్రయించారు. తద్వారా సేకరించిన సుమారు రూ.40వేలు క్యాన్సర్ ఫౌండేషన్‌కు విరాళంగా అందించారు. చిన్న వయసులోనే సామాజిక బాధ్యతను గుర్తించి, ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న తోటి చిన్నారులకు అండగా నిలిచేందుకు ఆరాధ్య, శ్రుతి చేసిన ఈ సత్ప్రయత్నం అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయం అందించిన ఈ బాలికలపై స్థానికంగా పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.









# సెయింట్ లూయిస్‌లో 'నాట్స్' క్రీడా సంబరాలు

## వాలీబాల్, త్రోబాల్ పోటీలకు అపూర్వ స్పందన

**సెయింట్ లూయిస్:** అమెరికా తెలుగు సంఘం (నాట్స్) మిస్సోరీ విభాగం సెయింట్ లూయిస్‌లో క్రీడా సంబరాలు నిర్వహించింది. క్రీడా స్ఫూర్తి చాటేలా సాగిన ఈ పోటీలకు తెలుగు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. వాలీబాల్, త్రోబాల్ టోర్నమెంట్లు జరిగాయి. నాలుగు వేర్వేరు కేటగిరీల్లో జరిగిన పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 34 జట్లు, 275 మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఆటలో సత్తా చాటుతూ చూపించిన క్రీడోత్సాహం టోర్నమెంట్లు దిగ్విజయమయ్యేలా చేసింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన టోర్నీల్లో విజేతలుగా, రన్నరప్‌లుగా నిలిచిన జట్లకు నాట్స్ ఆకర్షణీయమైన ట్రోఫీలతో పాటు నగదు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించింది.

కేవలం స్థానిక ఆటగాళ్లకే పరిమితం కాకుండా... మిస్సోరీ రాష్ట్రంతో పాటు విస్కాన్సిన్, ఇల్లినాయిస్, టెన్నెస్సీ, కన్సాస్ తదితర నాలుగు ఇతర రాష్ట్రాల నుంచి కూడా తెలుగు జట్లు తరలివచ్చి టోర్నీలో పాల్గొనడం విశేషం. ఈ క్రీడా సంబరాలు విజయవంతం కావడానికి ప్రచారంలో సహాయం అందించి తమ జట్టును బరిలోకి దించిన చికాగో, బ్లూమింగ్టన్ చాప్టర్ల నాయకులకు, ముఖ్యంగా వీర తక్కెళ్ళపాటికి నాట్స్ మిస్సోరి విభాగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. చికాగో నుంచి వచ్చి టోర్నమెంటులో పాల్గొని మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్న చికాగో థండర్‌బోల్ట్స్ విమెన్స్ త్రోబాల్ టీమ్‌ను నాట్స్ ప్రత్యేకంగా అభినందించింది. గత రెండు నెలలకు పైగా ఎంతో సమన్వయంతో, నిరంతరం శ్రమించి క్రీడా సంబరాల విజయవంతం వెనుక కీలక పాత్ర పోషించిన నాట్స్ నార్త్ సెంట్రల్ జోన్ జోనల వైస్ ప్రెసిడెంట్ సందీప్ కొల్లిపర, మిస్సోరి చాప్టర్ సభ్యుడు మధు దద్దాల సేవలను నాట్స్ మిస్సోరీ విభాగం నాయకులు ప్రశంసించారు. క్రీడా సంబరాలను దిగ్విజయం చేయడంలో కృషి చేసిన నాట్స్ మిస్సోరీ విభాగ నాయకులను నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు రాజ్ అల్లాడ ప్రత్యేకంగా అభినందించారు. మిస్సోరీ చాప్టర్ సభ్యులు మురళి బండారుపల్లి, రాకేష్ రెడ్డి మారుపాటి, అన్వేష్ చాపరాల, చైతన్య పుచ్చకాయల, సునీల్ స్వర్ణ, నరేష్ రాయంకుల, నవీన్ కొమ్మినేని, హరీష్ గోగినేని, మధు పాటిబండ్ల, విజయ్‌కుమార్ పెనుమత్స, నాట్స్ నార్త్ సెంట్రల్ జోన్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ కొల్లిపర, ఇతర వాలంటీర్లు కార్యక్రమం విజయవంతం అవ్వడంలో కీలక పాత్ర పోషించారు. నాట్స్ సలహా మండలి గౌరవ సభ్యుడు డాక్టర్ సుధీర్ అట్లూరి, నాట్స్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ మంచికలపూడి విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు.









# ఉత్సాహంగా 'తానా' మహిళల క్రికెట్ టోర్నీ





**ఫిలడెల్ఫియా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో వరుసగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఫిలడెల్ఫియాలోని ఆల్బర్ట్ సి మిల్లర్ పార్కు వేదికగా నిర్వహించిన మొట్టమొదటి తానా మిడ్-అట్లాంటిక్ మహిళల క్రికెట్ టోర్నమెంటుకు అపూర్వ స్పందన వచ్చింది. వివిధ టీములు క్రీడా స్ఫూర్తి, ప్రతిభ చాటాయి. మ్యాచ్‌లను సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించిన అంపైర్లు సురేష్ యలమంచి, వెంకటేష్ జాగర్లమూడి, శ్రీధర్ సాదినేని, చలం పావులూరి, ప్రసాద్ క్రొత్తపల్లి, వినీత్ తుమ్మల, స్వర్ణిత్‌లను మిడ్ అట్లాంటిక్ తానా టీమ్ అభినందించింది. ఈవెంట్‌ను తొలి నుంచీ ముందుండి నడిపిస్తూ పూర్తిస్థాయి సమన్వయం, మద్దతు అందించిన మహిళా కో-ఆర్డినేటర్ దీప్తి కోక సేవలను నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు. తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, సతీష్ తుమ్మల క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. రోజంతా సేవలు అందించిన బృంద సభ్యులు సురేష్ యలమంచి, సునీల్ కోగంటి, చలం పావులూరి, రంజిత్ మామిడి, ప్రసాద్ క్రొత్తపల్లి, కృష్ణ నందమూరి, గోపి వాగ్వాల, శ్రీధర్ సాదినేని, కట్టా చైతన్య, క్రిషిత నందమూరిలను వారు అభినందించారు. టోర్నీకి ఉదారంగా స్పాన్సర్‌షిప్ అందించిన రామకృష్ణ తాడిశెట్టికి ధన్యవాదాలు తెలిపారు. మహిళల తొలి క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరినీ తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, బెనిఫిట్స్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శివ చావ అభినందించారు.

### విజేతలు వీరే

ఛాంపియన్స్: పవర్ బ్లేజెస్
రన్నరప్: టైటాన్స్
ప్లేయర్ ఆఫ్ ది సిరీస్: ఐశ్వర్య లచగరి
బెస్ట్ బ్యాటర్: నిత్య కేశవ
బెస్ట్ బౌలర్: ప్రియాంక రామిశెట్టి
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: అజంతా తాడూరి
బెస్ట్ వాలంటీర్ ఆఫ్ ది డే: క్రిషిత నందమూరి






## తెలుగు సాహిత్య

# వెలుగుజాడ 'గురజాడ'

### 'తానా' పాఠశాల అధ్యక్షుడు భానుప్రకాష్

**యూఎస్ఏ:** తెలుగు సాహిత్యంలో ఆధునికతకు, సమాజంలో నూతన చైతన్యానికి మారుపేరుగా నిలిచిన మహా కవి, సమాజ సంస్కర్త గురజాడ వేంకట అప్పారావు అని తానా పాఠశాల అధ్యక్షుడు మాగులూరి భానుప్రకాష్ కొనియాడారు. గురజాడ జయంతి సందర్భంగా ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. "దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచమన్నా.." అంటూ అతి సరళమైన పదాలతో గొప్ప దేశభక్తి సిద్ధాంతాన్ని ప్రబోధించిన మహా పురుషుడు గురజాడ అని భానుప్రకాష్ పేర్కొన్నారు. దశాబ్దాల పాటు అభ్యుదయ భావజాలానికి నిలయంగా మారి, తన కలాన్ని ఖడ్గంగా మలచి మూఢనమ్మకాలు, దురాచారాలపై జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. "మనిషికి నూరేళ్లు.. ఆశయానికి వెయ్యేళ్లు" అన్న నానుడికి గురజాడ జీవితం, ఆయన ఆచరణే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. ఆయన మార్గం నేటి విద్యార్థులకు, పెద్దలకు, నాయకులకు ఒక నిఘంటువులా దారి చూపిస్తుందన్నారు. గురజాడ రచించిన 'కన్యాశుల్కం' నాటకం తెలుగు సాహిత్య చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన మైలురాయి అని తెలిపారు. "ఒట్టి మాటలు కట్టిపెట్టోయ్.. గట్టిమేల్ తలపెట్టవోయ్" అనే గురజాడ సూక్తి ప్రతి ఒక్కరిలో శ్రమకోర్చే జీవన విధానాన్ని, సామాజిక బాధ్యతను నింపే గొప్ప సిద్ధాంతమన్నారు. ప్రజలు, సమాజం, సమైక్యత, బాధ్యత, క్రమశిక్షణ వంటి అనేకానేక కోణాల్లో ఆయన చూపిన దృక్పథం అసాధారణమైనదన్నారు.



# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## 12 స్థానాలకు నోటిఫికేషన్.. అక్టోబరు 16న ఎన్నిక

ఢిల్లీ: రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నారు.




నామినేషన్ల దాఖలుకు అక్టోబరు 6చివరి తేదీగా ఈసీ నిర్ణయించింది. అక్టోబరు 7న నామినేషన్ల పరిశీలన చేపడతారు. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునేందుకు అక్టోబరు 9 వరకు గడువు ఇచ్చారు. అక్టోబరు 16వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలెడతారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను అక్టోబరు 19లోపు పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించింది.

రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్‌పై ప్రాధాన్యం గుర్తులను నమోదు చేసేందుకు రిటర్నింగ్ అధికారి అందించే నిర్దిష్ట వైలెట్ రంగు స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలని ఈసీ స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో గుర్తులు వేయకూడదని పేర్కొంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పరిశీలకులను నియమించి, మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తామని తెలిపింది.

నవంబరు 25తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సహా పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. వీరిలో ఉత్తర ప్రదేశ్ నుంచి బీజేపీ నాయకులు అరుణ్ సింగ్, గీతా షాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, బీఎస్పీకి చెందిన రామ్జీ గౌతమ్ ఉన్నారు.

### 'వందేమాతరం' ఎన్ని చరణాలు పాడాలన్నది

# పౌరుల వ్యక్తిగత నిర్ణయం: సుప్రీంకోర్టు



పూర్తి వందేమాతరం గీతాలాపనపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వందేమాతరంలో ఎన్ని చరణాలు పాడాలన్నది పౌరుల వ్యక్తిగత నిర్ణయమని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలనూ తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రముఖ సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. వందేమాతరంలోని చివరి నాలుగు చరణాల్లో హిందూ దేవతలను ఉద్దేశించిన అంశాలు ఉన్నాయని, వాటిని తప్పనిసరిగా పాడేలా చేయడం రాజ్యాంగంలోని లౌకిక విలువలకు విరుద్ధమని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా, ఒక నిర్దిష్ట మతపరమైన సందేశాన్ని ప్రోత్సహించేలా ఈ చట్ట సవరణ ఉందని ఆయన తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం పూర్తి చరణాలు పాడని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేసింది. పూర్తి వందేమాతరం పాడని వారిపై కేంద్రం తీసుకునే చర్యల అంశాన్ని పరిశీలించేందుకు అంగీకరించింది. వందేమాతరం సవరణ చట్టం, మార్గదర్శకాలపై రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# భారీ డేటా చార్జీల నుంచి రిలీఫ్

## తక్కువ ధరలో ప్లాన్స్ తీసుకురావాలన్న ట్రాయ్

బేసిక్ ఫీచర్ ఫోన్లు వాడేవారికి గుడ్‌న్యూస్ అందించింది కేంద్ర ప్రభుత్వం. ఈ ఫోన్లు వాడేవారికి ఇక నుంచి తక్కువ ధరలో ప్లాన్స్ తీసుకురావాలని టెలికం కంపెనీలను ట్రాయ్ (టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆదేశించింది. టెలికాం కన్స్యూమర్ ప్రొటెక్షన్ (13వ అమెండ్‌మెంట్) రెగ్యులేషన్స్-2026ను అనుసరించి మార్గదర్శకాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటికీ కోట్ల మంది వినియోగదారులు బేసిక్, ఫీచర్ ఫోన్లు వాడుతున్నారు. వీరిలో చాలా మందికి మొబైల్ ఇంటర్నెట్ వాడటం రాదు. అలాగే ఎస్ఎంఎస్‌లతో కూడా పెద్దగా పని ఉండదు. అయినప్పటికీ మొబైల్ రీచార్జ్ చేయాలంటే అన్నింటికీ కలిపి ఎక్కువ మొత్తం చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సిందే. కొన్నిసార్లు ఫీచర్ ఫోన్లు వాడే వారు కూడా మొబైల్ డాటాతో రీచార్జ్ చేసుకోవాల్సి వస్తోంది. దీంతో చాలా మంది యూజర్లు తమకు అవసరం లేని వాటికి కూడా డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే ట్రాయ్ స్పందించింది. ఈ అంశాన్ని గుర్తించిన ట్రాయ్.. ఫీచర్ ఫోన్ వినియోగదారులకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకుంది. ఈ అంశంలో ఈ ఏడాది ఏప్రిల్ 7 నుంచి ప్రజల నుంచి వినతులు, సలహాలు తీసుకుంది. జూన్ వరకు ప్రజల నుంచి వేలాది స్పందనలు వచ్చాయి. వీటన్నింటినీ పరిశీలించిన ట్రాయ్ తాజాగా చట్టానికి సవరణలు చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. వినియోగదారులకు ఉపయోగపడేలా, తక్కువ ధరలో, వారి అవసరాలకు అనుగుణంగా ప్లాన్స్ ప్రవేశపెట్టాలని టెలికం కంపెనీలను ఆదేశించింది. డాటా లేకుండా కాల్స్ చేసుకునేందుకు, ఎస్ఎంఎస్ కోసమే ప్లాన్స్ తీసుకురావాలని ఆదేశించింది. దీని ప్రకారం పలు ప్లాన్స్‌ను 30 రోజుల వ్యాలిడిటీతో తీసుకురావాలి. అలాగే ప్రతి నెలా ఒకే తేదీ వరకు వ్యాలిడిటీ ఉండేలా ప్లాన్స్ రూపొందించాలి. దీంతో వినియోగదారులు తమకు ఏది అవసరమో దానికోసం మాత్రమే చెల్లించుకునే అవకాశం ఉంటుంది.






## ఆ ఊళ్లో ప్రేమ పెళ్లిళ్లు నిషేధం

హిసార్: హర్యానాలోని ఒక గ్రామం ప్రేమ పెళ్లిళ్ల పై సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై తమ గ్రామంలో ప్రేమ వివాహాలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు హిసార్ జిల్లాలోని ఆర్యా నగర్ గ్రామపెద్దలు అధికారికంగా ఒక ప్రకటన వెలువరించారు. ఈ నిర్ణయం ప్రకారం... పెద్దలను కాదని వివాహం చేసుకునే యువతీ, యువకులతోపాటు వారి కుటుంబ సభ్యులను కూడా ఊరి నుంచి సామాజిక బహిష్కరణచేస్తామని హెచ్చరించారు. ఇటీవల గ్రామం లో వరుసగా మూడు ప్రేమ పెళ్లిళ్ల ఘటనలు వెలుగు లోకి రావడంతో పంచాయతీ ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. అంతేకాకుండా ఒకే గ్రామానికి చెందిన యువతీయువకులు ఒకరినొకరు వివాహం చేసుకోవద్దని, వేరే గ్రామాల వారిని మాత్రమే పెళ్లి చేసుకోవాలని నూతన నియమాన్ని విధించింది.

ప్రేమ వివాహాలు గ్రామ సామాజిక వ్యవస్థకు తీవ్ర హాని కలిగిస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఒకే గ్రామంలో పుట్టి పెరిగినవారిని ఇకపై అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లుగానే పరిగణించనున్నట్టు తెలిపారు. ప్రేమ వివాహాలను అరికట్టడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి ఊరిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ పంచాయతీ నిర్ణయించినట్టు స్థానిక బీజేపీ నేత హనుమాన్ వర్మ వెల్లడించారు. తమ నిర్ణయంతో గ్రామస్తులు ఎంతవరకు ఏకీభవిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి త్వరలోనే ఊరిలో ఇంటింటి సర్వే కూడా నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

# పట్టపగలే దోపిడీయా!

### క్యాన్సర్ మందుల అధిక ధరలపై 'సుప్రీం' సీరియస్



క్యాన్సర్ మందుల అధిక ధరలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. రిటైలర్లకు కేవలం రూ.2,700కే సరఫరా అవుతున్న ఒక క్యాన్సర్ ఔషధంపై ఏకంగా రూ.27 వేలు గరిష్ఠ విక్రయ ధర ముద్రించడంపై విస్మయం వ్యక్తం చేసింది. ఇది అరాచకమని, రోగుల విషయంలో పట్టపగలే జరుగుతున్న దోపిడీ అని తీవ్రంగా అభివర్ణించింది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉండటం తీవ్ర ఆశ్చర్యకరమని పేర్కొంది. ఔషధాల ధరలపై కఠినమైన నియంత్రణ విధించాలని, జనరిక్ మందులను సూచించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన రెండు వేర్వేరు పిటిషన్లపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. "క్యాన్సర్ చికిత్సకు వాడే కొన్ని మందుల ఎంఆర్‌పీ ధర, రిటైలర్లకు ఇచ్చే ధర కన్నా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఇది తీవ్రమైన అరాచకం. దీన్ని దోపిడీ అనకపోతే ఇంకేమంటారు? క్యాన్సర్ చికిత్స కోసం పేద, మధ్య తరగతి ప్రజలు తమ ఇళ్లు, నగలను అమ్ముకుంటున్నారు. రోగులను ఇలా ఎలా మోసం చేస్తారు?" అని ధర్మాసనం నిలదీసింది. ఔషధాల ధరల నిర్ణయాన్ని ప్రధాన సమస్యగా పేర్కొన్న కోర్టు ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.



### కావేరీ జలాల వివాదంలో

## ప్రైవేటు పిటిషన్లు చెల్లవు

**- సుప్రీంకోర్టు**

తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల మధ్య నెలకొన్న కావేరీ జలాల (వివాదంలో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కర్ణాటకకు 70 టీఎంసీల నీరు అదనంగా కేటాయించాలని కోరుతూ ఒక ప్రైవేటు సంస్థ వేసిన రిట్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ప్రైవేటు సొసైటీల పిటిషన్లు చెల్లవని స్పష్టం చేసింది. అంతర్రాష్ట్ర నీటి వివాదాల్లో థర్డ్ పార్టీలు లేక సొసైటీలు జోక్యం చేసుకోలేవని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఇలాంటి పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు ఇంకెప్పటికి ముగుస్తాయని ప్రశ్నించింది. ఇప్పటికే కావేరీ జలాలపై తమిళనాడు, కర్ణాటక చట్టపరంగా పోరాడుతున్నాయని పేర్కొంది. ఈ వివాదంలో ప్రైవేటు సొసైటీలకు స్థానం లేదని, రాష్ట్రాలకే మాట్లాడే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. తమిళనాడుకు 15 రోజులపాటు రోజూ 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ నదీ జలాల నిర్వహణ అథారిటీ జూలై 28న కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. కావేరీ బేసిన్‌లోని నీటి లభ్యత, వర్షపాత పరిస్థితులను సమీక్షించిన తర్వాత ఈ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన కరవు పరిస్థితులు నెలకొనడంతో తమిళనాడుకు కావేరీ జలాల విడుదలను వ్యతిరేకిస్తూ అక్కడి రైతులు, కన్నడ సంఘాలు నిరసనలు చేశాయి. ఆ నేపథ్యంలో తమిళనాడులోని విజయ్ సర్కార్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

## డిసెంబరు నాటికి బంగ్లాదేశ్‌కు

# జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం: షేక్ హసీనా



బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. ఈ డిసెంబరు నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. తాను ఎప్పుడు వెళ్తాననే దానికంటే ఏ విధంగా వెళ్తాననేదే అత్యంత ప్రధానమని వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో చట్టబద్ధంగానే ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆమె తెలిపారు. 2025 నవంబరులోబంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న 'అవామీ లీగ్'ని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన ప్రాంతీయ ముప్పు అని హెచ్చరించారు. అయితే తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో తాను ఇప్పటివరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టం చేశారు.

# అమెరికా అధ్యక్షుడిపై మీడియా తిరుగుబాటు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రముఖ వార్తా సంస్థలు సీఈఎన్ఎన్, పొలిటికో, ఎంఎస్ నౌ మధ్య వివాదం మరింత ముదిరింది. వైట్‌హౌస్‌లోకి తమ ప్రతినిధులను అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ మూడు మీడియా సంస్థలు ట్రంప్ ప్రభుత్వంపై న్యాయ పోరాటం ప్రారంభించాయి. దీనిపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమ పోస్టులో సీఈఎన్ఎన్, పొలిటికో, ఎంఎస్ నౌపై విమర్శలు చేశారు. సదరు మీడియా సంస్థలు తనను, తన ప్రభుత్వాన్ని ప్రతికూలంగా చూపించే తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. వైట్‌హౌస్, ఓవల్ కార్యాలయంలోకి ఇలాంటి సంస్థలకు ప్రవేశం కల్పించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. దీంతో సీఈఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో సంస్థలు వాషింగ్టన్‌లోని సమాఖ్య న్యాయస్థానంలో కేసు దాఖలు చేశాయి. తమ పాత్రికేయుల అనుమతి పత్రాలను రద్దు చేయడం, వైట్‌హౌస్ ప్రాంగణంలోకి ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగంలోని తొలి సవరణలోని పత్రికా స్వేచ్ఛ హక్కులకు విరుద్ధమని అవి వాదించాయి.

మీడియా సంస్థల న్యాయపోరాటంపై ట్రంప్ స్పందించారు... తాను పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తానని, అయితే తప్పుడు వార్తలను వ్యతిరేకిస్తున్నానని చెప్పారు. వైట్‌హౌస్ ప్రవేశం పొందే మీడియా సంస్థలు న్యాయంగా, నిజాయితీగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని మీడియా సంస్థలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, అవి కేన్సర్‌లా సమాజాన్ని పీడిస్తున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి తిమోతి కెల్లీ గతంలో తన నియామకంతోనే పదవిలోకి వచ్చారని ట్రంప్ పేర్కొనడం విశేషం.

# భద్రతా మండలిని సంస్కరించాలి

**భారత విదేశాంగ మంత్రి జైశంకర్**



ఐక్యరాజ్యసమితిలో జరిగిన పీ4ఎం సదస్సుకు భారత్ కో-స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఆస్ట్రేలియా, బార్బడోస్, బ్రెజిల్, కెనడా, కెన్యా దేశాలు భారత్‌తో కలిసి సహాధ్యక్షత వహించాయి. ఈ సందర్భంగా భద్రతా మండలిని తక్షణం సంస్కరించాలని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పిలుపునిచ్చారు. ప్రస్తుత అవసరాలు, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా భద్రతామండలిలో మార్పులు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. భద్రతా మండలి అనుబంధ సంస్థలు పూర్తి పారదర్శకత పాటించట్లేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా తలెత్తుతున్న ఘర్షణలు, అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనల వల్ల ప్రపంచ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సంక్షోభ పరిస్థితులను నియంత్రించకుండా వదిలేస్తే అది అంతర్జాతీయ సహకార స్ఫూర్తినే ప్రశ్నార్థకం చేస్తుందని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక శాంతి, అంతర్జాతీయ భద్రత, వాతావరణ చర్యలు, సాంకేతికత, ఉగ్రవాద నిరోధక చర్యలు, విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యం, మహమ్మారులకు సిద్ధమవడం వంటి కీలక అంశాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. వీటన్నింటినీ సమర్థవంతంగా నిర్వహించాలంటే దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ బాధ్యతను చాటుకోవడం అవసరమని చెప్పారు. అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలను అన్ని దేశాలూ సరిగ్గా పాటించినప్పుడే ప్రపంచం ముందుకు వెళుతుందని ఆయన ఆకాంక్షించారు.

**భారత్‌కు 4 యూరోపియన్ దేశాల మద్దతు:**

ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారతదేశం ఎన్నో ఏళ్లుగా నిలకడగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఐరోపాకు చెందిన హంగేరీ, పోలాండ్, స్లొవేకియా, చెక్ రిపబ్లిక్ దేశాలు భారత్ శాశ్వత సభ్యత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. న్యూయార్క్‌లో జరిగిన 81వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల సందర్భంగా నిర్వహించిన మొదటి V4+ ఇండియా సమావేశంలో ఈ నాలుగు దేశాల ప్రతినిధులు భారత్‌కు అండగా నిలిచారు.

## నవజాత శిశువుల చూపులో వింత



కళ్లు తెరిచి లోకాన్ని చూడటం ప్రారంభించిన కొన్ని గంటల నుంచే ఆడ, మగ శిశువులు వేర్వేరు అంశాలపై దృష్టి సారిస్తారని ఒక అధ్యయనంలో తేలింది. నవజాత ఆడ శిశువులు మనుషుల ముఖాలను చూడటానికి ఎక్కువ సమయం కేటాయిస్తుండగా.. మగ శిశువులు వస్తువులను చూడటానికి కొంత ఎక్కువ ఆసక్తి చూపించారని పరిశోధకులు గుర్తించారు. యూకేలోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేపట్టిన అధ్యయనంలో ఈ ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. పుట్టిన కొన్ని గంటల్లోనే దాదాపు 130 మంది శిశువులపై పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. శిశువులందరూ సాధారణంగా మనుషుల ముఖాల వైపే చూసినప్పటికీ... వారు చూసిన సమయాన్ని లోతుగా విశ్లేషించినప్పుడు సగటున ఆడపిల్లలు ఎక్కువగా మనుషుల ముఖాలనే చూస్తున్నారని తేలింది. గర్భధారణ సమయంలో తల్లి శరీరంలో ఉండే హార్మోన్లు, అలాగే జెనెటిక్ (జన్యుపరమైన) కారకాలు పుట్టిన వెంటనే పిల్లల దృష్టిని ఆకర్షించే అంశాలను ప్రభావితం చేస్తాయని ఈ పరిశోధన స్పష్టం చేస్తోంది.

# అమెరికాకు జిన్‌పింగ్



బీజింగ్, వాషింగ్టన్: చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ నెల 23 నుంచి 25 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చల కోసం ఆయన ఈ పర్యటన చేపట్టారు. కేవలం ఆరు నెలల వ్యవధిలో ఇద్దరు అగ్ర నేతల మధ్య రెండోసారి చర్చలు జరుగుతుండటం విశేషం. మే నెలలో ట్రంప్ బీజింగ్‌కు వచ్చి జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ప్రస్తుత పర్యటన చెప్పుకోదగ్గ మైలురాయిలా చరిత్రలో నిలిచిపోతుందని చైనా పేర్కొంది. ట్రంప్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ అమెరికాకు వెళ్తున్నట్టు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి బీజింగ్‌లో విలేకరులకు చెప్పారు. ఇరు దేశాల సంబంధాలతో పాటు ప్రపంచ శాంతి, సుస్థిరతలపై లోతైన చర్చలు జరగనున్నాయని తెలిపారు. సహకారాన్ని బలోపేతం చేసుకుని ఇరుదేశాల ప్రజలకు గొప్ప లబ్ధి కలిగించేలా, తద్వారా ప్రపంచానికి మేలు చేకూరేలా చర్చలు సాగనున్నాయని వివరించారు. జిన్‌పింగ్‌కు స్వాగతం పలకడానికి అరుదైన రీతిలో విమానాశ్రయానికి ట్రంప్ రానున్నారు. వాణిజ్య సుంకాలు, సాంకేతికత, ఏఐ, సైన్యాల మధ్య సహకారం, పశ్చిమాసియా ఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అంతరిక్షంలో ఆయుధ పోటీ వంటి పలు అంశాలు వారిద్దరి మధ్య చర్చకు రానున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, భారత్ వంటి దేశాలపై 100% వాణిజ్య సుంకాలు విధించే ఆంక్షల చట్టాన్ని ట్రంప్ ఇటీవల తీసుకువచ్చిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

## వీసా ఫ్రీ ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దు

**భారత హై కమిషన్ అడ్వైజరీ**



మలేసియా వెళ్లే భారత ప్రయాణికులకు కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ కీలక సూచన చేసింది. మలేసియా అందిస్తున్న 30 రోజుల వీసా ఫ్రీ ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దని సూచించింది. దాన్ని ఉపాధి అవకాశాల కోసం వినియోగించొద్దని పేర్కొంది. నకిలీ జాబ్ ఆఫర్లతో మలేసియాకు వస్తున్న భారతీయుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ మేరకు అడ్వైజరీ జారీ చేసింది. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు ఏజెంట్లు నిరుద్యోగులకు వల వేస్తున్నారని, వారి చేతిలో చాలా మంది మోసపోతున్నారని హైకమిషన్ తన అడ్వైజరీలో పేర్కొంది. పర్యాటక లేదా వీసా ఫ్రీ ట్రావెల్‌పై వచ్చి ఇక్కడ గడువుకు మించి ఉండిపోతున్నారని, దాంతో చట్టపరంగా చర్యలు ఎదుర్కొంటున్నారని తెలిపింది. భారత పాస్‌పోర్ట్ కలిగిన వారికి ఇస్తున్న 30 రోజుల వీసా రహిత ప్రవేశం కేవలం పర్యాటకం, సామాజిక సందర్శన కోసం ఉద్దేశించినది మాత్రమేనని భారత హైకమిషన్ తెలిపింది. దీన్ని ఉపాధి అవసరాల కోసం వినియోగించడం మలేసియా వలస నిబంధనలకు విరుద్ధమంది. కాబట్టి వర్క్ పర్మిట్ లేకుండా మలేసియాకు రావొద్దని సూచించింది. మలేసియా వచ్చే సాధారణ ప్రయాణికులు సైతం రిటర్న్ టికెట్, హోటల్ బుకింగ్ వంటి ట్రావెల్ ప్రణాళికతో రావడంవల్ల ఇమిగ్రేషన్ ఇబ్బందులు తలెత్తవంది. పాస్‌పోర్టు వ్యాలిడిటీ కూడా కనీసం 6 నెలలు చెల్లుబాటులో ఉండే విధంగా ఉండాలని సూచించింది. మలేసియా ఈ ఏడాది చివరివరకు భారత పౌరులకు వీసా ఫ్రీ ట్రావెల్ సదుపాయాన్ని అందిస్తోంది.

## న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్..

# భారత్‌కు తొలి స్వర్ణం

- మహిళల క్రికెట్‌లో ఫైనల్లో శ్రీలంకపై 147 పరుగుల భారీ తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో చెలరేగిన మంధాన, రిచా ఘోష్
- బౌలింగ్‌లో దీప్తి శర్మ మెరుపులు




ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలో అద్భుత విజయంతో తొలి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. రసవత్తరంగా జరిగిన ఫైనల్ పోరులో శ్రీలంకపై 147 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 216/3 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం 217 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక జట్టును భారత బౌలర్లు 69 పరుగులకే ఆలౌట్ చేశారు. దీంతో శ్రీలంక రజత పతకంతో సరిపెట్టుకుంది. అంతకు ముందు జరిగిన కాంస్య పోరులో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ విజయం సాధించి కాంస్యాన్ని దక్కించుకుంది.

**బౌలర్ల విజృంభణ:**

భారత్ నిర్దేశించిన భారీ లక్ష్య చేధనకు దిగిన శ్రీలంకకు ఏ దశలోనూ కోలుకునే అవకాశం లభించలేదు. టీమిండియా బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో విజృంభించారు. శ్రీలంక జట్టులో కెప్టెన్ చమరి అటపట్టు (28) ఒక్కతే ఒంటరి పోరాటం చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ (3/6) అద్భుత స్పెల్‌తో రాణించగా, షఫాలీ వర్మ (2/3), శ్రీ చరణి (2/13), శ్రేయాంక పాటిల్ (2/9) వికెట్లు పడగొట్టి శ్రీలంకను కోలుకోలేని దెబ్బతీశారు. శ్రీలంక బ్యాటర్లలో ఇమేషా దిలాని (3), హాసిని (0), కవిష దిల్హారి (11), హర్షిత (0), కౌశి (14), హాసిని (1), సుగంధిక (3) పరుగులు మాత్రమే చేయగలిగారు.

**బ్యాటింగ్‌లో మెరుపులు:**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (48: 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లు), స్మృతి మంధాన (78: 45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సర్లు) తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశారు. ఈ క్రమంలో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధాన రికార్డు సృష్టించింది. అనంతరం కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (18)తో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపింది. ఆఖరి ఓవర్లలో రిచా ఘోష్ (49నాటౌట్: 22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి జట్టు స్కోరును 216 దాటించింది. శ్రీలంక బౌలర్లలో సుగంధిక, కవిష, ప్రబోధి చెరో వికెట్ తీశారు.

# దేశం గర్వించేలా చేశారు




**భారత క్రికెట్ మహిళల జట్టుపై ప్రశంసల వర్షం**

ఆసియా క్రీడలు-2026 ఎడిషన్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు వరుసగా రెండోసారి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. ఫైనల్ పోరులో శ్రీలంకపై 147 పరుగుల భారీ వ్యత్యాసంతో అద్భుత విజయంసాధించి భారత్‌కు తొలి బంగారు పతకం అందించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారత జట్టు అన్ని విభాగాల్లోనూ సమగ్ర ఆధిపత్యం ప్రదర్శించింది. స్వర్ణ పతకం సాధించిన మహిళల జట్టుపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

'భారత మహిళా జట్టు సభ్యులందరికీ నా శుభాకాంక్షలు. చరిత్రలో నిలిచిపోయే విజయంతో ఈ ఎడిషన్‌లో తొలి బంగారు పతకం అందించారు. జాతి గర్వపడేలా చేశారు. అద్భుతమైన ప్రదర్శన, బృంద స్ఫూర్తి, నిబద్ధత.. రాబోయే తరాలకు, మరీ ముఖ్యంగా ఆడబిడ్డలకు ఎంతో స్ఫూర్తిదాయకం'.

– రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

'భారత క్రికెట్‌కు ఇదొక అద్భుతమైన విజయం. మన అమ్మాయిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడం ప్రశంసనీయం. ఆత్మవిశ్వాసం, అద్భుతమైన నైపుణ్యం, బృందంగా ఆడిన తీరు ఆమోఘం. ఈ విజయం ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి బంగారు పతకం తీసుకొచ్చింది. దేశం గర్వించేలా చేశారు. యువ క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలిచారు. ఆసియా క్రీడల్లో తొలిసారి ప్రవేశపెట్టిన కాంపౌండ్ విభాగంలో పతకం నెగ్గిన సుచిక తరియల్‌కు కూడా అభినందనలు. చరిత్ర సృష్టించే ప్రదర్శన చేశారు'.

– ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

'ఇది కదా క్రికెట్ గేమ్ అందం. విభిన్నమైన ఆటగాళ్లు, విభిన్నమైన క్షణాలు.. చివరికి గొప్ప ఫలితం. షఫాలీ-స్మృతి మంధాన 99 పరుగుల భాగస్వామ్యమే భారత జట్టుకు ఆత్మవిశ్వాసం తీసుకొచ్చింది. ఆఖరి ఓవర్లలో రిచా ఘోష్ దాడితో ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని ఉంచగలిగాం. షఫాలీ, దీప్తి, శ్రేయాంక, శ్రీ చరణి దెబ్బకు శ్రీలంక కుప్పకూలింది. జట్టుగా విజయం సాధించిన టీమిండియాకు కంగ్రాట్స్'.

– సచిన్ టెండూల్కర్.

# భారత్ బోణీ

**టీ20లో జపాన్‌పై విజయం**



ఆసియా క్రీడల్లో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగిన టీమిండియా బోణీ కొట్టింది. ఆతిథ్య దేశం జపాన్‌తో జరిగిన చారిత్రక తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. వర్షం కారణంగా 5 ఓవర్లకు కుదించిన ఈ తీవ్ర ఉత్కంఠభరిత పోరులో జపాన్‌పై టీమిండియా 2 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. నిర్ణీత 5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి భారత్ 32 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ మరోసారి డకౌట్ కాగా... సంజూ శాంసన్ (9), ఇషాన్ కిషన్ (3) తీవ్రంగా విఫలమయ్యారు. అయితే శ్రేయస్ అయ్యర్ (16) పర్వాలేదనిపించి జట్టు స్కోరును ఆ మాత్రం కనీస స్థాయికి చేర్చాడు. జపాన్ బౌలర్లలో చార్లీ హారా-హింజే రెండు వికెట్లు తీయగా ఇబ్రహిం తకాహాషీ, బెంజమిన్ ఇతో-దేవిస్ చెరో వికెట్ పడగొట్టారు.

33 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జపాన్ భారత్‌కు గట్టి పోటీ ఇచ్చింది. నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 3 వికెట్ల నష్టానికి 30 పరుగులకే పరిమితమై విజయాన్ని చేజార్చుకుంది. జపాన్ బ్యాటర్లలో కెండెల్ కడోవాకి-ఫ్లెమింగ్ (12), బెంజమిన్ ఇతో దేవిస్ (9) పోరాడారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా జపాన్ ఓపెనర్ లచ్లాన్ యమమోటో లేక్ రనౌట్ అయ్యాడు.




# స్మృతి మంధాన ప్రపంచ రికార్డు

భారత మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన మరో అరుదైన ఘనత సాధించింది. ఆసియా క్రీడల్లో భాగంగా శ్రీలంకతో జరిగిన ఫైనల్‌లో స్మృతి (79) హాఫ్ సెంచరీతో చెలరేగింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో 11వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి మహిళా క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించింది. శ్రీలంకతో మ్యాచ్‌కు ముందు స్మృతి ఖాతాలో 10,987 అంతర్జాతీయ పరుగులు ఉన్నాయి. ఇందులో టెస్టుల్లో 788, వన్డేల్లో 5,411, టీ20ల్లో 4,788 పరుగులు ఉన్నాయి. 11వేల పరుగుల మైలురాయిని అందుకోవాలంటే ఆమెకు కేవలం 13 మాత్రమే అవసరమయ్యాయి. ఇన్నింగ్స్ ఆరంభంలోనే దూకుడుగా ఆడిన స్మృతి.. తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు బాదింది. మూడో ఓవర్లో సిక్స్ కొట్టి 11వేల పరుగుల మైలురాయిని అందుకుంది. ఇటీవలే మహిళల క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కూడా మంధాన రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా పురుషులు, మహిళల విభాగాలను కలిపి టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గానూ స్మృతి చరిత్ర సృష్టించింది.

# గర్జించిన గన్‌లు

**షూటింగ్‌లో భారత్‌కు మరో మూడు పతకాలు**



ఆసియా క్రీడల షూటింగ్ పోటీల్లో భారత షూటర్లు తమ గన్‌లతో గర్జించారు. దీంతో భారత్ ఖాతాలో ఏకంగా మూడు పతకాలు చేరాయి. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో భారత్ రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటారు.

పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో రుద్రాంక్ష్ (631.8), హిమాంశు థిల్లాన్ (630.0) క్వాలిఫికేషన్‌లో వరుసగా 3, 7 స్థానాల్లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. పార్థ్ మానే (628.3) ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయాడు. 24 షాట్ల ఫైనల్ పోరులో రుద్రాంక్ష్ సగం వరకు పసిడి రేసులో అగ్రస్థానంలో నిలిచాడు. 14వ షాట్ ముగిసేసరికి రుద్రాంక్ష్ (148.2) పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా, హిమాంశు (146.7) మూడో స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత రుద్రాంక్ష్ స్వల్పంగా వెనుకబడగా, హిమాంశు అనూహ్యంగా పుంజుకున్నాడు. చివరి వరకు పసిడి కోసం తీవ్రంగా పోరాడిన హిమాంశు (252.4) చైనా షూటర్ షెంగ్ లిహావో (254.2)ను దాటలేక రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. రుద్రాంక్ష్ (230.9) పాయింట్లతో కాంస్య పతకం గెలుచుకున్నాడు.

10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో హిమాంశు, రుద్రాంక్ష్, పార్థ్ మానేలతో కూడిన భారత జట్టు (1890.1) రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విభాగంలో చైనా (1899) స్వర్ణం సాధించగా కొరియా (1884.2) కాంస్యం సొంతం చేసుకుంది.

# చైతన్య రథం సినిమా

బుధవారం 23 సెప్టెంబరు 2026 X


# వైభవంగా జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం



ఏక్తానగర్: ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో వైభవంగా జరిగింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు సినీకళాకారులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ దిగ్గజ నటుడు అనంత్ నాగ్‌కు ప్రఖ్యాత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రదానం చేశారు. ఉత్తమ నటులుగా మమ్ముట్టి (భ్రమయుగం), కార్తిక్ ఆర్యన్ (చందూ ఛాంపియన్), ఉత్తమ నటిగా యామీ గౌతం (ఆర్టికల్ 370) అవార్డులు అందుకున్నారు. 'కల్కి 2898 ఏడీ' (ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం)కి గాను దర్శకుడు నాగ్‌అశ్విన్, నిర్మాత అశ్వినీదత్, 'పుష్ప–2'కు ఉత్తమ స్క్రీన్ రైటర్‌గా సుకుమార్, 'కెప్టెన్ మిల్లర్'తో స్పెషల్ మెన్షన్ గుర్తింపుతో ధనుష్, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్లుగా దీపాలి నూర్, సీతల్ శర్మ (పుష్ప 2) అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.
















### చిరంజీవి...

## ఆ పేరు మీ ప్రేమతో శాశ్వత గుర్తింపుగా మారింది

తెలుగు సినీ పరిశ్రమలో ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా అడుగుపెట్టి.. ప్రతిభ,కష్టపడి పనిచేసే తత్వంతో అగ్ర కథానాయకుడిగా ఎదిగిన నటుడు మెగాస్టార్ చిరంజీవి. ఒక సామాన్య యువకుడిగా ప్రారంభమైన ఆయన సినీ ప్రయాణం ఎన్నో మైలురాళ్లను దాటుకుంటూ ఐదు దశాబ్దాలకు చేరువైంది. 1978 సెప్టెంబరు 22న విడుదలైన 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మొదలైన ఆయన సినీ ప్రస్థానం నేటితో 48 ఏళ్లు పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా చిరంజీవి తన అభిమానులనుద్దేశించి భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. 'ఇన్నేళ్ల ప్రయాణంలో ఎన్నో విభిన్న పాత్రలు పోషించాను. ఎన్నో విజయాలు, పురస్కారాలు, గౌరవాలు అందుకున్నాను. నాపై నమ్మకంతో అవకాశాలు ఇచ్చిన నిర్మాత లకు, నన్ను విభిన్న కోణాల్లో ప్రేక్షకు లకు పరిచయం చేసిన దర్శకులకు, సినిమాల కోసం నాతో కలిసి పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు కృతజ్ఞతలు. నా జీవితంలో అందుకున్న విజయాలు, పురస్కారాల కంటే అభిమానులు నాపై చూపించిన ప్రేమే ఎంతో గొప్పది. నన్ను కుటుంబ సభ్యుడిగా ఆదరించిన ప్రతి అభిమానికీ కృతజ్ఞతలు... 'చిరంజీవి' అనే పేరు ఒకప్పుడు నేను పెట్టుకున్న పేరు మాత్రమే, కానీ అభిమానుల ప్రేమతో అది నాకు శాశ్వతమైన గుర్తింపుగా మారింది' అని చిరంజీవి భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ మాటలు అభిమానులను మరింత భావోద్వేగానికి గురి చేశాయి.

## 'ఏందయ్యా స్వామి' పూర్తి పాట విడుదల




విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీగా రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రణబాలి' సినిమా నుంచి 'ఏందయ్యా స్వామి' అనే పూర్తి పాటను చిత్ర బృందం విడుదల చేసింది. పల్లెటూరి జానపద శైలికి ఆధునిక మెలోడీ స్వరాలను జోడిస్తూ దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు. మొదటిసారి వినగానే శ్రోతలను ఆకట్టుకునేలా అజయ్–అతుల్ సంగీతం అందించారు. "ఏందయ్యా స్వామి.. ఇంతగా గాస్తాంది.. ఎన్నెలా ఊపేస్తా ఉంది" అంటూ సాగే పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇక విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాత్రల దుస్తులు, పరిసరాలు, విజువల్స్ అన్నీ కథ జరిగే ప్రాంతానికి తగ్గట్టుగా ఉండటంతో పాటకు మరింత సహజత్వం వచ్చింది. విడుదలైన వెంటనే ప్రేక్షకుల నుంచి స్పందన మొదలైంది.

# నంది అవార్డులకు ఏపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

## 2012 నుంచి 2025 వరకు పురస్కారాలు




తెలుగు సినీ, టెలివిజన్ రంగాల కళాకారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. దీనికి సంబంధించి సాధారణ పరిపాలన శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నంది అవార్డులను తిరిగి ఇస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ఈ మేరకు వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భరత్ భూషణ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2012–2016 సంవత్సరాలకు సంబంధించిన నంది, జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నవంబరులో విజయవాడలో నిర్వహించనున్నారు. అదే సమయంలో 2017–2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన నంది అవార్డుల ఎంపిక ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నారు. 2017 నుంచి 2024 వరకు ప్రతి సంవత్సరానికి అన్ని విభాగాల్లో అవార్డులు ఇవ్వకుండా కొన్ని ప్రధాన విభాగాలకు మాత్రమే పురస్కారాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఏడాదికి మొదటి ఉత్తమ ఫీచర్ చిత్రం, రెండో ఉత్తమ ఫీచర్ చిత్రం, రెండు ప్రత్యేక జ్యూరీ అవార్డులు.. మొత్తంగా నాలుగు పురస్కారాలు ఇవ్వనున్నారు. టెలివిజన్ విభాగంలోనూ ఇదే తరహాలో 2017–2024 సంవత్సరాలకు ప్రతి ఏడాది మొదటి, రెండో ఉత్తమ మెగా సీరియల్‌తో పాటు రెండు ప్రత్యేక జ్యూరీ అవార్డులు అందించనున్నారు. అయితే 2025 సంవత్సరం నుంచి అన్ని విభాగాల్లోనూ నంది అవార్డులు అందజేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.



### గద్దర్ అవార్డులతో సంబంధం లేదు: భరత్ భూషణ్

“తెలుగు సినిమా ఎక్కడున్నా ఒకటే. తెలంగాణలో గద్దర్ అవార్డులు తీసుకున్న చిత్రాలు కూడా ఇక్కడ నంది అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. దానికి దీనికీ ఎలాంటి సంబంధం లేదు. తెలుగు సినిమా అయితే చాలు, నగదు ప్రోత్సాహకం కూడా ఉంటుంది. ఏ అవార్డుకు ఎంత అనేది త్వరలోనే జీవో ద్వారా వెల్లడిస్తాం” ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భరత్‌భూషణ్ స్పష్టం చేశారు. ఫిల్మ్ నంది అవార్డుల వేడుకను అమరావతిలో, టెలివిజన్ అవార్డుల ప్రదానోత్సవాన్ని తిరుపతిలో నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2025 సంవత్సరానికి సంబంధించి అన్ని కేటగిరీలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు అక్టోబరు 12లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏపీలో షూటింగ్స్ జరుపుకొనే సినిమాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగిన ప్రోత్సాహం ఉంటుందని భరత్‌భూషణ్ వెల్లడించారు. షూటింగ్ అనుమతుల కోసం సింగిల్ విండో పద్ధతి పాటిస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్రంలో సినిమా చిత్రీకరణలకు అనువైన ప్రదేశాల జాబితాను సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 13 సినిమాలు చిత్రీకరణ జరుపుకుంటున్నాయని ఆయన వెల్లడించారు.